ఆదివారం
2•2•2020
కరీంనగర్
• వెల. రూ. 8
• సంపుటి 9 • సంచిక 218
• పేజీలు : 14 + 16 + 32 పేజీల ఆదివారం అనుబంధం

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక
PUBLISHED FROM I KARIMNAGAR I HYDERABAD I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD
WWW. NTNEWS.COM
/NTDAILYONLINE




## ప్రధానరంగాలకు కేటాయింపులు (రూ.కోట్లలో..)

- వ్యవసాయం, అనుబంధ కార్యక్రమాలు 2.83 లక్షలు
- రక్షణరంగం 3.23 లక్షలు
- విద్య 99,300
- రవాణారంగం 1.70 లక్షలు
- వైద్యరంగం 69,000
- ఓబీసీ, ఎస్సీల సంక్షేమం 85,000
- ఎస్టీల సంక్షేమం 53,700
- పోషకాహార కార్యక్రమం 35,600
- పరిశ్రమలు, వాణిజ్య అభివృద్ధి 27,300
- స్వచ్ఛమైన గాలి కోసం 4,400

## ధరలు పెరిగేవి

- స్టేషనరీ ఉత్పత్తులు
- ఫర్నిచర్
- సిగరెట్‌లు, పొగాకు ఉత్పత్తులు

## ధరలు తగ్గేవి

- ఎలక్ట్రిక్ వాహనాలు
- క్రీడాసామగ్రి

# బడాయి బడ్జెట్!

## రూ.30,42,230 కోట్లతో నిర్మలమ్మ పద్దు

జీడీపీ వృద్ధిరేటు 10 శాతం సాధిస్తామని ప్రకటన • మూడో ఏడాదీ ద్రవ్యలోటును అరికట్టలేని పరిస్థితి
రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని హామీ • గ్రామీణాభివృద్ధికి, గ్రామీణ ఉపాధి పథకానికి భారీగా నిధుల కోత
రక్షణరంగానికి నామమాత్రం పెంపు • ప్రైవేటీకరణ దిశగా ఎల్ఐసీ, రైల్వేలు!
బడ్జెట్‌పై ఆర్థిక నిపుణుల పెదవి విరుపు • సమస్యలను సర్కారు అంత తేలికగా అధిగమించలేదని వ్యాఖ్యలు



**ఓవైపు** వెనక్కి లాగుతున్న ఆర్థిక పరిస్థితి.. మరోవైపు వాటిని ఒప్పుకోలేని అశక్తత. ఈ నేపథ్యంలో వాస్తవాలతో సంబంధం లేకుండా బడాయితో ఘనమైన లక్ష్యాల ప్రకటన. కానీ, వాటిని సాధించటానికి అవసరమైన కచ్చితమైన ప్రణాళికలు లేని దుస్థితి! రూ.30,42,230 కోట్లతో ప్రవేశపెట్టిన భారీ బడ్జెట్ స్థూల స్వరూపమిదీ. జీడీపీ వృద్ధిరేటును 10 శాతానికి తీసుకెళ్తామని, అన్నదాతల ఆదాయాన్ని మరో రెండేండ్లలో రెట్టింపు చేస్తామని ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ శనివారం తన బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. కానీ, అన్నదాతలే కాదు.. ఆర్థిక నిపుణులూ అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. మూడీస్ వంటి ఆర్థికసంస్థలు.. దేశ ఆర్థికరంగానికి గుదిబండగా మారిన ద్రవ్యోల్బణం వంటి సమస్యలు అంత త్వరగా పరిష్కారం అయ్యే పరిస్థితులు లేవని హెచ్చరించాయి. మరోవైపు, వ్యవసాయానికి నిర్మల భారీగానే నిధులు కేటాయించినప్పటికీ.. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి, గ్రామీణాభివృద్ధి రంగానికి నిధులను తగ్గించారు. ఆకాంక్షల భారత్, ఆర్థికాభివృద్ధి, సంరక్షించే సమాజం- నినాదాలతో నిర్మల తన రెండో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2.40 గంటలపాటు ఏకధాటిగా అత్యధిక సమయం బడ్జెట్ ప్రసంగాన్ని వినిపించిన ఆర్థికమంత్రిగా నిలిచినా.. కోటి ఆశలతో ఎదురుచూసిన మధ్యతరగతి నుంచి ఇటు రాష్ట్రప్రభుత్వాల వరకూ.. బడ్జెట్‌ను చూసి ఉసూరుమనిపించారు. ఓవైపు ఆదాయం పన్నులో కోతలు విధిస్తూ కొత్త శ్లాబులను ప్రకటిస్తూనే.. ఇప్పటివరకూ అందుబాటులో ఉన్న పన్ను మినహాయింపులను వదులుకుంటేనే అని మెలిక పెట్టారు. ఇక.. కేంద్రం నుంచి ఈసారైనా నిధులు అందకపోతాయా అన్న రాష్ట్రాలకు మొండిచెయ్యే చూపించారు. పన్నుల నుంచి రాష్ట్రాలకు 41 శాతం వాటాను ఇవ్వాలన్న 15వ ఆర్థికసంఘం సిఫారసును ఆమోదిస్తున్నట్లు నిర్మల ప్రకటించారు. 14వ ఆర్థికసంఘం 42 శాతం వాటాను సిఫారసు చేయగా.. ప్రస్తుతం దానిని ఒకశాతం తగ్గిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నారు. దేశంలోనే అత్యంత పెద్ద బీమా సంస్థ ఎల్ఐసీ అమ్మకానికి, రైల్వేల ప్రైవేటీకరణకు ద్వారాలు తెరిచారు.

బడ్జెట్ కథనాలు, విశ్లేషణలు
2,3,5, II, III పేజీల్లో

### బడ్జెట్ ముఖ్యాంశాలు

- ఐపీవో ద్వారా ఎల్ఐసీ వాటాల విక్రయం
- 2020-21లో ద్రవ్యలోటు 3.5 శాతంగా అంచనా
- ఆధార్‌కార్డు ఆధారంగా తక్షణమే పాన్‌కార్డు
- ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్
- పీపీపీ విధానంలో రైల్వేశాఖ 'కిసాన్ రైల్'
- త్వరలో కొత్త విద్యావిధానం ప్రకటన
- నేషనల్ పాలసీ యూనివర్సిటీ, నేషనల్ ఫోరెన్సిక్ యూనివర్సిటీ ప్రతిపాదన
- ఇన్వెస్ట్‌మెంట్ క్లియరెన్స్ సెల్ ఏర్పాటుకు ప్రతిపాదన
- మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, సెమీ కండక్టర్ ప్యాకేజింగ్ తయారీని ప్రోత్సహించేందుకు కొత్త పథకం
- అధిక బీమా కవరేజీ కోసం త్వరలో నిర్విక్ పథకం
- ప్రఖ్యాత పర్యాటక ప్రాంతాల అనుసంధానానికి మరిన్ని తేజస్ రైళ్లు
- సంప్రదాయ విద్యుత్ మీటర్ల స్థానంలో ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు
- 16,200 కి.మీ. నుంచి 27 వేల కి.మీ.లకు నేషనల్ గ్యాస్ గ్రిడ్
- దేశవ్యాప్తంగా త్వరలో డాటా సెంటర్ పార్కుల ఏర్పాటు
- ఎదుగుతున్న వయసు బాలికల కోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్

### బడ్జెట్ స్వరూపం (రూ.కోట్లలో)

| | 2019-20 బడ్జెట్ అంచనా | 2019-20 సవరించిన అంచనా | 2020-21 బడ్జెట్ అంచనా |
|---|---|---|---|
| రెవెన్యూ రాబడులు | 19,62,761 | 18,50,101 | 20,20,926 |
| మూలధన రాబడులు | 8,23,588 | 8,48,451 | 10,21,304 |
| మొత్తం రాబడులు | 27,86,349 | 26,98,552 | 30,42,230 |
| రెవెన్యూ ఖాతా | 24,47,780 | 23,49,645 | 26,30,145 |
| మూలధన ఖాతా | 3,38,569 | 3,48,907 | 4,12,085 |
| మొత్తం వ్యయం | 27,86,349 | 26,98,552 | 30,42,230 |
| రెవెన్యూ లోటు | 4,85,019 | 4,99,544 | 6,09,219 |
| ద్రవ్య లోటు | 7,03,760 | 7,66,846 | 7,96,337 |
| ప్రాథమిక లోటు | 43,289 | 1,41,741 | 88,134 |



## మార్కెట్ ఢమాల్

మదుపరులను మెప్పించని బడ్జెట్..
సెన్సెక్స్ 988 పాయింట్లు పతనం
ఒక్కరోజే ఈ స్థాయిలో నష్టం గత పదేండ్లలో ఇదే తొలిసారి
లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద మాయం

5



# రాష్ట్రంపై కేంద్రం వివక్ష

## 2020 కేంద్ర బడ్జెట్ పూర్తి నిరాశాజనకం

- ప్రగతికాముక తెలంగాణపై ప్రతికూల ప్రభావం
- రాష్ట్రవాటాను తగ్గించిన కేంద్ర ప్రభుత్వం
- అభివృద్ధి, సంక్షేమ పథకాలకు నిధుల కొరత ప్రమాదకరం
- 2019-20 పన్నుల వాటాలోనూ రూ.3,731 కోట్లు తగ్గింపు
- పట్టణాభివృద్ధికి ఇచ్చే నిధుల్లో రూ.14.3 శాతం కోత
- జీఎస్టీ విషయంలో కేంద్రం మోసం, దగా
- కేంద్రం మాట నమ్మితే శంకరగిరి మాన్యాలే దిక్కు
- కేంద్ర బడ్జెట్‌పై ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర అసంతృప్తి

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

'రాష్ట్రంపై కేంద్రప్రభుత్వం మరోసారి వివక్ష చూపించింది. శనివారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన కేంద్రబడ్జెట్ -2020 పూర్తి నిరాశాజనకంగా ఉన్నది. ఇది ప్రగతికాముక తెలంగాణపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుంది' అని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల్లో భారీ కోత విధించడం ద్వారా తెలంగాణపై కేంద్రం పూర్తి వివక్ష చూపిందని ఆరోపించారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు రావాల్సిన వాటా నిష్పత్తిని తగ్గించడం దారుణమని మండిపడ్డారు. కేంద్రం భారీకోతల కారణంగా రాష్ట్రంలో అమలుచేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలకు నిధుల కొరత ఎదురయ్యే ప్రమాదం ఉన్నదని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్రపన్నుల్లో వాటా విషయంలో చెప్పే మాటలకు, ఇచ్చే నిధులకు పొంతనలేకుండా పోతున్నదని.. కేంద్రం మాటనమ్మితే శంకరగిరి మాన్యాలే దిక్కయ్యే పరిస్థితి అని విమర్శించారు. రాష్ట్రాలకు న్యాయంగా రావాల్సిన నిధుల్లో కేంద్రం భారీగా కోతలు విధించిందని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఇది రాష్ట్రాల పురోగతికి శరాఘాతంగా మారనున్నదని తెలిపారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు చెల్లించే వాటాను 42 శాతం నుంచి 41 శాతానికి తగ్గించడం వల్ల అన్ని రాష్ట్రాలకు నష్టం కలుగుతుందని చెప్పారు. జీఎస్టీ చట్టం అమలుపై కేంద్రం చిత్తశుద్ధిని ప్రదర్శించడంలేదన్నారు. '14 శాతం ఆదాయ వృద్ధిరేటులేని రాష్ట్రాలకు జీఎస్టీ పరిహారం అందిస్తామనే హామీని కేంద్రం తుంగలో తొక్కింది. దేశంలో

మిగతా 2వ పేజీలో

# ఐటీ తిరకాసు




శరతులతో ఆదాయం పన్నురేట్ల తగ్గింపు • మినహాయింపులు వదులుకొంటేనే లబ్ధి
కేంద్ర బడ్జెట్‌లో ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:**

ఆదాయం పన్ను చెల్లింపుదారులకు ఊరట కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం తిరకాసు పెట్టింది. మధ్యతరగతి ప్రజలతోపాటు, ఎగువ మధ్యతరగతి ప్రజలకు లబ్ధి చేకూరేలా పన్నులను సరళీకరిస్తున్నట్టు సార్వత్రిక బడ్జెట్ 2020-21లో ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం.. రూ.15 లక్షలలోపు వార్షికాదాయాన్ని కలిగి ఉండి మినహాయింపులను, రాయితీలను వదులుకొనేవారికి కొత్త పన్ను శ్లాబులను ప్రవేశపెట్టింది. ఈ శ్లాబుల ద్వారా లబ్ధి పొందేందుకు కొన్ని షరతులు విధిస్తూ నూతన పన్ను విధానాన్ని తీసుకొచ్చింది. ఈ విధానాన్ని ఎంచుకొనేవారు కొన్ని రాయితీలను, మినహాయింపులను వదులుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. కొత్త ఆదాయం పన్ను విధానం ఐచ్ఛికమని ప్రకటించింది. మినహాయింపులు, రాయితీలతో కూడిన పాత ఆదాయం పన్ను విధానంలోనే కొనసాగాలా? లేక కొత్త విధానంలోకి మారాలా? అన్నది పన్నుచెల్లింపుదారుల ఇష్టమేనని, అయితే ఓసారి కొత్త విధానంలోకి మారితే తర్వాతి సంవత్సరాల్లో కూడా అదే విధానంలో కొనసాగాల్సి ఉంటుందని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం లోక్‌సభలో బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ స్పష్టం చేశారు. వార్షికాదాయం రూ.5 లక్షలలోపు ఉన్నవారు పాత విధానంలోగానీ, కొత్త విధానంలో గానీ ఎలాంటి పన్ను చెల్లించనక్కరలేదని ప్రకటించారు. 'వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులకు ఊరట కల్పించడంతోపాటు ఆదాయం పన్ను చట్టాన్ని సరళీకరించేందుకు కొత్త ఆదాయం పన్ను విధానాన్ని తీసుకురావాలని ప్రతిపాదిస్తున్నా. కొన్ని మినహాయింపులు వదులుకొనేవారికి కొత్త విధానంలో ఆదాయం పన్నురేట్లు గణనీయంగా తగ్గుతాయి' అని తెలిపారు. కొత్త పన్ను

మిగతా 2వ పేజీలో

### కొత్త శ్లాబులు ఇవే..

| వార్షికాదాయం | ప్రస్తుత పన్నురేటు | కొత్త పన్నురేటు |
|---|---|---|
| 0 నుంచి రూ.2.5 లక్షలు | 0% | 0% |
| రూ.2.5 లక్షల నుంచి రూ.5 లక్షలు | 5% | 5% |
| రూ.5 లక్షల నుంచి రూ.7.5 లక్షలు | 20% | 10% |
| రూ.7.5 లక్షల నుంచి రూ.10 లక్షలు | 20% | 15% |
| రూ.10 లక్షల నుంచి రూ.12.5 లక్షలు | 30% | 20% |
| రూ.12.5 లక్షల నుంచి రూ.15 లక్షలు | 30% | 25% |
| రూ.15 లక్షల కంటే ఎక్కువ | 30% | 30% |

# కేంద్రం వాటాలో కోత

ఊసేలేని విభజన హామీలు.. కంటితుడుపుగా రూ.723 కోట్లు విడుదల
కొత్త ప్రతిపాదనలు పట్టించుకోని బడ్జెట్.. స్వశక్తితోనే స్థిరమైన వృద్ధిరేటుతో రాష్ట్రం

**ప్రత్యేక ప్రతినిధి, నమస్తే తెలంగాణ:**



బడ్జెట్‌లో కేంద్రం తెలంగాణకు మొండిచేయి చూపింది. కేంద్ర పథకాల నిధుల వాటా తగ్గించి, రాష్ట్రానికి ఇవ్వాల్సిన వాటాలో కోత పెట్టి, కొత్త ప్రాజెక్టుల ఊసులేకుండా, విభజన హామీలను గాలికి వదిలి, రాష్ట్ర డిమాండ్లకు మంగళం పాడింది. 14వ ఆర్థిక సంఘం సిఫారసులను బుట్ట దాఖలుచేసింది. కొత్త ప్రతిపాదనల ప్రసక్తేలేకుండా నిర్లక్ష్యంచేసింది. ఇప్పటికే అభివృద్ధి చెందిన కర్ణాటకలోని బెంగళూరు, తమిళనాడులోని చెన్నైపై కరుణ చూపిన కేంద్రం.. తెలంగాణపై సవతి తల్లి ప్రేమను ప్రదర్శించింది. హైదరాబాద్-బెంగళూరు- చెన్నై సౌత్ ఇండస్ట్రియల్ కారిడార్, వరంగల్- హైదరాబాద్, హైదరాబాద్- నాగ్‌పూర్ ఇండస్ట్రియల్ కారిడార్లు, మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం, కాజీపేటలో రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, వరంగల్ టెక్స్‌టైల్ పార్కుకు ఒకేసారి రూ.వెయ్యి కోట్లు విడుదల, కొత్త జిల్లాల్లో జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు వంటి రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తులకు బడ్జెట్‌లో చోటు కల్పించలేదు. పైగా స్వశక్తితోనే సుస్థిరంగా ఎదుగుతున్న తెలంగాణ రాష్ట్రం రెక్కలు విరిచేలా కేంద్రం వ్యవహరించింది. కేంద్ర పన్నుల్లో రాష్ట్రం వాటాను తగ్గించింది. 15 ఆర్థిక సంఘం సిఫారసు మేరకు తెలంగాణ స్పెషల్ గ్రాంట్ల నుంచి కేంద్రం రూ.723 కోట్లు విడుదలచేసి చేతులు దులుపుకొన్నది.

**జీఎస్డీపీ వృద్ధిరేటులో ఆగని పరుగులు**

రాష్ట్రం అన్ని రంగాల్లో స్థిరమైన వృద్ధిరేటును సాధించి జీఎస్డీపీలో జాతీయ సగటు కంటే ఎంతో వేగంగా పరుగులు పెడుతున్నది. ఈసారి కూడా రాష్ట్ర సంపద గణనీయంగా పెరిగింది. వచ్చే ఆర్థిక సంవత్సరం 2020-21లో ప్రస్తుత ధరల వద్ద జాతీయ సగటును మించి 11.3 శాతంగా ఉంటుందని కేంద్ర ప్రభుత్వం అంచనా వేసింది. రాష్ట్ర జీడీపీ వృద్ధిరేటులో తెలంగాణ దేశంలో మొదటి నాలుగోస్థానాల్లో స్థిరంగా కొనసాగుతున్నది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో మాత్రమే తెలంగాణతో సమానంగా జీఎస్డీపీ జాతీయ సగటును మించి పెరిగే అవకాశమున్నదని 15వ ఆర్థిక సంఘం అంచనా వేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2019-20లో జీఎస్డీపీ ప్రస్తుత ధరల వద్ద 14.8 శాతం స్థిర ధరల వద్ద 10.3 శాతం

మిగతా 9వ పేజీలో

### చికెన్ ధరలు (వెన్‌కాబ్) (రూ.)

| | | | |
|---|---|---|---|
| ఫారం ధర | 82.00 | రిటైల్ లైవ్ | 104.00 |
| డ్రెస్‌డ్ | 151.00 | స్కిన్‌లెస్ | 172.00 |

### గుడ్ల ధరలు (వందకు) (రూ.)

| | | | |
|---|---|---|---|
| హైదరాబాద్ | 355.00 | రంగారెడ్డి | 355.00 |
| మెదక్ | 355.00 | కరీంనగర్ | 358.00 |
| వరంగల్ | 358.00 | డజన్ ధర | 60.00 |

## పర్యాటక కేంద్రంగా కాళేశ్వరం

ప్రాజెక్టు పరీవాహక ప్రాంతాలను అభివృద్ధి చేయండి
రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించండి
అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి కేసీఆర్

9

## షాహీన్‌బాగ్‌లో కాల్పులు

- సీఏఏ నిరసనకారులపై మళ్లీ పేలిన తూటా
- మూడురోజుల్లోనే రెండో ఘటన
- గాల్లోకి కాల్పులు జరిపిన దుండగుడు
- దేశంలో హిందువుల మాటే చెల్లాలంటూ నినాదాలు

7

## ఉరి అమలుపై స్టే ఎత్తేయండి

- నిర్భయ దోషులకు వ్యతిరేకంగా హైకోర్టుకు కేంద్రం
- వినయ్ క్షమాభిక్ష పిటిషన్ తిరస్కరణ
- క్షమాభిక్ష కోరిన మరో దోషి అక్షయ్

7

epaper.ntnews.com





శనివారం హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు స్వాగతం పలుకుతున్న గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్, హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు



రాష్ట్రపతి కోవింద్‌కు నమస్కరిస్తున్న హోంమంత్రి మహమూద్‌అలీ. చిత్రంలో మండలి చైర్మన్ గుత్తా, స్పీకర్ పోచారం ఉన్నారు.





రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్‌తో కరచాలనం చేస్తున్న ఐటీశాఖ మంత్రి కేటీఆర్, ఎంపీ సంతోష్‌కుమార్. చిత్రంలో మంత్రులు నిరంజన్‌రెడ్డి, మల్లారెడ్డి కూడా ఉన్నారు.

## హైదరాబాద్‌కు రాష్ట్రపతి

### ఘనస్వాగతం పలికిన గవర్నర్, సీఎం కేసీఆర్

**హైదరాబాద్/రంగారెడ్డి జిల్లా, నమస్తే తెలంగాణ:** రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రెండ్రోజుల పర్యటన నిమిత్తం శనివారం హైదరాబాద్‌కు వచ్చారు. బేగంపేట విమానాశ్రయంలో ఆయనకు గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్, హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్ దత్తాత్రేయ, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఘనస్వాగతం పలికారు. రాష్ట్రపతిని ఆహ్వానించినవారిలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ పోచారం, మంత్రులు కేటీఆర్, నిరంజన్ రెడ్డి, మల్లారెడ్డి, ఎంపీ సంతోష్‌కుమార్, మేయర్ బొంతు రామ్మోహన్ ఉన్నారు. రాష్ట్రపతి రాజ్‌భవన్‌లో బసచేశారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం కన్హా శాంతి గ్రామంలో రామచంద్రమిషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ధ్యానమందిరాన్ని ఆదివారం ప్రారంభించి, అనంతరం ప్రత్యేక విమానంలో ఢిల్లీకి తిరిగి వెళ్లారు.

### ■ ఎన్నికల సంఘానికి రూ.269 కోట్లు

కేంద్ర ఎన్నికల సంఘానికి బడ్జెట్‌లో రూ.269 కోట్లు కేటాయించారు. గతేడాది 255.46 కోట్లు కేటాయించగా, ఈసారి స్వల్పంగా కేటాయింపులు పెరిగాయి. ఈ మొత్తాన్ని.. వివిధ ఎన్నికల సందర్భంగా వెచ్చించిన మొత్తాన్ని సర్దుబాటు చేసుకోవచ్చు.



### ■ 27,000 కి.మీ.కు గ్యాస్ గ్రిడ్ విస్తరణ!

జాతీయ సహజ వాయువు పైప్ లైన్ నెట్‌వర్క్ (గ్యాస్ గ్రిడ్)ను ప్రస్తుతమున్న 16,200 కి.మీ. నుంచి 27,000 కి.మీ.కు విస్తరించనున్నట్టు కేంద్రమంత్రి తెలిపారు. 2030 నాటికి సహజవాయువు ఇంధన వాటాను 15 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.






### న్యూస్ ప్రింట్‌పై దిగుమతి సుంకం తగ్గింపు

**ఢిల్లీ, ఫిబ్రవరి 1:** న్యూస్‌ప్రింట్‌పై దిగుమతి సుంకాన్ని ఐదుశాతం తగ్గిస్తున్నట్టు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. గత బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం న్యూస్‌ప్రింట్, తేలిక పాటికాగితంపై 10శాతం దిగుమతి సుంకాన్ని విధించింది. కేంద్రం దిగుమతి సుంకాన్ని విధించడంతో తాము గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నామని ఇండియన్ న్యూస్‌పేపర్ సొసైటీ పలుమార్లు తన దృష్టికి తీసుకొచ్చిందని మంత్రి చెప్పారు. వారి విజ్ఞాపనల మేరకు దిగుమతి సుంకాన్ని తగ్గించినట్టు చెప్పారు. దేశంలో ఏటా 2.5 మిలియన్ టన్నుల న్యూస్‌ప్రింట్ వినియోగిస్తుండగా.. స్వదేశీ మిల్లుల ద్వారా ఒక మిలియన్ టన్ను మాత్రమే ఉత్పత్తి అవుతున్నదని ఇండియన్ న్యూస్‌పేపర్ సొసైటీ తెలిపింది.



### ■ గృహ, పట్టణాభివృద్ధి శాఖకు రూ.50,000 కోట్లు

కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు 2020-21 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌లో రూ.50,000 కోట్లు కేటాయించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 18 శాతం అధికం. మోదీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛభారత్ మిషన్‌కు ఈసారి కేటాయింపులు భారీగా పెరిగాయి. ఈ పథకానికి 2019-20లో 1,300 కోట్లు కేటాయించగా, ఈసారి రూ.2,300 కోట్లు కేటాయించారు. మరో కీలక పథకం స్మార్ట్ సిటీస్ మిషన్‌కు కూడా కేటాయింపులు గణనీయంగా పెరిగాయి. గతేడాది రూ.3,450 కోట్లు కేటాయించగా, ఈసారి ఆ మొత్తాన్ని రూ.6,450 కోట్లకు పెంచారు. మరోవైపు, అమృత్ పథకానికి రూ.7,300 కోట్లు కేటాయించారు. మెట్రో ప్రాజెక్టులకు సుమారు రూ.17,482 కోట్లు కేటాయించగా, రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీకి రూ.4 కోట్లు కేటాయించారు.



| పెరిగేవి | తగ్గేవి |
|---|---|
| మొబైల్ ఫోన్ విడిభాగాలు | న్యూస్‌ప్రింట్ |
| సిగరెట్లు, | క్రీడాసామగ్రి |
| పొగాకు ఉత్పత్తులు | మైక్రోఫోన్ |
| టేబుల్‌ఫ్యాన్, | ముడిపంచదార |
| సీలింగ్ ఫ్యాన్ | ఎలక్ట్రిక్ వాహనాలు |
| కాఫీ, టీ మేకర్లు | మేలు జాతి గుర్రాలు |
| టోస్టర్లు | |
| పాదరక్షలు | |
| బొమ్మలు, ఫర్నిచర్ | |
| వంటసామగ్రి (మిక్సీ, ఓవెన్, కుక్కర్లు, వంటపాత్రలు, గ్రిల్లర్లు, రోస్టర్లు తదితరాలు) | |
| వంటనూనెలు | |
| పాల ఉత్పత్తులు | |
| మక్కజొన్న పిండి | |
| హెయిర్ రిమూవర్లు | |
| చూయింగ్‌గమ్ | |
| హెయిర్ క్లిప్పులు | |
| బంగాళాదుంప చిప్స్ | |
| వాటర్ ఫిల్టర్లు | |
| గాజుపాత్రలు | |
| హెయిర్ డ్రయ్యర్లు | |
| బొమ్మలు, స్టేషనరీ ఉత్పత్తులు | |
| గీజర్లు | |
| సోయా ఉత్పత్తులు | |

# బడాయి బడ్జెట్

- జీడీపీ వృద్ధి రేటు 10% సాధిస్తామని ప్రకటన
- మూడో ఏడాదీ ద్రవ్యోలోటును అరికట్టలేని పరిస్థితి
- రైతుల ఆదాయం రెట్టింపునకు హామీ
- గ్రామీణ ఉపాధి పథకానికి నిధుల కోత
- ఆదాయం పన్నులకు కొత్త శ్లాబులు
- రాయితీలు వదులుకుంటేనే అని షరతు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:**

దేశ ప్రజల ఆదాయాన్ని, కొనుగోలుశక్తిని పెంచటమే లక్ష్యంగా కొత్త బడ్జెట్‌ను రూపొందించామని ప్రకటిస్తూ ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ వరుసగా రెండో ఏడాది బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. దేశ ఆర్థికవ్యవస్థ బలంగా ఉన్నదని, ద్రవ్యోల్బణాన్ని సమర్థవంతంగా నిలువరించగలిగామని పేర్కొన్నారు. మధ్యతరగతి, వేతనజీవుల ఆదాయం పన్నుకు సంబంధించి కొత్త శ్లాబులను ప్రకటించారు. కంపెనీలకు డివిడెండ్ పన్నును రద్దు చేశారు. వ్యవసాయం, మౌలిక సదుపాయాలకు రికార్డు స్థాయిలో కేటాయింపులు జరిపారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యమిచ్చారు. పదేండ్లలో ఎన్నడూలేనంతగా నెమ్మదించిన ఆర్థికవ్యవస్థకు జవసత్వాలు కల్పించటానికి ప్రయత్నించారు. అయితే, కీలకమైన గ్రామీణాభివృద్ధికి, ఉపాధిహామీ పథకానికి నిధులను తగ్గించారు. రక్షణరంగానికి కేటాయింపులను నామమాత్రంగానే పెంచారు. రవాణారంగానికి కీలకమైన రైల్వేలకు పెద్దగా సాయాన్ని ప్రకటించలేదు.

### ఆశాజనకంగా లేదన్న ఆర్థిక నిపుణులు

**బడ్జెట్‌లో** విద్య, ఆరోగ్యం, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యం లభించింది. ఈ మేరకు మొత్తం ఖర్చు 13 శాతం పెరిగింది. అయితే, ఈమాత్రం పెరుగుదలతో, కొత్తపన్నుశ్లాబులతో ఆర్థికరంగంలో ప్రస్తుతం నెలకొన్న నిరాశజనక పరిస్థితిలో పెద్దగా మార్పు ఉండకపోవచ్చని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. ప్రఖ్యాత ఆర్థిక సేవల సంస్థ మూడీస్ ఇన్‌వెస్టర్ సర్వీస్ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేసింది. ఆర్థిక రంగానికి ఎదురవుతున్న సవాళ్లు భారత ప్రభుత్వం ఊహించినంత స్వల్పవ్యవధిలో తొలగిపోకపోవచ్చని, అవి దీర్ఘకాలంపాటు కొనసాగవచ్చని హెచ్చరించింది. జీడీపీ వృద్ధిరేటును 10 శాతంగా నిర్దేశించుకున్నామని ఆర్థిక మంత్రి ఘనంగా ప్రకటించారు. కానీ, ప్రస్తుతం అది మూడు నాలుగు శాతానికి కూడా లేకపోవచ్చని విమర్శలు వినిపిస్తున్నాయి. మంత్రి ప్రకటించిన లక్ష్యం వాస్తవాలకు దూరంగా ఉందని అంటున్నారు.

### వ్యవసాయరుణాల లక్ష్యం.. రూ.15 లక్షల కోట్లు

అన్నదాతల ఆదాయాన్ని 2022కల్లా రెట్టింపు చేయాలన్న సంకల్పానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇందుకోసం 16 అంశాల కార్యాచరణ ప్రణాళికను ప్రకటించారు. వ్యవసాయం, దాని అనుబంధరంగాలకు కలిపి మొత్తంగా రూ.2.83 లక్షల కోట్లను కేటాయించారు. రైతులకు రూ.15 లక్షల కోట్ల వరకు రుణాలను ఇవ్వాలంటూ లక్ష్యాన్ని నిర్దేశించారు. అయితే, దేశవ్యాప్తంగా లక్షలాదిమంది రైతుకూలీలకు ఉపాధి కల్పించే 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి' కేటాయింపుల్లో 13 శాతానికి పైగా కోత విధించారు. ఇతర గ్రామీణాభివృద్ధి పథకాలకు కూడా నిధుల కేటాయింపులు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. మరోవైపు, దేశ మౌలికరంగానికి ఊతమిచ్చేందుకు, ఉద్యోగ కల్పనకు రానున్న ఐదేండ్లలో రూ.103 లక్షల కోట్ల ప్రాజెక్టులు చేపట్టనున్నట్లు ఆర్థిక మంత్రి వెల్లడించారు.

### వేతన జీవులకు ఆశ-నిరాశ

మధ్యతరగతి ప్రజలు, వేతన జీవులు ఎంతో ఆశతో ఎదురుచూసే ఆదాయంపన్ను (ఐటీ)కు సంబంధించి ఆర్థిక మంత్రి కొన్ని వరాలు ఇచ్చినట్టుగానే ఇచ్చి ఇప్పటి వరకూ ఉన్న రాయితీలను, మినహాయింపులను లాగేసుకున్నారు. కొత్తగా ప్రకటించిన శ్లాబుల ప్రకారం.. వేతన జీవులకు పన్నుభారం నుంచి ఉపశమనం కల్పిస్తున్నట్లు కనిపించినప్పటికీ.. ఇప్పటివరకూ అమలులో ఉన్న పన్ను మినహాయింపులను (పిల్లల స్కూల్ ఫీజులు, బీమా ప్రీమియం, పీఎఫ్ తదితరమైనవి) వదులుకుంటేనే ఈ కొత్త శ్లాబులు వర్తిస్తాయి. లేదంటే, పాత పన్ను రేట్ల ప్రకారం ఆదాయంపన్ను చెల్లించాల్సి ఉంటుంది. విద్యారంగంలో మౌలికవసతుల కల్పనకు, నిపుణులైన ఉపాధ్యాయులను ఆకర్షించడానికి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను (ఎఫ్‌డీఐ) ప్రభుత్వం ప్రోత్సహించనున్నట్లు ఆర్థికమంత్రి ప్రకటించారు. విద్యారంగానికి రూ.99,300 కోట్లు కేటాయించారు. నైపుణ్యాభివృద్ధి కోసం మరో రూ.3,000 కోట్లకుపైగా కేటాయించారు. త్వరలో నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకురానున్నట్లు మంత్రి తెలిపారు. మరో కీలకరంగమైన ఆరోగ్య రంగానికి రూ.69వేల కోట్లు కేటాయించారు. ఆయుష్మాన్ పథకం జాబితాలోని దవాఖానలు లేని ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యాల్లో దవాఖానలు ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. దేశంలోనే అతి పెద్ద బీమా సంస్థ ఎల్ఐసీని ప్రైవేటీకరించే దిశగా నిర్మల చర్యలను ప్రకటించారు. ఆ సంస్థలో ప్రభుత్వ వాటాలను కొంతమేర విక్రయిస్తామని తెలిపారు. మరోవైపు, ద్రవ్యలోటుకు సంబంధించి నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించటంలో మాత్రం మోదీ సర్కార్ వరుసగా మూడో ఏడాది కూడా విఫలమైందని బడ్జెట్ ద్వారా వెల్లడైంది. ద్రవ్యలోటును జీడీపీలో 3.3 శాతానికి కట్టడి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ అది 3.8 శాతం వద్ద నిలిచింది. కొత్త ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటును 3.5శాతంగా నిర్దేశించారు.

### రక్షణరంగానికి స్వల్ప పెంపు

మోదీ హయాంలో సైన్యానికి గతంలో ఎన్నడూ లేనంత స్థాయిలో ప్రాధాన్యం ఇస్తున్నామని, భారత్‌ను సైనికపరంగా శక్తిమంతంగా మలుస్తున్నామన్న చెబుతున్నప్పటికీ.. బడ్జెట్‌లో మాత్రం ఆ ప్రాధాన్యం కనిపించకపోవటం విశేషం. రక్షణ రంగానికి కేటాయింపులను కేంద్ర ప్రభుత్వం ఈసారి నామమాత్రంగా పెంచింది. ఈ రంగానికి రూ.3.37 లక్షల కోట్లు కేటాయిస్తున్నట్టు ఆర్థికమంత్రి పేర్కొన్నారు. గత ఏడాది కేటాయింపులతో (రూ.3.18లక్షల కోట్లు)తో పోలిస్తే ఈసారి 5.8 శాతం మాత్రమే పెంచారు. సవరించిన అంచనాలను బట్టి చూస్తే ఈ పెంపు మరింత తక్కువ (1.9 శాతం మాత్రమే). మరోవైపు, త్వరలో 150 రైళ్లను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో నడుపుతామని నిర్మలా సీతారామన్ తెలిపారు. 2019 మార్చి-2021 మార్చి మధ్య కాలంలో వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో 2.62 లక్షలకుపైగా ఉద్యోగాలు కల్పించనున్నట్లు బడ్జెట్‌లో ప్రభుత్వం అంచనావేసింది. దేశీయ తయారీరంగాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో గృహోపకరణాలు, పాదరక్షలు, ఎలక్ట్రిక్ పరికరాలు, స్టేషనరీ, ఆటబొమ్మలు తదితరాలపై దిగుమతిసుంకాన్ని నిర్మల పెంచారు. ప్రభుత్వరంగసంస్థల విక్రయం ద్వారా రూ.2.1 లక్షల కోట్ల ఆదాయాన్ని సంపాదించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు నిర్మల చెప్పారు.

**ముహూర్తం**

సూర్యోదయం: 6.49 గంటలకు

సూర్యాస్తమయం: 6.04 గంటలకు

వికారినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, మాఘమాసం, శుక్లపక్షం అష్టమి రాత్రి 8.04 వరకు, తదుపరి నవమి, నక్షత్రం: భరణి రాత్రి 11.12 వరకు, తదుపరి కృత్తిక, అమృతఘడియలు: సాయంత్రం 5.56 నుంచి 7.41 వరకు, రాహుకాలం: సాయంత్రం 4.40 నుంచి 6.04 వరకు, దుర్ముహూర్తం: సాయంత్రం 4.34 నుంచి 5.19 వరకు, వర్జ్యం: లేదు

# ఐటీ తిరకాసు

> మొదటిపేజీ తరువాయి...

ప్రతిపాదన ప్రకారం.. వార్షికాదాయం రూ.2.5 లక్షలలోపు ఉన్నవారు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరంలేదని, రూ.2.5 లక్షల నుంచి రూ.5 లక్షలలోపు వార్షికాదాయం ఉన్నవారు గతంలో మాదిరిగా 5 శాతం పన్ను చెల్లిస్తే సరిపోతుందని వివరించారు. వార్షికాదాయం రూ.5 లక్షల నుంచి రూ.7.5 లక్షల వరకు ఉన్నవారికి పన్నురేటును 10 శాతానికి, రూ.7.5 లక్షల నుంచి రూ.10 లక్షలలోపు ఆదాయమున్నవారు చెల్లించే పన్నును 15 శాతానికి, రూ.10 లక్షల నుంచి రూ.12.5 లక్షలలోపు ఆదాయమున్నవారికి పన్నురేటును 20 శాతానికి, రూ.12.5 లక్షల నుంచి రూ.15 లక్షల ఆదాయమున్నవారు చెల్లించే పన్నును 25 శాతానికి తగ్గిస్తున్నామని, రూ.15 లక్షల కంటే ఎక్కువ వార్షికాదాయం ఉన్నవారు 30 శాతం పన్ను చెల్లించాలని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. ఈ ప్రతిపాదన వల్ల ప్రభుత్వానికి సాలీనా రూ.40 వేలకోట్ల ఆదాయం తగ్గుతుందని తెలిపారు. ఆదాయం పన్నులో ప్రస్తుతం దాదాపు 100 వరకు రాయితీలు, మినహాయింపులు ఉన్నాయని, సరళీకృత కొత్త పన్ను విధానంలో 70 రాయితీలు, మినహాయింపులను తొలిగించామని, మిగిలినవాటిపై తర్వాత పరిశీలన జరుపుతామని పేర్కొన్నారు.

### వార్షికాదాయం రూ.15 లక్షలలోపు ఉంటే పన్ను భారం రూ.78 వేల తగ్గుదల

కొత్త విధానంలో పన్నుచెల్లింపుదారులకు గణనీయ లబ్ధి చేకూరుతుందని, ఇది వారు క్లెయిమ్‌చేసే మినహాయింపులు, రాయితీలపై ఆధారపడి ఉంటుందని నిర్మలా సీతారామన్ తెలిపారు. ఉదాహరణకు రూ.15 లక్షలలోపు వార్షికాదాయం ఉన్న ఓ వ్యక్తి మినహాయింపులు పొందకపోతే పాత విధానంలో రూ.2.73 లక్షల పన్ను చెల్లించాల్సివచ్చేదని, కొత్త విధానంలో ఆ వ్యక్తి రూ.1.95 లక్షల పన్ను చెల్లిస్తే సరిపోతుందని, అతనిపై పన్ను భారం రూ.78 వేలు తగ్గుతుందని చెప్పారు. ఆదాయం పన్ను చట్టం (దీనిలో బీమా ప్రీమియం, భవిష్యనిధి చందా, కొన్ని పెన్షన్ ఫండ్లు ఉంటాయి) లోని ఆర్టికల్ 80 కింద తొలిగించాలని ప్రతిపాదించిన కొన్ని మినహాయింపుల్లో స్టాండర్డ్ డిడక్షన్, ఇంటి అద్దె అలవెన్సు తదితరాలు ఉన్నట్టు పేర్కొన్నారు.

### కొత్త విధానాన్ని ఎంచుకొంటే..

#### పలు పన్ను రాయితీలు కట్

#### భవిష్యత్‌లో అన్ని మినహాయింపులు ఎత్తివేత

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** ఆదాయం పన్ను చెల్లింపుల కోసం కొత్త శ్లాబులు, రేట్లను ఎంచుకొనేవారు రూ.50 వేల స్టాండర్డ్ డిడక్షన్ సహా పిల్లల ట్యూషన్ ఫీజు, బీమా ప్రీమియం, ప్రావిడెండ్ ఫండ్, కొన్ని రకాల షేర్లు తదితరాలపై పొందే పలురాయితీలను, మినహాయింపులను వదులుకోవాల్సి ఉంటుంది. ఆదాయం పన్ను చట్టంలోని 80సీ సెక్షన్ కింద పన్ను రాయితీ పొందే హక్కు వీరికి ఉండదు. సెక్షన్ 80సీసీసీ (కొన్ని రకాల పెన్షన్ ఫండ్‌లకు చెల్లించే చందాలు), సెక్షన్ 80డీ (ఆరోగ్య బీమా), 80ఈ (ఉన్నత విద్యకు పొందిన రుణానికి చెల్లించే వడ్డీ), 80ఈఈ (ఇంటికోసం తీసుకున్న రుణంపై చెల్లించే వడ్డీ), 80ఈఈబీ (విద్యుత్‌తో నడిచే వాహనం కొనుగోలు), 80జీ (సేవా సంస్థలకు ఇచ్చే విరాళాలు), 80జీజీ (అద్దె చెల్లింపు)పై పన్ను మినహాయింపులతోపాటు ఎల్టీసీ (లీవ్ ట్రావెల్ కన్సెషన్), మైనర్ల ఆదాయానికి సంబంధించిన అలవెన్సులు, ఎంపీలు/ఎమ్మెల్యేలకు ఇచ్చే కొన్ని రకాల అలవెన్సులు, ఓచర్ల ద్వారా ఉద్యోగులకు ఉచితంగా అందించే ఆహారం, పానీయాలపై ఇచ్చే పన్ను రాయితీలను వదులుకోవాల్సి ఉంటుంది. విధుల నిర్వహణ కోసం ఉద్యోగులకు ఇచ్చే కన్వేయన్స్ అలవెన్సు, ట్రావెల్ అలవెన్సు, టూర్ అలవెన్సు సహా కొన్నిరకాల భత్యాలపై ఇచ్చే పన్ను మినహాయింపులు కొత్త విధానంలోనూ కొనసాగుతాయి. భవిష్యత్‌లో అన్ని ఐటీపన్ను మినహాయింపులను తొలిగించాలని కేంద్రం భావిస్తున్నదని మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. శనివారం బడ్జెట్ ప్రవేశపెట్టాక ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు.

### లోకం పోకడ




### వేతనజీవులకు ఊరట ఉత్తిదే!?

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఆదాయం పన్ను చెల్లింపుదారుల కోసం కేంద్ర బడ్జెట్‌లో తీసుకొచ్చిన కొత్త విధానంతో మధ్యతరగతి ప్రజలకు ఊరట లభించడం ఒట్టిమాటేనని తేలిపోయింది. పన్ను శ్లాబుల్లో కొంత వెసులుబాటు కల్పించినప్పటికీ ఇదివరకే పొందుతున్న రాయితీలను వదులుకున్న వారికి మాత్రమే ప్రయోజనాన్ని చేకూరుస్తామని కేంద్ర ప్రభుత్వ ప్రకటించడంతో మధ్యతరగతి జనులకు, ముఖ్యంగా రూ.8.50 లక్షల్లోపు వార్షికాదాయం ఉన్న వేతనజీవులకు ఒరిగేదీమీ ఉండదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎందుకంటే, తరతరాల నుంచి సంప్రదాయ రీతిలో పొదుపు, మదుపులకు అలవాటుపడినవారి సంఖ్యే అధికం. ఆదాయం పన్ను మినహాయింపు లభిస్తుందన్న ఆశతో గృహాలను కొనుగోలుచేసేవారి సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. పొదుపు పథకాలను ఆశ్రయించనివారికి కొత్త విధానంలో కొంత ఊరట లభించే అవకాశమున్నదని వ్యాఖ్యానించే నిపుణులు లేకపోలేదు. దీన్ని దృష్టిలో ఉంచుకొని వేతనజీవులు ఆదాయం పన్ను చెల్లింపులకు కొత్త విధానాన్ని ఎంచుకొంటే కలిగే ప్రయోజనమేమిటి? ఏయే శ్లాబుల్లో ఉన్నవారి జేబులకు ఎంత చిల్లు పడుతుందన్న వివరాలను పట్టికలో చూడొచ్చు.

**ఈ పట్టికను** క్షుణ్ణంగా గమనిస్తే.. రూ.5 లక్షల్లోపు ఆదాయం గల వేతన జీవులు ఎలాంటి పన్ను కట్టాల్సిన అవసరంలేదు. రూ.6 నుంచి 7 లక్షల్లోపు వార్షికాదాయమున్నవారు కూడా ప్రస్తుత విధానంలో పన్ను చెల్లించనక్కర్లేదు. సెక్షన్ 80సీ కింద పన్ను రాయితీలు, సెక్షన్ 80డి కింద తగ్గింపులు ఉండటమే ఇందుకు కారణం. కొత్త విధానంలో అయితే.. వార్షికంగా రూ.6 లక్షల ఆదాయాన్ని ఆర్జించేవారికి రాయితీలు, మినహాయింపులు ఉండవు కాబట్టి రూ.22,500 వరకు పన్ను చెల్లించాల్సి వస్తుంది. ఏడాదికి రూ.7 లక్షలు ఆర్జించేవారికి రూ.32,500 భారం పడుతుంది. రూ.7.5 లక్షల వార్షికాదాయమున్నవారు పాత విధానంలో రూ.17,500 పన్ను కట్టాల్సి వస్తే.. కొత్త విధానంలో రూ.37,500 పన్ను చెల్లించాల్సి ఉంటుంది. దీన్నిబట్టి చూస్తే కొత్త విధానంతో వేతనజీవులపై భారం పడటమే తప్ప ప్రయోజనమేమీ ఉండదని స్పష్టమవుతున్నది.

| వ్యక్తిగత ఆదాయం | ప్రస్తుత విధానంలో పన్ను ఎంత? | కొత్త విధానంలో పన్ను ఎంత? |
|---|---|---|
| 5 లక్షలు | 0 | 0 |
| 6 లక్షలు | 0 | 22,500 |
| 7 లక్షలు | 0 | 32,500 |
| 7.50 లక్షలు | 17,500 | 37,500 |
| 8 లక్షలు | 27,500 | 45,000 |
| 9 లక్షలు | 47,500 | 60,000 |
| 10 లక్షలు | 67,500 | 75,000 |
| 11 లక్షలు | 87,500 | 95,000 |
| 12 లక్షలు | 1,07,500 | 1,15,000 |
| 12.50 లక్షలు | 1,20,000 | 1,25,000 |
| 13 లక్షలు | 1,35,000 | 1,37,500 |
| 14 లక్షలు | 1,65,000 | 1,62,500 |
| 15 లక్షలు | 1,95,000 | 1,87,500 |
| 20 లక్షలు | 3,45,000 | 3,37,500 |

# రాష్ట్రంపై కేంద్రం వివక్ష

> మొదటిపేజీ తరువాయి...

నెలకొన్న ఆర్థిక మందగమనాన్ని అధిగమించేందుకు ఎలాంటి ప్రగతిశీల నిర్ణయాలు ప్రకటించలేదు. దేశ ఆర్థికవ్యవస్థను గాడిలోపెట్టే నిర్ణయాలూ తీసుకోలేదు. అతి ముఖ్యమైనరంగాలకు బడ్జెట్లో కేటాయింపులను తగ్గించడం పూర్తి ప్రగతి నిరోధక చర్య. వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి, తదితరరంగాలకు నిధులను తగ్గించారు. ఇది దేశ పురోభివృద్ధిపై, సామాజికాభివృద్ధిపై ప్రభావం చూపుతుంది' అని సీఎం అన్నారు. కేంద్ర బడ్జెట్ ప్రతిపాదనల్లో రాష్ట్రానికి సంబంధించిన విషయాలు, రాష్ట్రంపై ప్రభావంచూపే అంశాలపై సీఎం కేసీఆర్ శనివారం ప్రగతిభవన్‌లో సీనియర్ అధికారులతో దాదాపు నాలుగు గంటలపాటు సమీక్షించారు. ప్రభుత్వ ముఖ్యసలహాదారు రాజీవ్‌శర్మ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి రామకృష్ణ, సీఎం ముఖ్యకార్యదర్శి నర్సింగరావు, కార్యదర్శి స్మితాసబర్వాల్, ప్రత్యేకకార్యదర్శి భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర బడ్జెట్‌పై సీఎం కేసీఆర్ తన అభిప్రాయాలను వ్యక్తంచేశారు.

- ☞ కేంద్రపన్నుల్లో రాష్ట్రాల వాటా రాజ్యాంగపరమైన హక్కు. ఈ మేరకు తెలంగాణకు 2019-20 ఆర్థిక సంవత్సరంలో రూ.19,718 కోట్లు రావాల్సి ఉన్నది. ఈ మొత్తం అందిస్తామని గత బడ్జెట్లో కేంద్రం స్పష్టంగా ప్రకటించింది. కానీ, సవరించిన అంచనాల్లో దీనిని రూ.15,987 కోట్లకు కుదించారు. దీంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి రావాల్సిన నిధుల్లో రూ.3,731 కోట్లు తగ్గాయి. కేంద్రం నుంచి రూ.19,718 కోట్లు వస్తాయనే అంచనాతో రూపొందించుకున్న ఆర్థిక ప్రణాళిక తారుమారయింది.
- ☞ పన్నుల్లో రాష్ట్రాలకు ఇచ్చే వాటా తగ్గించడం కేంద్రప్రభుత్వ అసమర్థత మాత్రమే. కేంద్రం పన్నులు వసూలుచేసి, రాష్ట్రాలకు నిధులు సమకూర్చాలి. ప్రతిఏడాది బడ్జెట్లో ప్రకటించిన అంచనాల ప్రకారమే రాష్ట్రాలకు పన్నుల్లో వాటా చెల్లిస్తారు. ఒకటీ..అరశాతం అటూ ఇటూ అయిన సందర్భాలున్నాయి.. కానీ 2019-20లో 18.9 శాతం తగ్గడం దారుణం. ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల నిర్వహణలో లోపానికి ఇది నిదర్శనం. దీని ప్రభావం రాష్ట్రంపై తీవ్రంగా పడింది.
- ☞ జీఎస్టీ విషయంలోనూ కేంద్రం పెద్దమోసం, దగా చేస్తున్నది. 14 శాతం లోపు ఆదాయ వృద్ధిరేటు కలిగిన రాష్ట్రాలకు ఏర్పడే లోటును ఐదేండ్లపాటు భర్తీచేస్తామని 2017లో తెచ్చిన జీఎస్టీ చట్టంలో చెప్పారు.. దీనిప్రకారం తెలంగాణకు జీఎస్టీ పరిహారంగా కేంద్రం ఇంకా రూ.1,137 కోట్లు ఇవ్వాల్సి ఉన్నది. ఈ నిధులను విడుదల చేసే విషయంలో స్పష్టత ఇవ్వలేదు.
- ☞ పట్టణాల అభివృద్ధికి నిధుల కేటాయింపుపై బడ్జెట్‌లో భారీకోత పెట్టారు. దీనివల్ల శరవేగంగా పట్టణీకరణ జరుగుతున్న తెలంగాణకు తీవ్ర నష్టం కలుగుతుంది.

- ☞ 2020-21 బడ్జెట్ ప్రతిపాదనల్లో కూడా రాష్ట్రానికి వచ్చే నిధుల్లో రెండురకాల నష్టం వాటిల్లింది. ఒకటి.. కేంద్రానికి వచ్చే పన్నుల్లో రాష్ట్రాలకు చెల్లించే వాటాను 42శాతం నుంచి 41 శాతానికి తగ్గిస్తూ 15వ ఆర్థికసంఘం చేసిన సిఫారసులను కేంద్రం ఆమోదించింది. రెండు.. తెలంగాణకు గతంలో 2.437 శాతం వాటా ఇవ్వగా, ఈ ఆర్థిక సంవత్సరంలో దీనిని 2.133 శాతానికి తగ్గించారు. దీనివల్ల కేంద్ర పన్నుల్లో వాటాగా రావాల్సిన నిధుల్లో రూ.2,381 కోట్లు కోతపడనున్నాయి. ఇంత భారీ ఎత్తున నిధులు తగ్గించడం కచ్చితంగా వివక్షే.
- ☞ 2019-20 ఆర్థిక సంవత్సరంలోనే కేంద్రపన్నుల్లో తెలంగాణకు ఇస్తామని ప్రకటించిన వాటాలో రూ.3,731 కోట్లు తగ్గించిన కేంద్రప్రభుత్వం, 2020-21 లో రూ.16,726 కోట్లు ఇస్తామని ప్రతిపాదిస్తున్నది. అంచనాలు సవరించే నాటికి చెప్పిన దాంట్లో ఎంత తగ్గిస్తారో తెలియని పరిస్థితి నెలకొన్నది. కేంద్రపన్నుల్లో వాటా విషయంలో కేంద్రం చెప్పిన మాటకు, ఇచ్చే నిధులకు సంబంధం లేకుండా పోతున్నది. కేంద్రంమాట నమ్మితే శంకరగిరి మాన్యాలే దిక్కయ్యే పరిస్థితి ఏర్పడింది.

రాష్ట్రంలో పట్టణాభివృద్ధికి 2019-20 బడ్జెట్లో రూ.1,037 కోట్లు కేటాయించారు. 2020-21 వచ్చే సరికి రూ.148 కోట్లు తగ్గించి, రూ. 889 కోట్లు మాత్రమే కేటాయించారు. 14.3 శాతం కోతపెట్టారు.

- ☞ రాష్ట్రానికి మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలకు రూ.24 వేల కోట్ల సహాయం అందివ్వాలని నీతి ఆయోగ్ సిఫారసు చేసింది. ఈ సిఫారసులు అమలు చేయాలని కేంద్రానికి అనేకసార్లు విన్నవించాం. అయినా పట్టించుకోలేదు. బడ్జెట్లో ఆ ఊసేలేదు.
- ☞ కోటి ఎకరాలకు సాగునీరందించేందుకు భారీవ్యయంతో ప్రాజెక్టులు నిర్మించాం. దాని నిర్వహణకు పెద్దఎత్తున ఖర్చవుతున్నది. ఇందులో కేంద్రం సహకారం కావాలని కోరినా.. నిధులు కేటాయించలేదు.
- ☞ తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న అనేక ప్రజోపయోగ కార్యక్రమాలకు ఆర్థికచేయూత అందివ్వాలని కోరినా, బడ్జెట్లో తగిన కేటాయింపులు చేయలేదు.
- ☞ వ్యవసాయరంగానికి 2019-20లో 3.65 శాతం మేర నిధులు కేటాయించగా.. ఈసారి 3.39 శాతం మాత్రమే కేటాయించారు.
- ☞ వైద్య, ఆరోగ్యరంగానికి గతేడాది 2.24 శాతం నిధులిస్తే.. ఈఏడాది 2.13 శాతమే ప్రతిపాదించారు.
- ☞ గ్రామీణాభివృద్ధికి నిధులను 4.37 శాతం నుంచి 3.94 శాతానికి తగ్గించారు.
- ☞ విద్యారంగానికి గత బడ్జెట్‌లో 3.37శాతం నిధులు కేటాయించగా, ఈసారి 3.22 శాతమే ప్రతిపాదించారు.




## పన్నుల్లో రాష్ట్రాలకు 41% వాటా

### జమ్ముకశ్మీర్, లడఖ్‌కు 1%

15వ ఆర్థిక సంఘం సిఫారసులు




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** పన్నుల ఆదాయం విభజనలో 15వ ఆర్థిక సంఘం మునుపటిలాగే రాష్ట్రాల వాటాలో కోతకే మొగ్గుచూపింది. పన్నుల ఆదాయంలో రాష్ట్రాలకు 41శాతం వాటా ఇవ్వాలని, కొత్తగా ఏర్పడిన జమ్ముకశ్మీర్, లడఖ్ కేంద్ర పాలిత ప్రాంతాలకు 1శాతం కేటాయించాలని సిఫారసు చేసింది. 14వ ఆర్థిక సంఘం 42శాతం కేటాయించాలని గతంలో సిఫారసు చేసింది. 2020–21కి సంబంధించి ఆర్థిక సంఘం తొలి నివేదిక అందినట్లు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు. సహకార సమాఖ్యస్ఫూర్తితో సిఫారసులకు ఆమోదం తెలిపినట్టు చెప్పారు. స్థానిక సంస్థలకు రూ.90వేల కోట్లుగ్రాంట్‌గా ఇవ్వాలని ఆర్థికసంఘం సూచించింది.

## ఈ బడ్జెట్‌లోనూ తీవ్ర నిరాశే!



**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఆర్థిక సర్వే తెలంగాణను ప్రగతిశీల రాష్ట్రమని స్పష్టం చేసినప్పటికీ.. కేంద్ర బడ్జెట్ తీవ్ర నిరాశకు గురిచేసిందని ఐటీ, పరిశ్రమలశాఖల మంత్రి కే తారకరామారావు అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై ఆయన ట్విట్టర్‌లో స్పందించారు. '2019–20 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్రాలకు రావాల్సిన పన్నుల వాటా 18.9 శాతం తగ్గింది. ఇది రాష్ట్ర ప్రజాకాంక్షను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలకు ఆర్థిక సహకారంగా రూ.24 వేల కోట్లు కేటాయించాలని కేంద్రానికి నీతి ఆయోగ్ సూచించినా ఈ బడ్జెట్‌లో కనీసం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి వంటి రంగాలకు బడ్జెట్‌లో భారీగా కోతలు విధించింది. 2019–20 కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణలో పట్టణాభివృద్ధికి రూ.1,037 కోట్లు కేటాయించగా.. ప్రస్తుతం దానిని రూ.889 కోట్లకు తగ్గించారు. ఇది తెలంగాణ పట్టణాభివృద్ధి ప్రణాళికపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. పునర్వ్యవస్థీకరణ చట్టంలోని పెండింగ్ వాగ్దానాలేవీ నెరవేర్చలేదు. కాళేశ్వరం లేదా పాలమూరుకు జాతీయ హోదా ఇవ్వాలన్న మళ్లీ విస్మరించారు' అని ట్వీట్ చేశారు.

## రైతుల ఆదాయం రెట్టింపు!

### ఈ ఏడాది రూ.15 లక్షల కోట్ల పరపతి.. 11 శాతం పెంపుదల

### వ్యవసాయోత్పత్తుల రవాణాకోసం కృషి ఉడాన్, కిసాన్ రైల్




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** రైతుల ఆదాయాన్ని 2022కల్లా రెట్టింపు చేయాలన్న సంకల్పానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల ఆదాయాలను, వారి కొనుగోలు శక్తిని పెంపొందించడమే బడ్జెట్ లక్ష్యమని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ పేర్కొన్నారు. ఇందుకోసం 16 అంశాల కార్యాచరణ ప్రణాళికను శనివారం తన బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. ప్రధానంగా వ్యవసాయానికి, అనుబంధ నీటిపారుదల, గ్రామీణాభివృద్ధి రంగాలకు కలిపి మొత్తంగా రూ.2.83 లక్షల కోట్లను కేటాయించింది. పీఎం ఆశా పథకం కింద ఎంఎస్‌పీ సేకరణకు రూ.500 కోట్లు, పంట ఉత్పత్తుల మద్దతు ధరల కోసం రూ.2 వేల కోట్ల నిధులను బడ్జెట్‌లో కేటాయించారు. వంద రోజుల ఉపాధి హామీ పథకానికి రూ.61,500 కోట్లు, పాల ఉత్పత్తికి రూ.1,863 కోట్లు కేటాయించారు. ఈ ఏడాది (2020–21) వ్యవసాయ పరపతిని 11 శాతం పెంచుతున్నామని, పంటరుణాల మొత్తం రూ.15లక్షల కోట్లకు చేరుతుందని ప్రతిపాదించారు. వ్యవసాయోత్పత్తుల రవాణాకోసం ప్రత్యేక రైళ్లు, విమాన సర్వీసులను ప్రకటించారు. ఉద్యానపంటల మెరుగైన మార్కెటింగ్, ఎగుమతుల కోసం 'ఒక ఉత్పత్తి– ఒక జిల్లా' విధానాన్ని ప్రోత్సహించనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. భూముల లీజింగ్, వ్యవసాయోత్పత్తుల, పశుసంపద మార్కెటింగ్, కాంట్రాక్టు వ్యవసాయంపై కీలకమైన మూడు కేంద్ర చట్టాలను సత్వరం అమలుపరచాలని రాష్ట్రాలను కోరింది. రైతుల ఆదాయాలను రెట్టింపు చేయాలన్న లక్ష్య సాధనకు రెండేండ్లే మిగిలి ఉన్నదని, వ్యవసాయోత్పత్తుల నిల్వ, ఆర్థికతోడ్పాటు, ప్రాసెసింగ్, మార్కెటింగ్ వంటి అంశాలన్నింటికి రైతులు సమీకృత పరిష్కారాలను కోరుకుంటున్నారని ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ చెప్పారు. మార్కెటింగ్ మెరుగుదల కోసం రైల్వేలు పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) విధానంలో 'కిసాన్ రైల్'ను ప్రవేశపెడుతాయని తెలిపారు. పాలు, మాంసం, చేపలు తదితర ఉత్పత్తులు పాడవకుండా శీతలసదుపాయం కల్పిస్తామన్నారు. సరుకుల రవాణా రైళ్లతోపాటు ఎక్స్‌ప్రెస్ రైళ్లలోనూ రిఫ్రిజిరేటెడ్ కోచ్‌లుంటాయని చెప్పారు. పాల ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని 53.5 మిలియన్ టన్నుల నుంచి 2025కల్లా రెట్టింపు స్థాయిలో 108 మిలియన్ టన్నులకు పెంచుతామన్నారు. గ్రామాల్లో వ్యవసాయోత్పత్తుల నిల్వ వసతులకు స్వయంసహాయక సంఘాలను అనుమతిస్తామని తెలిపారు. పశుసంపద, తేనెటీగల పెంపకం, మత్స్యసంపద ప్రోత్సాహానికి అవసరమైనంత మద్దతు కల్పించాల్సి ఉందని పేర్కొన్నారు. చేపల ఉత్పత్తిని 2022–23కల్లా 200 లక్షల టన్నులకు పెంచుతామని చెప్పారు. గ్రామీణ యువతతో సాగర్‌మిత్రలను ఏర్పాటుచేస్తామన్నారు. ఎరువుల వినియోగంలో సమతుల్యతను ప్రోత్సహిస్తామని చెప్పారు. వ్యవసాయోత్పత్తుల కొనుగోలు, అనుబంధ సేవల కోసం భారీ పెట్టుబడులు అవసరమని తెలిపారు. పౌరవిమానయాన మంత్రిత్వశాఖ జాతీయ, అంతర్జాతీయ రూట్లలో 'కృషి ఉడాన్'ను ప్రారంభిస్తుందని ఆర్థికమంత్రి చెప్పారు. దీనివల్ల ప్రత్యేకించి ఈశాన్య, గిరిజన జిల్లాలకు లబ్ధిచేకూరుతుందని అభిప్రాయపడ్డారు.

# కేంద్రానికి తెలంగాణ ఆదర్శం

### బడ్జెట్‌లో రాష్ట్ర పథకాల అనుకరణ.. మిషన్ భగీరథలా ఇండ్లకు నల్లా నీళ్లు

### ఫైబర్ గ్రిడ్ మాదిరిగా భారత్ నెట్.. టీ హబ్ తరహాలో స్టార్టప్‌లకు ప్రోత్సాహం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్రం మార్గదర్శిగా నిలిచింది. రాష్ట్రంలో అమలవుతున్న అనేకపథకాలు కేంద్రానికి దారిచూపుతున్నాయి. ఇప్పటికే అనేకరంగాల్లో దేశానికి రోల్‌మోడల్‌గా ఉన్న తెలంగాణ.. తాజాగా కేంద్ర బడ్జెట్‌కు కూడా మార్గం చూపింది. కొత్తగా ఏర్పడిన తెలంగాణలో సీఎం కేసీఆర్ అనేక వినూత్న పథకాలను రూపొందించి అమలుచేస్తున్నారు. ఫలితంగా రాష్ట్రంలో ప్రజల జీవనప్రమాణాలు మెరుగుపడటమే కాకుండా అందరికీ ఉపాధి లభించింది. మిషన్ భగీరథ పథకంతో ప్రతి ఇంటికీ నల్లా ద్వారా సురక్షితమైన తాగునీటిని అందిస్తున్నారు. రాష్ట్రంలో దిగ్విజయంగా విజయవంతమైన ఈ పథకాన్ని అనేకరాష్ట్రాలు అమలుచేయాలని భావించాయి. కేంద్రప్రభుత్వం కూడా ఈ బడ్జెట్‌లో ప్రతి ఇంటికీ నల్లా ద్వారా తాగునీరు అందించడానికి బడ్జెట్‌లో రూ.3.6లక్షల కోట్లు కేటాయించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఇంటర్నెట్ కనెక్షన్ ఇవ్వడానికి వీలుగా మిషన్ భగీరథ పైప్‌లతో పాటు ఫైబర్ కేబుల్ వేసింది. ఈ మేరకు తెలంగాణ ఫైబర్ గ్రిడ్‌ను ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఇదేవిధంగా దేశంలో లక్ష గ్రామాలకు ఏడాదిలోగా ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడానికి వీలుగా భారత్ నెట్ ఏర్పాటుకు కేంద్రం సిద్ధమైంది. ఇందుకు బడ్జెట్‌లో రూ.6 వేల కోట్లు కేటాయించింది.

**పెట్టుబడుల ఆకర్షణలోనూ..**

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి తెలంగాణ ఏర్పాటుచేసిన టీ హబ్ మాదిరిగా స్టార్టప్‌లకు ప్రోత్సాహించాలని బడ్జెట్‌లో తెలిపింది. పెట్టుబడులను ప్రోత్సహించడానికి ఇన్వెస్ట్‌మెంట్ క్లియరెన్స్ సెల్‌ను ఏర్పాటు చేస్తామని ఈ బడ్జెట్‌లో వివరించింది. తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులను ఆకర్షించడానికి టీఎస్ఐపాస్‌ను తీసుకొచ్చి విజయవంతంగా అమలుచేస్తున్నది. ఇదే తరహాలో కేంద్రం కూడా పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రత్యేక సెల్‌ను ఏర్పాటుచేస్తామని ప్రకటించింది.

**హైదరాబాద్ తరహాలో క్లీన్ ఎయిర్ ప్రాజెక్టు**

కేంద్ర ప్రభుత్వం అన్ని పెద్ద నగరాల్లో క్లీన్ ఎయిర్ ప్రాజెక్టుల కోసం బడ్జెట్‌లో రూ.4,400 కోట్లు కేటాయించింది. దేశంలో ఏ ఇతర నగరంలో లేని విధంగా హైదరాబాద్‌లో 'క్లీన్ ఎయిర్ అథారిటీని' ఏర్పాటు చేయనున్నట్టు 2017లోనే పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ ప్రకటించారు. ఈ దిశగా ఎయిర్ అథారిటీ ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపుదిద్దుకుంటున్నాయి. తాజాగా ఇదే తరహాలో క్లీన్ ఎయిర్ ప్రాజెక్టును కేంద్రం బడ్జెట్‌లో పెట్టడం విశేషం. ఈ ప్రాజెక్టు కింద కేంద్రం పెద్దఎత్తున ఆయా నగరాల్లో పచ్చదనం పెంపునకు చర్యలు తీసుకొంటామని తెలిపింది. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో ఇప్పటికే అర్బన్ ఫారెస్ట్ పార్కులను అభివృద్ధిచేస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో, హైదరాబాద్ నగరంలో పెద్దఎత్తున పచ్చదనం పెంపునకు హరితహారం కార్యక్రమాన్ని ఆరేండ్లుగా అమలుచేస్తున్నారు. ఇదేస్ఫూర్తితో కేంద్రం బడ్జెట్‌లో నిధులు కేటాయించింది.

**వ్యవసాయరంగం బలోపేతంలోనూ..**

స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ వ్యవసాయరంగాన్ని పండుగలా మార్చారు. బీడు భూములకు సాగునీటిని అందించారు. కోతల్లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నారు. అన్నదాతలకు రైతుబంధు పేరిట పెట్టుబడి సాయం అందజేస్తున్నారు. ఏకారణంతోనైనా రైతు మరణిస్తే ఆ కుటుంబానికి రూ.5 లక్షలు వచ్చేలా బీమా పథకాన్ని అమలుచేస్తున్నారు. మరోవైపు రైతు పండించిన పంటను ప్రభుత్వమే పౌరసరఫరాలశాఖ ద్వారా కొనుగోలు చేస్తున్నది. ఫలితంగా రైతు పంటకు మద్దతు ధర లభిస్తున్నది. పంటను నిల్వ చేసుకోవడానికి పెద్దఎత్తున గిడ్డంగులను నిర్మించింది. రైతులకు భారీగా పంటరుణాలు ఇప్పించేందుకు బ్యాంకులను ఒప్పించింది. వ్యవసాయరంగం అభివృద్ధికి తెలంగాణ మాదిరిగానే ప్రోత్సాహకాలు అందించే విధానాలను కేంద్రం ఈ బడ్జెట్‌లో ప్రకటించడం గమనార్హం. ఇందుకోసం గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, సాగునీరు, అనుబంధరంగాలకు రూ.2.83 లక్షల కోట్లు కేటాయించింది. తెలంగాణలోలాగానే ఉద్యాన పంటలను, పాల ఉత్పత్తులను పెంచడానికి ప్రోత్సాహకాలు ప్రకటించడం గమనార్హం. సీఎం కేసీఆర్ గతంలో చెప్పిన విధంగానే క్లస్టర్ల ఏర్పాటుచేస్తామని కేంద్రం తెలిపింది.

**తెలంగాణ బాటలోనే కేంద్రం**

రాష్ట్ర అభివృద్ధి భాగంగా అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించడంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నది. భవిష్యత్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాధాన్యాన్ని గుర్తించి తెలంగాణ రాష్ట్రం 2020ని కృత్రిమ మేధా సంవత్సరంగా ప్రకటించింది. రూ.3 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషిచేస్తున్నామని, ఈ దశాబ్దంలో ప్రపంచంలోని 25 ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆవిష్కరణ కేంద్రాల్లో హైదరాబాద్‌ను అగ్రస్థానంలో నిలుపడమే లక్ష్యమని మంత్రి కేటీఆర్ తెలిపారు. ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, వాతావరణ మార్పులు, పరిపాలన, సామాజిక సమస్యల పరిష్కారానికి ఏఐ సాంకేతికతను ఉపయోగించుకుంటామన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంలో కేంద్రంం కూడా తెలంగాణ బాటలోనే నడుస్తున్నది. ఈ మేరకు కేంద్ర బడ్జెట్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం గురించి ప్రత్యేకంగా ప్రసంగించడం విశేషం.

# రాష్ట్రానికి మొండిచేయి

### టీఆర్‌ఎస్ ఎంపీల విమర్శ



ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న టీఆర్‌ఎస్ లోక్‌సభాపక్ష నేత నామా నాగేశ్వరరావు. చిత్రంలో ఎంపీలు బీబీ పాటిల్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, పసునూరి దయాకర్, బడుగుల లింగయ్యయాదవ్, పీ రాములు, మన్నె శ్రీనివాస్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి ఉన్నారు.

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండిచేయి చూపించారని, తెలంగాణకు నిరాశజనక బడ్జెట్ అని లోక్‌సభలో టీఆర్‌ఎస్ పక్ష నేత నామా నాగేశ్వర్‌రావు విమర్శించారు. శనివారం ఆయన టీఆర్‌ఎస్ ఎంపీలతో కలిసి ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. గత ఆరేండ్లలో విభజనచట్టం హామీలలో ఏ ఒక్కటీ నెరవేర్చలేదని, ప్రస్తుత బడ్జెట్‌లోనూ కేటాయింపులు లేవని ఆందోళనవ్యక్తంచేశారు. గిరిజన మ్యూజియం, బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట కోచ్‌ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం తదితర అంశాలపై ప్రస్తావించలేదన్నారు. హైదరాబాద్ – నాగ్‌పూర్, హైదరాబాద్ – బెంగళూరు, హైదరాబాద్ –వరంగల్ కారిడార్లను పట్టించుకోలేదని, కాళేశ్వరం ప్రాజెక్టుకు నిధులివ్వలేదని విమర్శించారు. తెలంగాణలో పర్యాటక రంగం అభివృద్ధికి నిధులు కేటాయించలేదని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. బడ్జెట్‌లో అంకెలగారడి చేశారని చేవేళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి పేర్కొన్నారు. బడ్జెట్ తీవ్రంగా నిరాశపర్చిందని, నిరుద్యోగు లకు ఎలాంటి ఊరట లభించలేదని నాగర్‌కర్నూలు ఎంపీ పీ రాములు అన్నారు. బడ్జెట్‌లో తమిళనాడు, ఉత్తరాది రాష్ట్రాల గురించి ప్రస్తావించారని, తెలంగాణ గురించి ఒక్కమాటాలేదని మహబూబ్‌నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అంకెల గారడితో కేంద్రం రైతులను మోసంచేసిందని టీఆర్‌ఎస్ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ విమర్శించారు.

# దార్శనికత.. కార్యాచరణ

### ఈ బడ్జెట్‌కు రెండూ ఉన్నాయన్న ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఈ దశాబ్దంలో భారత ఆర్థిక వ్యవస్థ పునాదులను బలోపేతం చేస్తుందని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. బడ్జెట్‌లో ప్రకటించిన సంస్కరణలు ఉపాధి అవకాశాలను పెంచుతాయని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తాయని చెప్పారు. తమ బడ్జెట్‌కు దార్శనికత, కార్యాచరణ రెండూ ఉన్నాయని చెప్పారు. ఉపాధి సృష్టిలో వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, వస్త్ర పరిశ్రమ, సాంకేతిక పరిజ్ఞానం ప్రధాన భూమిక పోషిస్తాయని, అందువల్లనే ఈ నాలుగు రంగాలకు బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యం ఇచ్చామని ప్రధాని తెలిపారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించిన సంస్కరణలు 'ప్రతి పౌరుడిని ఆర్థికంగా మరింత బలోపేతం చేస్తాయి' అని చెప్పారు. వ్యవసాయ రంగానికి ఊతమిచ్చేందుకు ఈ బడ్జెట్ సమగ్ర విధానాన్ని అనుసరించిందని తెలిపారు. ఆ విధానం సంప్రదాయ వ్యవసాయ పద్ధతులను బలోపేతం చేయడమే కాకుండా ఉద్యానవనాలు, చేపల పెంపకం, పశుసంవర్ధకానికి మరింత ఊతమిస్తుందని పేర్కొన్నారు. తద్వారా మార్కెటింగ్, ప్రాసెసింగ్ రంగాల్లో ఉపాధిని సృష్టిస్తుందని వివరించారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేందుకు 16 అంశాల కార్యాచరణ ప్రణాళికను బడ్జెట్ రూపొందించిందని చెప్పారు. ఈ ప్రణాళిక కూడా గ్రామీణ ప్రాంతాలలో ఉపాధిని సృష్టిస్తుందని తెలిపారు. ఈ బడ్జెట్ కనిష్ఠ ప్రభుత్వం, గరిష్ఠ పాలన అన్న తమ ప్రభుత్వ విధానాన్ని మరింత బలోపేతం చేసిందని ప్రధాని చెప్పారు.

## వృద్ధి పునరుద్ధరణ, డిమాండ్ పునర్జీవనానికి బాటలు



బడ్జెట్ ప్రతిపాదనలను స్వాగతిస్తున్నా. వృద్ధిరేటు పునరుద్ధరణకు, డిమాండ్ పునర్జీవనానికి ఈ ప్రతిపాదనలు దోహదపడతాయి. 2024–25 నాటికి ఐదు లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను తీర్చిదిద్దేందుకు పునాదులు పడ్డాయి పెట్టుబడులకు స్నేహ పూర్వక వాతావరణంతో పాటు భారతీయ పరిశ్రమలకు ఉన్న అడ్డంకులు తొలిగిపోవడానికి మార్గం సుగమమైంది. నవ్య భారత్ నిర్మాణానికి నూతన దశాబ్దిలో తొలి బడ్జెట్ రూపాన్నిచ్చింది. ప్రగతిదాయక, క్రియాశీలక, ఆశాజనకం కావడంతోపాటు సమీప భవిష్యత్‌లో భారత్ ఆరోగ్యకర, సంపన్న దేశంగా రూపుదిద్దే బడ్జెట్. రైతులపై ప్రత్యేక శద్ధ వహించడంతోపాటు అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారిస్తుంది. నూతన ఉపాధి అవకాశాలు లభిస్తాయి. పెట్టుబడిదారులు, పన్ను చెల్లింపుదారులు, సంపద సృష్టికర్తల అంచనాలకు అనుగుణంగా పన్ను వేధింపుల నుంచి రక్షణ కల్పిస్తుంది. నూతనంగా ప్రవేశపెట్టిన పన్ను సంస్కరణలు పూర్తిగా అసాధారణమైన, సాహసోపేతమైన, ప్రగతిదాయకమైనవి. ప్రపంచంలోనే ఉత్తమ చెల్లింపుల పద్ధతుల గల శక్తిమంతమైన పన్నుల వ్యవస్థ ఏర్పాటుకు బాటలు వేశాయి.

**- రాజ్‌నాథ్ సింగ్, రక్షణ మంత్రి.**

## పన్నుల వ్యవస్థ సరళ తరం



ఈ బడ్జెట్‌లో పన్ను చెల్లింపుదారులకు అసాధారణ ఉపశమనం కల్పించింది. పన్నుల వ్యవస్థ హేతుబద్ధీకరణకు సమర్థ చర్యలు తీసుకున్నారు. మధ్య తరగతి, వేతన జీవులతోపాటు అన్ని వర్గాల పన్ను చెల్లింపు దారులకు ఉపశమనం కలిగిస్తూ పన్నుల వ్యవస్థను సరళతరం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూర్చే బడ్జెట్ ఇది. రైతుల ఆదాయం రెట్టింపు చేయాలన్న మోదీ ప్రభుత్వ కలల సాకారానికి గణనీయంగా దోహద పడుతుంది. పెట్టుబడులు, సులభతర వాణిజ్యాన్ని ప్రోత్సహిస్తుంది. రూ.100 లక్షల కోట్ల కేటాయింపుతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన జాతీయ రహదారులు, రైల్వేలు, నౌకాశ్రయాలు, మెట్రో రైల్ వ్యవస్థలను నిర్మించడానికి వీలు కలుగుతుంది. వైద్య వసతులు లేని 112 జిల్లాల్లోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలతోపాటు దేశం నలుమూలల 'ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ)'తో ఆయుష్మాన్ భారత్ పథకం అమలు కోసం నూతన దవాఖానలు ప్రారంభించడానికి మార్గం ఏర్పడింది. 'కిసాన్ రైల్', 'కిసాన్ ఉడాన్ యోజన' ద్వారా రైతులు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో తమ పంటలను సరైన సమయంలో విక్రయించడానికి బాటలు ఏర్పడ్డాయి.

**- అమిత్‌షా, హోంమంత్రి**

## వృద్ధిరేటు పునరుద్ధరణకు తిలోదకాలు



దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న 'సూక్ష్మ ఆర్థిక సవాళ్ల'ను మోదీ సర్కార్ పూర్తిగా తిరస్కరించింది. బడ్జెట్ ప్రతిపాదనల్లో ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణ, వృద్ధిరేటు వేగవంతానికి, ప్రైవేట్ పెట్టుబడుల ప్రోత్సాహానికి, ఉపాధి కల్పనకు చర్యలే లేవు. 2020–21లో వృద్ధిరేటు పునరుద్ధరించబడుతుందన్న నమ్మకం కనిపించడం లేదు. భారత ఆర్థిక వ్యవస్థకు స్తంభించిన పెట్టుబడులు, వినియోగదారుల డిమాండ్ ప్రతిబంధకాలుగా మారాయి. ఈ జంట సవాళ్లు ఆర్థిక మంత్రి దృష్టికి వచ్చినట్లు కనిపించడం లేదు. కానీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వృద్ధిరేటు 6–6.5 శాతంగా ఉంటుందన్న ప్రకటన పూర్తిగా ఆశ్చర్యకరం, బాధ్యతారాహిత్యం. ఆర్థిక సర్వేలో పేర్కొన్న ప్రతి సంస్కరణ ఆలోచనను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. ఆర్థిక వ్యవస్థలో సంస్కరణలు, ప్రత్యేకించి సంస్థాగత సంస్కరణలపై ప్రభుత్వానికి నమ్మకమే లేదు. ప్రకటించిన పలు కార్యక్రమాలు, పథకాలు గందరగోళమయం.

**- పీ చిదంబరం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఆర్థిక మంత్రి**

# తెలివిలేదు.. వ్యూహంలేదు

### బడ్జెట్‌పై రాహుల్‌గాంధీ విమర్శ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర బడ్జెట్‌లో వ్యూహాత్మక ఆలోచనలు, స్థిరమైన విధానాలులేవని కాంగ్రెస్ విమర్శించింది. ఇదొక తెలివితక్కువ బడ్జెట్ అని ఎద్దేవా చేసింది. అన్నింటి గురించి మాట్లాడి.. ఏమీచేయని విధానాన్ని బడ్జెట్ ప్రతిబింబించిందని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, ఎంపీ రాహుల్‌గాంధీ విమర్శించారు. శనివారం పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. దేశ చరిత్రలోనే అత్యంత సుదీర్ఘంగా సాగిన బడ్జెట్ ప్రసంగంలో వ్యూహాత్మక విషయంలేదని, గతంలో చెప్పినవే చెప్పారని పేర్కొన్నారు. దేశ యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యను పట్టించుకోలేదని విమర్శించారు. దేశ ఆర్థికవ్యవస్థ నేలచూపు చూస్తున్న సమయంలో ఆర్థికమంత్రి.. సామాన్యులకు సహాయపడే విధానాలు ప్రకటించడానికి బదులుగా ప్రధాని మోదీని పొగడటానికే ఆసక్తిచూపారని సీనియర్ నాయకుడు అహ్మద్‌పటేల్ విమర్శించారు. ఇది తెలివి తక్కువ బడ్జెట్ అని, ఆర్థికాభివృద్ధికి మార్గం వేయలేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఆనంద్‌శర్మ విమర్శించారు. నిరుద్యోగ సమస్య గురించి బడ్జెట్‌లో ప్రస్తావించలేదని కాంగ్రెస్ అధికార ప్రతినిధి రణదీప్ సూర్జేవాలా ట్వీట్‌చేశారు. నిర్మలాసీతారామన్‌కు ట్విటర్ ద్వారా పలుప్రశ్నలు సంధించారు.

# దిశానిర్దేశం లేని నిర్మల బడ్జెట్ ప్రసంగం!

### రైతుల ఆదాయం రెట్టింపుపై కొరవడిన స్పష్టత

ఎన్సీపీ అధినేత శరద్ పవార్ ట్వీట్



**ముంబై, ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం సుదీర్ఘంగా ఉండటంతోపాటు దూరదృష్టి లోపించిందని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) అధినేత శరద్‌పవార్ పేర్కొన్నారు. సరైన దిశానిర్దేశం లేదన్నారు. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న విషయమై బడ్జెట్‌లో స్పష్టత లోపించిందని వ్యాఖ్యానించారు. బడ్జెట్‌లో వ్యవసాయ గోదాములపై దృష్టి పెడతామని చెప్పారని అందులో స్పష్టత కొరవడిందన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేయడం సుదీర్ఘ కాల స్వప్నంగానే మిగులుతుందని ట్వీట్‌చేశారు. ఆటోమొబైల్ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపలేకపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం–ఆర్థికశాఖమంత్రి అజిత్ పవార్ స్పందిస్తూ 2019–20 ఆర్థిక సంవత్సరం అంచనాల ప్రకారం తమ రాష్ట్రానికి కేంద్రం నుంచి రూ.44,672 కోట్లు రావాల్సి ఉండగా, సవరించిన అంచనాల ప్రకారం రూ.36,220 కోట్లే కేటాయించారన్నారు. ఇది తీవ్రమైన, దిగ్భ్రాంతికర అంశం అని పేర్కొన్నారు.








**తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ లిమిటెడ్**
5-10-193, 2వ అంతస్తు, HACA భవన్, పబ్లిక్ గార్డెన్స్ ఎదురుగా, హైదరాబాద్-500 004. ఫోన్: 040-23234295, ఫ్యాక్స్:+914023232867. మొబైల్:+91 9849402488 . e-mail:keshava_72@yahoo.com, tssdcpeshi@gmail.com
**నియామకం కొరకు ప్రకటన**
సీడ్ ఆఫీసర్స్ యొక్క ఉద్యోగాల కొరకు తెలంగాణ రాష్ట్రం నుండి ఉత్తీర్ణత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుతున్నవి. (కాంట్రాక్ట్ ప్రాతిపదికన). పోస్టుల సంఖ్య :20; విద్యార్హతలు : ICAR ద్వారా గుర్తించబడిన ఏదేని విశ్వవిద్యాలయం నుండి B.Sc (అగ్రికల్చర్). దరఖాస్తు ఫారం మరియు ఇతర వివరాలు www.tssdcl.org వద్ద లభిస్తాయి. పూర్తి చేసిన దరఖాస్తులు తేది : 17-02-2020న సా|| 5.00 గం||వరకు లేదా ఆలోగా చేరు విధంగా దిగువ చిరునామాకు పోస్టు ద్వారా కానీ/ స్వయంగా కానీ పంపగలరు లేదా ఇవ్వగలరు.
టు: ది మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ లిమిటెడ్, రిజిస్టర్డ్ ఆఫీస్ : 5-10-193, 2వ అంతస్తు, హాకా భవన్, హైదరాబాద్-500004.
సం/- మేనేజింగ్ డైరెక్టర్
DIPR RO No. 11/02pp/CL/Advt/1/2019-20, Dt: 01/02/2020

**తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి పర్యవేక్షణలో రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్**
**శనివారం,8 ఫిబ్రవరి, 2020 నాడు ప్రతి కోర్టు ప్రాంగణంలో నిర్వహించబడుతోంది**
అన్ని రకాల సివిల్ కేసులు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, మోటారు ప్రమాద పరిహార కేసులు వగైరాలు పరిష్కారానికై ఈ లోక్ అదాలత్ నిర్వహించబడుతోంది.
లోక్ అదాలత్‌లలో కేసులు పరిష్కరించుకొనుట ద్వారా సామరస్యపూర్వకమైన పరిష్కారాన్ని వేగవంతముగా పొందడంతోపాటు చెల్లించియున్న కోర్టు ఫీజును వాపసు పొందవచ్చును.
**రాజీ మార్గమే రాజ మార్గము**
కోర్టులలో అనగా సుప్రీంకోర్టు నుండి క్రింది స్థాయి కోర్టులన్నింటిలో పెండింగులో ఉన్న కేసులను తేది: 08-02-2020 (శనివారము) నాడు జరగబోవు జాతీయ లోక్ అదాలత్‌లో ఇరు పార్టీలకు ఆమోదయోగ్యమైన, ఖర్చు మరియు కాలయాపన లేకుండా, అప్పీలు లేని అంతిమ తీర్పును పొందవచ్చును. కావున ప్రజలు/ కక్షిదారులు తమ దగ్గరలోని కోర్టు ఆవరణలోగల న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి ఈ జాతీయ లోక్ అదాలత్ ద్వారా తమ కేసులను సత్వరముగా పరిష్కరించుకొనవచ్చును.
**లోక్ అదాలత్ సేవలు పూర్తిగా ఉచితము**
మరిన్ని వివరాలకు మీ దగ్గరలో ఉన్న కోర్టు ప్రాంగణములోగల న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయములో సంప్రదించవచ్చును మరియు **టోల్ ఫ్రీ నెంబర్-15100** ద్వారా కూడా వివరాలు పొందవచ్చును.
**సభ్య కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ,**
రెండవ అంతస్తు, 'సి' బ్లాక్, హైకోర్టు ఆవరణ, హైదరాబాద్-500 066.
ఫోన్ నెంబర్లు: 040-23446723, ఫ్యాక్స్-040-23446723. టోల్ ఫ్రీ నెంబర్-15100
DIPR RO No.2319-DP/CL/Advt/1/2019-20, Dt: 31/01/2020

**భారత ప్రభుత్వం**
సమాచార మంత్రిత్వ శాఖ
పోస్టల్ విభాగం
**పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ బ్యాంక్ కోసం ముఖ్యమైన నోటీసు**
**ఖాతాదారులు**
భారత ప్రభుత్వం యొక్క ఆదేశానుసారం ప్రతి పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ బ్యాంకు ఖాతాలో కనీస బ్యాలెన్స్ రూ.500 /- లతో నిర్వహించాలి. ఈ కనీస బ్యాలెన్స్ను నిర్వహించడంలో విఫలమైతే వార్షిక రుసుము రూ. 100 / - చెల్లించవలెను మరియు అటువంటి రుసుమును తీసివేసిన తరువాత బ్యాలెన్స్ నిల్ అయినచొ ఖాతా స్వయంచాలకంగా మూసివేయబడుతుంది. అందువలన పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ బ్యాంకు ఖాతాదారులకు మనవి చేయునది ఏమనగా రూ.500 లోపు బ్యాలెన్స్ ఉన్న ఖాతాల డిపాజిటర్లు, కనీస బ్యాలెన్స్ ను రూ.500/- లకు పెంచవలెనని మనవి.
గమనిక: తేదీ: 11.12.2020 నాటికి 500 / - లేదా అంతకంటే ఎక్కువ మీ పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ బ్యాంకు ఖాతాలో ఉంచవలెను. మరిన్ని వివరాల కోసం మీ దగ్గరలోని తపాలా కార్యాలయాన్ని సంప్రదించండి.
Sd/-
చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్,
తెలంగాణ సర్కిల్, హైదరాబాద్- 500 001.

**భారత ప్రభుత్వం**
సమాచార మంత్రిత్వ శాఖ
పోస్టల్ విభాగం
**ముఖ్యమైన నోటీసు**
భారత ప్రభుత్వం యొక్క నియమ నిబంధనల ప్రకారం (సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ ఫండ్ రూల్స్, 2016) అనుసరించి. తపాలా కార్యాలయాలు మరియు బ్యాంకులతో ఉన్న డిపాజిటర్ల యొక్క క్లెయిమ్ చేయని డబ్బు నిర్వహణ కోసం మరియు అటువంటి ఖాతాల వివరాలు క్లెయిమ్ చేయబడనివి (10 సంవత్సరాలకు పైగా పనిచేయనివి మరియు నిష్క్రియాత్మకంగా ఉన్న ఖాతాలు) బహిరంగంగా తెలియజేయబడతాయి. దీని ప్రకారం తపాలా శాఖ విభాగం అటువంటి ఖాతాల వివరాలను తన వెబ్‌సైట్‌లో (www.indiapost.gov.in) ప్రచురించింది. మరిన్ని వివరాల కోసం మీ దగ్గరలోని తపాలా కార్యాలయాన్ని సంప్రదించండి.
Sd/-
చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్,
తెలంగాణ సర్కిల్, హైదరాబాద్- 500 001.

**శ్రీ చిన్నం పూర్ణచంద్రరావు, లిక్విడేటర్, ఫ్లాట్ నెం.101, TVS మహతి అపార్ట్‌మెంట్స్, లాన్‌కో హిల్స్ రోడ్డు, సంపూర్ణ సూపర్‌మార్కెట్ ఎదురు, యస్ఆర్ డిజి స్కూల్ వెనుక, మణికొండ, హైదరాబాద్-500089. వారిచే ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 క్రింద విక్టరీ ట్రాన్స్ ఫార్మర్స్ & స్విచ్‌గేర్స్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో) యొక్క ఆస్తుల అమ్మకపు ప్రకటన**
ఈ-వేలం యొక్క తేదీ మరియు సమయం : ఫిబ్రవరి 21, 2020 ఉ|| 11-00 గం||ల నుండి మ|| 1-00 గం||ల వరకు (ప్రతి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో)
డాక్యుమెంట్ సమర్పించుటకు ఆఖరి తేదీ : ఫిబ్రవరి 15, 2020
ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 నిబంధనల క్రింద విక్టరీ ట్రాన్స్‌ఫార్మర్స్ & స్విచ్‌గేర్స్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో) యొక్క ఈ దిగువ పేర్కొన్న ఆస్తులను "ఎక్కడ ఉంది అక్కడే", "ఎలా ఉంది అలాగే", "ఏది ఉందో అదే" మరియు "సహాయం లేకుండా" పద్ధతిలో విక్రయించుటకు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది. ఆస్తుల అమ్మకాన్ని లిక్విడేటర్ ఈ-వేలం ప్లాట్‌ఫామ్ https://www.bankeauctions.com ద్వారా నిర్వహించబడును.

| ఆస్తి | రిజర్వుధర / (EMD) రూ.లక్షలలో | ఆస్తి | రిజర్వుధర / (EMD) రూ.లక్షలలో |
|---|---|---|---|
| జీడిమెట్ల IDA, IV ఫేజ్ (Extn.) లోని 1550 చ||గ||ల ఇండస్ట్రియల్ ప్లాట్ నెం.7 మరియు అందలి నిర్మాణంతో కూడిన స్ట్రక్చర్ ఏరియా 20,450 చ||అ|| | 355.00/ (36.00) | బొంతపల్లి గ్రామము, సర్వే నెం.218లోని యు|| 3.02 గుంటల ఇండస్ట్రియల్ ప్లాట్ మరియు 27,373 చ||అ|| విస్తీర్ణంగల ఉపయోగించని స్ట్రక్చర్ | 400.00/ (40.00) |
| జీడిమెట్ల IDA, IV ఫేజ్ (Extn.) లోని 2917.33 చ||గ||ల ఇండస్ట్రియల్ ప్లాట్ నెం.డీ-4 మరియు అందలి షెడ్ (30,484 చ||అ|| నిర్మాణం ఏరియా) | 610.00/ (61.00) | ట్రాన్స్‌ఫార్మర్ మాన్యుఫ్యాక్చరింగ్ మెషినరీ | 70.00/ (7.00) |
| జీడిమెట్ల IDA, IV ఫేజ్ (Extn.) లోని 1357.10 చ||గ||ల ఇండస్ట్రియల్ ప్లాట్ నెం.డీ-52 మరియు అందలి షెడ్ (12,180 చ||అ|| నిర్మాణం ఏరియా) | 234.00/ (24.00) | షీట్ ఫాబ్రికేషన్ మెషినరీ | 15.00/ (1.50) |
| | | ట్రాన్స్‌ఫార్మర్ టెస్టింగ్ ఎక్విప్‌మెంట్ | 5.00/ (0.50) |
| జీడిమెట్ల IDA, IV ఫేజ్ లోని 1839.60 చ||గ||ల ఇండస్ట్రియల్ ప్లాట్ నెం.డీ-56 | 280.00/ (28.00) | మెటీరియల్ హ్యాండ్లింగ్ ఎక్విప్‌మెంట్ | 3.00/ (0.50) |
| జీడిమెట్ల IDA, ఫేజ్ IV (Extn.) లోని 8358.76 చ||గ||ల ఇండస్ట్రియల్ ప్లాట్ నెం.18&19 మరియు అందలి షెడ్ (35,402 చ||అ|| నిర్మాణం ఏరియా) | 1350.00/ (135.00) | Misc ట్రాన్స్‌ఫార్మర్ మాన్యుఫ్యాక్చరింగ్ మెషినరీ | 5.00/ (0.50) |

ఈ-వేలం ప్రక్రియ డాక్యుమెంట్, ఆస్తుల వివరాలు, ఆన్‌లైన్ వేలం యొక్క సాధారణ నియమాలు, నిబంధలు, బిడ్ అప్లికేషన్ ఫామ్, డిక్లరేషన్ మరియు అండర్ టేకింగ్ ఫామ్ మరియు వేలం యొక్క ఇతర వివరాలు https://www.bankeauctions.com వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. ఈ-వేలం సర్వీస్ ప్రొవైడర్ తరఫున సంప్రదించవలసిన వ్యక్తి : శ్రీ వినయ్ గాంధీ, ఫోన్ : +91-9700333933, e-mail: telangana@c1india.com; లిక్విడేటర్ తరఫున సంప్రదించవలసిన వ్యక్తి : 1.శ్రీ చిన్నం పూర్ణచంద్రరావు, +91 80086 66767, 2. శ్రీ మల్లారి వేంకటేశ్వర్లు, +91 9820157462, Email : cirp.vtsl@gmail.com
సం/- శ్రీ చిన్నం పూర్ణచంద్రరావు, లిక్విడేటర్, విక్టరీ ట్రాన్స్‌ఫార్మర్స్ & స్విచ్‌గేర్స్ లిమిటెడ్
హైదరాబాద్, 02-02- 2020
Reg.No. IBBI/IPA-003/IP-N000119/2017-18/11298

నమస్తే తెలంగాణ
కరీంనగర్
ఆదివారం 2 ఫిబ్రవరి 2020
WWW.NTNEWS.COM

# దేశానికి కేసీఆర్ నమూనా

కట్టా మీఠా



కట్టా శేఖర్‌రెడ్డి

పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే, బడ్జెట్ బీజేపీ ప్రభుత్వ మౌలిక స్వభావాన్ని మరింత స్పష్టంగా బయటపెట్టాయి. బీజేపీ ప్రభుత్వం అన్ని ముసుగులు తొలిగించుకోవడానికి సిద్ధపడిందని ఆర్థిక సర్వే చేసిన సూచనలు, బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించిన విషయాలు తెలియజేస్తున్నాయి. దేశానికి ప్రో-బిజినెస్ ఆర్థిక విధానాలు కావాలని బీజేపీ ప్రభుత్వం అధికారికంగా ఉద్ఘాటించింది. 'ప్రో-బిజినెస్' అంటే 'వ్యాపార అనుకూల, పారిశ్రామిక అనుకూల' విధానాలు కావాలని సర్వే ప్రవచించింది. ఇప్పటిదాకా ఆచరిస్తున్నది వ్యాపార అనుకూల విధానాలు కావా, ఇందులో కొత్త ఏముందని ఎవరైనా అడుగవచ్చు. వ్యాపార అనుకూల విధానాలనే మరింత పచ్చిగా, కచ్చితంగా అమల్లోకి తీసుకువచ్చే విధాన ప్రకటనగా దీన్ని చూడాలి. ఇప్పటిదాకా ప్రజారంజకత్వం అనే ఒక పల్చని ముసుగు ఉండేది. ఇప్పుడు ఆ ముసుగులు కూడా తప్పించాలన్నది సర్వే సిఫారసు. ప్రజావ్యతిరేక విధానాలను సర్వే దాచుకోలేదు. ప్రజలకిచ్చే ఆహార సబ్సిడీలు తగ్గించాలి. రేషన్ ధరలను సమీక్షించాలి. రుణాల మాఫీ చేయకూడదు. ఉచితంగా ఏదీ ఇవ్వకూడదు. ఉద్యోగులు, కార్మికుల హక్కులకు గ్యారెంటీలు ఉండకూడదు. సంపద సృష్టిపై దృష్టిని కేంద్రీకరించాలి. వ్యాపార విస్తరణకు దోహదం చేయాలి. ఈ విధానాలన్నీ చాలాకాలంగా ఆచరణలో ఉన్నాయి. సర్వే సూచనలకు కొనసాగింపుగానే సంపద సృష్టించేవారిని గౌరవిస్తామని బడ్జెట్ ప్రసంగంలో ఆర్థికమంత్రి వెల్లడించారు.

సంపద సృష్టించేవారంటే బీజేపీ దృష్టిలో ప్రోబిజినెస్ వర్గాలని వేరే చెప్పనవస రం లేదు. ప్రో బిజినెస్ విధానాలను ఇప్పుడు మరింత వేగంగా, విస్తృతంగా, నిక్కచ్చిగా అమలుచేయడానికి బీజేపీ సన్నద్ధమవుతున్నది. బీజేపీ ప్రభుత్వం గత కొనేం డ్లలో అమలుచేసిన సంక్షేమ పథకాలు ఏవైనా ఉన్నాయా అంటే అవి రాజకీయ అవసరాల కోసం తెచ్చినవే. చాలా విధానాలు రాజకీయ ప్రత్యర్థుల నుంచి స్వీకరించినవే. బీజేపీ ఇష్టపడి చేసిన ప్రజారంజక నిర్ణయం ఒక్కటి కూడా లేదు. రైతు బంధు, రైతు బీమా ఏవైనా తెలంగాణ ప్రభుత్వం నుంచి స్వీకరించిన విధానాలే. కొన్ని రాష్ట్రాల్లో రుణమాఫీ చేయడానికి కూడా ప్రేరణ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలే. ఎవరైనా అర్థం చేసుకోవలసింది ఒక్కటే, ప్రో బిజినెస్, ప్రో పీపుల్ అనేవి ఒకే ఒరలో ఇమిడే నినాదాలు కాదు. అవి పరస్పర విరుద్ధమైనవి. సమాజం దీర్ఘకాలిక సంక్షేమం ఈ రెండు విధానాల్లో ఏది అనుసరిస్తామన్న దానిపైనే ఆధారపడి ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా సంపద కేంద్రీకరణ జరుగుతున్నదని, పేదలకు పెద్దలకు మధ్య పూడ్చలేని భయంకరమైన అంతరం పెరుగుతున్నదని ఇటీవలి అం తర్జాతీయ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ప్రో బిజినెస్ అన్నది సంపద కేంద్రీకరణకు మూలం. ప్రో పీపుల్ అన్నది సంపద వికేంద్రీకరణకు మూలం. సంపద కేంద్రీకరణకు నమూనా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం. సంపద వికేంద్రీకరణకు నమూ నా కేసీఆర్ విధానాలు.

దేశంలో సృష్టించపబడుతున్న సంపదలో కేవలం ఐదు శాతం మాత్రమే తొంభై శాతంగా ఉన్న ప్రజలకు దక్కుతున్నది. అత్యధిక శాతం సంపద తిరిగి సంపన్నవర్గాల చేతుల్లోకి వెళుతున్నది. ఈ అంతరాన్ని మరింత పెంచేందుకు బీజేపీ ప్రభుత్వం పూనుకుంటున్నది. ప్రో క్రోనీ విధానాల స్థానంలో ప్రో బిజినెస్ తీసుకొస్తామని సర్వేలో చెప్పడం బీజేపీ ప్రభుత్వ వంచనశిల్పానికి ప్రతీక. ఐదున్నరేండ్లుగా అధికారంలో ఉన్నవారు ఇప్పుడు అకస్మాత్తుగా ప్రో క్రోనీ-తొత్తు పారిశ్రామికులను కాకుండా నిజమైన పారిశ్రామికులను ప్రోత్సహిస్తామని చెబితే ఎవరు నమ్ముతారు? బీజేపీ ప్రభుత్వం ఎవరికి మేలు చేస్తున్నదో ఎవరిని ప్రత్యేకంగా చూస్తున్నదో అందరికీ అర్థమవుతూనే ఉన్నది. బీజేపీ ప్రభుత్వం కిరణా వ్యాపారుల కోసం ఒక పింఛను పథకాన్ని తెచ్చింది. మూడు కోట్ల మందికిపైగా చిన్న వ్యాపారులకు నెలకు మూడువేల పింఛను ఇచ్చే ఈ పథకం ముమ్మాటికీ మంచిదే. బహుళజాతి సంస్థలు చిల్లర వ్యాపారంలోకి వచ్చి, చిన్న వ్యాపారులను వీధిపాలు చేస్తున్నవేళ ఇటువంటి పథకం అవసరమే. కానీ ఇటువంటి పింఛను పథకాన్ని ఆరుగాలం కష్టపడే రైతుల కోసం ఎందుకు ప్రవేశపెట్టలేదు? భూమి లేకుండా కేవలం రెక్కల కష్టాన్ని నమ్ముకునే రైతు కూలీలకు ఎందుకు తీసుకురాలేదు? కార్మికులు, యాజమాన్యాల కంట్రిబ్యూషన్‌తో నడిచే పీఎఫ్ నుంచి రిటైరైన కార్మికులకు ఇచ్చే కనీస పింఛన్ను ఐదువేలకు పెంచాలన్న కోట్లాదిమంది కార్మికుల కోరికను ఎందుకు మన్నించలేదు? ఈ అసంఖ్యాక ప్రజానీకాన్ని వదిలేసి ఒకవర్గాన్ని మాత్రమే బీజేపీ ప్రభుత్వం ఎందుకు ఎంచుకున్నది?

ఎందుకంటే బీజేపీ తన ఓటు బ్యాంకు అక్కడే ఉన్నదని భావించింది కాబట్టి. కేంద్రంలో రైతుబంధు రావడానికి ప్రేరణ తెలంగాణ రైతుబంధు పథకమేనని వారే అంగీకరించారు. తాజా ఆర్థికసర్వేలో రైతుబంధు గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు కూడా. పారిశ్రామిక వర్గాలకు వందల వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు సమకూర్చి, అవి దెబ్బతింటే ఆ రుణాలను మాఫీ చేసి బ్యాంకుల నష్టాల్లో జమరాసే అధికార యంత్రాంగం రైతులకు పెట్టుబడి సమకూర్చడానికి ఎందుకు తటపటాయిస్తున్నాయి? దేశంలో అత్యధిక ప్రజానీకం ఇంకా వ్యవసాయం మీదనే ఆధారపడి ఉన్నది. రైతులకు నీరు కరెంటు పెట్టుబడి సమకూర్చితే అద్భుతాలు సృష్టిస్తారు. తెలంగాణ అనుభవం ఇందుకు ప్రబల నిదర్శనం. ఆహార ఉత్పత్తిని ఒక పరిశ్రమగా ఎందుకు పరిగణించరు? ఆహార ఉత్పత్తిలో ప్రపంచంలో రెండవ స్థానంలో ఉన్నా ఎగుమతుల్లో మనం బాగా దిగువ శ్రేణిలో ఉన్నాం. ఎందుకంటే మన దేశ జనాభా వినియోగానికే మన ఆహార ఉత్పత్తులు ఎక్కువగా ఖర్చవుతున్నాయి. ఆహార ఉత్పత్తిని, ఎగుమతులను రెట్టింపు చేయడానికి బ్రహ్మాండమైన అవకాశాలున్నాయి. తెలంగాణలో మాదిరిగా దేశవ్యాప్తంగా రైతులకు సాగునీరు, కరెంటు, పెట్టుబడి సమకూర్చితే దేశం ఆహార ఉత్పత్తిలో విప్లవం సృష్టిస్తుంది. బీజేపీ తన సహజ స్వభావరీత్యా ఈ రంగాలను నిర్లక్ష్యం చేస్తున్నది. ప్రజలకు సబ్సిడీలు ఎందుకు అని ఆలోచించే ప్రభుత్వాలు సామాజిక సంక్షోభాలకు కారణమవుతాయి. బీజేపీ తను ఎంచుకున్న ఆర్థిక నమూనాను మార్చుకోకపోతే అదింకా ఇంకా ప్రజలకు దూరం కాకతప్పదు.

బీజేపీని ఎదిరించడానికి పాత రాజకీయ ఆర్థిక నమూనాలేవీ పనికిరావని ఇప్పుడున్న రాజకీయపక్షాలన్నీ తెలుసుకోవాలి. తన ఆర్థిక నమూనా నుంచి, ఆర్థిక వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి అత్యంత శక్తివంతమైన, ఉన్మాదపూరితమైన భావోద్వేగ రాజకీయాలను బీజేపీ చేస్తున్నది. ఎయిర్ ఇండియాతో సహా ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్ముతూ అది కూడా దేశభక్తిలో భాగమే అని చెప్పగల నేర్పును బీజేపీ ప్రదర్శిస్తున్నది. ఈ ఉద్వేగాల మబ్బులను తుత్తునియలు చేయగల అత్యుత్తమ అభివృద్ధి నమూనాను ప్రతిపాదించగలిగితే తప్ప బీజేపీని ఎదిరించడం సాధ్యం కాదు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం అమలుచేస్తున్న ఆర్థిక నమూనా దేశంలో రాజకీయ ఏకీకరణకు ఒక కొత్త నమూనాగా ఉపయోగపడుతుంది. కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు సంపద సృష్టికి, సంపద వికేంద్రీకరణకు దోహదం చేస్తున్నాయి. రాష్ట్ర నికర ఆదాయంలో అత్యధిక శాతం నీటిపారుదల అభివృద్ధికి, నిరంతర విద్యుత్ సరఫరాకు, రైతులకు పెట్టుబడి సమకూర్చడానికి ఖర్చుచేస్తున్న రాష్ట్రం దేశంలో మరొకటి లేదు.

బీజేపీని ఎదిరించడానికి పాత రాజకీయ ఆర్థిక నమూనాలేవీ పనికిరావని ఇప్పుడున్న రాజకీయపక్షాలన్నీ తెలుసుకోవాలి. తన ఆర్థిక నమూనా నుంచి, ఆర్థిక వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి అత్యంత శక్తివంతమైన, ఉన్మాదపూరితమైన భావోద్వేగ రాజకీయాలను బీజేపీ చేస్తున్నది. ఎయిర్ ఇండియాతో సహా ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్ముతూ అది కూడా దేశభక్తిలో భాగమే అని చెప్పగల నేర్పును బీజేపీ ప్రదర్శిస్తున్నది. ఈ ఉద్వేగాల మబ్బులను తుత్తునియలు చేయగల అత్యుత్తమ అభివృద్ధి నమూనాను ప్రతిపాదించగలిగితే తప్ప బీజేపీని ఎదిరించడం సాధ్యం కాదు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం అమలుచేస్తున్న ఆర్థిక నమూనా దేశంలో రాజకీయ ఏకీకరణకు ఒక కొత్త నమూనాగా ఉపయోగపడుతుంది. కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు సంపద సృష్టికి, సంపద వికేంద్రీకరణకు దోహదం చేస్తున్నాయి. రాష్ట్ర నికర ఆదాయంలో అత్యధిక శాతం నీటి పారుదల అభివృద్ధికి, నిరంతర విద్యుత్ సరఫరాకు, రైతులకు పెట్టుబడి సమకూర్చడానికి ఖర్చుచేస్తున్న రాష్ట్రం దేశంలో మరొకటి లేదు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే ఒక గొప్ప యజ్ఞం రాష్ట్రంలో నడుస్తున్నది. కాళేశ్వరం నీరు గత మూడు మాసాలుగా నిరాటంకంగా కాలువల్లో ప్రవహిస్తున్న ది. కొన్ని చెరువులు, రిజర్వాయర్లు మూడున్నర మాసాలుగా అలుగు పోస్తున్నాయి. సాగు నీరు, తాగు నీరు విషయంలో తెలంగాణ ఒక సంతృప్తస్థితిని అందుకోవడానికి సిద్ధమవుతున్నది. కరెంటు కొరత లేదు. పెట్టుబడులు అందుతున్నాయి. తెలంగాణ సమాజం స్వావలంబన సాధించడానికి ఇవన్నీ ఉపయోగపడుతున్నాయి. ఇదే నమూనా దేశవ్యాప్తం కావాలి. దేశంలో నదుల్లో నీరు ఉన్నది. కరెంటు ఉత్పత్తికి మెండైన అవకాశాలున్నాయి. ప్రగతిశీల విధానాలతో యుద్ధప్రాతిపదికన ఈ నమూనాను అమల్లో పెట్టాలి. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్నన్ని సంక్షేమ పథకాలు దేశంలో మరే రాష్ట్రమూ అమలుచేయడం లేదంటే ఆశ్చర్యపడవలసిన పనిలేదు. ఆసరా పింఛన్లు, కల్యాణ లక్ష్మి-షాదీముబారక్, అట్టడుగువర్గాలకు అందిస్తున్న ప్రోత్సాహక పథకాలు వేల కోట్ల రూపాయాలను తిరిగి తెలంగాణ ప్రజానీకానికి చేరవేస్తున్నాయి. రాష్ట్ర ఆదాయంలో సంక్షేమం వాటా 25 శాతం. ఇదే నమూనా దేశవ్యాప్తం కావాల్సిన అవసరం ఉన్నది. అలా జరుగాలంటే ఒక బలమైన రాజకీ యశక్తి ఆవిర్భవించాలి. ప్రత్యామ్నాయ ఆర్థిక నమూనా కోసం ఆలోచించే వివిధ జాతీయ, ప్రాంతీయ రాజకీయశక్తులు ఒక్కటి కావాలి. అటువంటి రాజకీయ ఏకీకరణకు చొరవతీసుకోవడానికి కేసీఆర్ ముందుకురావడం శుభపరిణామం.

kattashekar@gmail.com

# బడ్జెట్‌పై భిన్న స్పందనలు

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దేశంలోని అన్నివర్గాల సంక్షేమంపై ఈ బడ్జెట్‌లో దృష్టిసారించామని అధికార పార్టీ చెబుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంక్షోభాన్ని గట్టెక్కించే చర్యలేవీ లేకుండా ఆర్థిక వ్యవస్థ ఎట్లా బలోపేతమవుతుందంటూ ప్రతిపక్షాలు పెదవి విరుస్తున్నాయి.



16 పాయింట్ల వ్యవసాయరంగం ఎజెండా నిస్సారంగా ఉన్నది. పంటల సాగులో వైవిధ్యాన్ని పెంపొందించే పథకాలు, ప్రోత్సాహకాలు ప్రకటించలేదు. వ్యవసాయరంగం సమస్యలను పరిష్కరించడంలో ఈ బడ్జెట్ విఫలమైంది.

**- అమరిందర్ సింగ్, పంజాబ్ ముఖ్యమంత్రి**



కేంద్ర బడ్జెట్‌లో దక్షిణాది రాష్ట్రం కేరళ చట్టబద్ధ అవసరాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ఆర్థికవ్యవస్థ బలోపేతానికి, సామాజిక భద్రత పెంపుదలకు ఈ బడ్జెట్ ఉపయోగపడదు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగాలను పెంచే బడ్జెట్ ఇది.

**- పినరయి విజయన్, కేరళ సీఎం**



కేంద్ర బడ్జెట్‌లో మహారాష్ట్రకు తీవ్ర అన్యాయం చేశారు. కేటాయింపుల్లో సవతితల్లి ప్రేమ ప్రదర్శించారు. రైతుల ఆత్మహత్యలను నివారించేందుకు ఎలాంటి కేటాయింపులు జరుపలేదు.

**- ఉద్ధవ్ ఠాక్రే, మహారాష్ట్ర ముఖ్యమంత్రి**



ఈ బడ్జెట్ హర్యానా పర్యాటకరంగం అభివృద్ధికి తోడ్పడుతుంది. రాష్ట్రంలోని రాఖీఘరిని ఐకానిక్ స్థలంగా అభివృద్ధి చేస్తామని ప్రకటించిన ఆర్థికమంత్రికి కృతజ్ఞతలు. దీంతో ఇది అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందుతుంది. .

**- మనోహర్‌లాల్ ఖట్టర్, హర్యానా ముఖ్యమంత్రి**



2020 బడ్జెట్ దేశాభివృద్ధిని వేగిరం చేస్తుంది. పాలనా సంస్కరణలతో సమగ్ర సమతూక అభివృద్ధితో సంపద సృష్టి పెరుగుతుంది. మౌలిక వనరుల కల్పన, ఉత్పాదకతను పెంచటంతో ఉద్యోగావకాశాలు పెరుగుతాయి.

**- రవిశంకర్ ప్రసాద్ , కేంద్రమంత్రి**



గ్రామీణ పేదల జీవనోపాధికి ఉపకరించే పథకాల్లో నిధులకు కోతపెట్టి, కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చేందుకు వారికి పన్నులు తగ్గించటం క్రూరం. అవసరాలకు అనుగుణంగా మరిన్ని నిధులు పెంచి గ్రామీణ ఉపాధికి పెద్దపీట వేయాలి. దేశవ్యాప్తంగా అందరికీ సమాన దినకూలీని పెంచాలి.

**- ఆనంద్ శర్మ, కాంగ్రెస్ సీనియర్ నేత**



ప్రధాని నరేంద్ర మోదీ అన్నివర్గాల అభివృద్ధికి పాటుపడుతున్నారు. బడ్జెట్ మోదీ భవిష్యత్ దర్శనానికి ప్రతీక. నవభారతానికి మార్గం.

**- జేపీ నడ్డా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు**



సమాజం స్వేచ్ఛాయుతంగా లేనప్పుడు ఫ్రీ ఎకానమీ, ఫ్రీ మార్కెట్ అసాధ్యం. సామాజిక అణచివేతలు, ప్రభుత్వ పోలీస్ అణచివేతలు, విమర్శలను సహించలేనితనం ఉన్నప్పుడు భావస్వేచ్ఛనే ఉండదు, అభివృద్ధి, వృద్ధి మాటెక్కడిది.

**- సాగరికా ఘోష్, సీనియర్ జర్నలిస్టు**



దేశ యువత ఉద్యోగ కల్పనకు, ఉద్యోగ అవకాశాలు పెంచేందుకు ప్రణాళికలు ఏమైనా ఉంటాయేమోనని ఎదురుచూస్తున్నది. కానీ 2020 కేంద్ర బడ్జెట్ ఉద్యోగాల విషయాన్ని పూర్తిగా మర్చిపోయింది. అభివృద్ధి లేకుండా, ఉద్యోగాలు కల్పించకుండా ఆర్థికవ్యవస్థ ఎలా పుంజుకుంటుంది?

**అశోక్ గెహ్లాట్ , రాజస్థాన్ ముఖ్యమంత్రి**



చరిత్రాత్మక బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు. మహిళలు, మధ్యతరగతి, రైతులు పేద ప్రజల సంక్షేమంపై బడ్జెట్ దృష్టిపెట్టింది. సమాజంలోని ప్రతి వర్గానికీ ఈ బడ్జెట్ సానుకూలం. సబ్ కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్ అనే నినాదానికి అనుగుణంగా బడ్జెట్ రూపొందించారు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచడం, ఆదాయాల్లో వృద్ధి సాధించడం, ఆర్థికాభివృద్ధిపై దృష్టి సారించారు. దేశ ఆర్థికవ్యవస్థ బలోపేతానికి ఈ బడ్జెట్ కొత్త దారి చూపిస్తుంది.

**- ధర్మేంద్రప్రధాన్, కేంద్రమంత్రి**



రైతుల ఆదాయాన్ని రెండింతలు చేయటానికి చేయాల్సిన పనులు చాలా ఉన్నాయి. అవసరాలకు అనుగుణంగా వ్యవసాయరంగంలోకి పెట్టుబడులను ఆకర్షించాలి.

**- రాజీవ్‌కుమార్, నీతి ఆయోగ్ వైస్ చైర్మన్**

# లౌకికశక్తులు ఏకం కావాలె

జాతీయం



మాధవరం నాగేందర్

సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎన్.వి.రమణ భారత ప్రభుత్వం కశ్మీర్‌లో అమలు చేస్తున్న నిర్బంధకాండను ప్రశ్నిస్తూ చార్లెస్ డికెన్స్ రాసిన 'ఎ టేల్ ఆఫ్ టు సిటీస్' గ్రంథాన్ని ఉటంకిస్తూ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు. న్యాయమూర్తి సూచనలను సలహాలను గౌరవించే మర్యాద మోదీ ప్రభుత్వానికి లేదన్నాడు. ఆ గ్రంథంలో పేర్కొన్నట్లు 17వ శతాబ్దంలో ఫ్రాన్స్ దేశంలో మతవాదుల ఆధిపత్యాన్ని ప్రస్తుత భారత దేశ పరిస్థితి గుర్తుకుతెస్తున్నది. 1775లో క్రైస్తవ మత ప్రచారకులు అడవిగుండా వర్షంలో పోతున్నప్పుడు 60 అడుగుల దూరంలో ఉన్న ఒక యువకుడు నేలంతా బురదగా ఉన్న కారణంగా మోకాళ్ళపై వంగి వారికి గౌరవంగా నమస్కరించలేదు. అందుకు కోపగించిన మత ప్రచారకులు అతని రెండు చేతులను నరికి, నాలుకను చీల్చి సజీవదహనం చేశారు. క్రైస్తవ మత ప్రచారకుల ప్రభావం నుంచి బయటపడి లౌకిక ప్రజాస్వామ్యదేశంగా పరిణామం చెందడానికి ఫ్రాన్స్ సుదీర్ఘ ప్రయాణం చేసింది. మధ్యయుగాల మతవాద ఆధిపత్యంలోకి పోయే అవకాశం లేని వ్యవస్థలు, పరిస్థితులు ఫ్రాన్స్‌లో నెలకొన్నాయి. ఇందుకు విరుద్ధంగా భౌగోళికంగా కీలక ప్రాంతంలో ఉన్న ఆఫ్ఘనిస్థాన్ శాంతికాముక దేశం నుంచి ఉగ్రవాదదేశంగా పరిణామం చెందింది. క్రీస్తుపూర్వం రెండవ శతాబ్దంలో ప్రపంచంలోని బౌద్ధమత బోధకులు, శాస్త్రవేత్తలు వివిధ శాస్త్రాలు చర్చించుకునే విజ్ఞానకేంద్రంగా ఆఫ్ఘనిస్థాన్ ఉండేది. అమెరికా జోక్యంతో తాలిబాన్ పరిపాలనలోకి వెళ్లి శ్మశాన వాటికగా మారింది. ఫ్రాన్స్ మతవాదుల ప్రాబల్యం నుంచి బయటపడి అద్భుతమైన ప్రగతి సాధిస్తే, మతవాదుల కౌగిలిలోకి వెళ్ళిన ఆఫ్ఘనిస్థాన్ పేదరికంలోకి నెట్టివేయబడి అంతర్యుద్ధంలో చిక్కుకున్నది. ఈ రెండు దేశాలు ప్రపంచానికి విరుద్ధమైన అనుభవాలను ఇచ్చాయి. నాగరిక ప్రభుత్వాలు ఫ్రాన్స్ దారిలో అనాగరిక ప్రభుత్వాలు ఆఫ్ఘనిస్థాన్ దారిలో వెళ్తాయి. అద్వాని, మన్మోహన్‌సింగ్, ఐ.కె.గుజ్రాల్ పాకిస్థాన్ నుంచి వచ్చినప్పుడు పౌరసత్వం ఇచ్చిన చట్టాల్లో లోపం ఉంటే సవరించుకోవచ్చు. పౌరసత్వ కాలపరిమితిని పన్నెండ్ల నుంచి ఐదేండ్లకు తగ్గించడం వల్ల ఎవరికీ అభ్యంతరం ఉండదు. పొరుగు దేశాలలో మైనారిటీ ప్రజలు హింసకు గురవుతున్నారని భారత ప్రభుత్వం భావిస్తే మత ప్రస్తావన లేని ప్రస్తుత చట్టం ద్వారా కూడా ఇతర దేశాల్లో వలె మైనారిటీ ప్రజలను ఆదుకోవచ్చు. ప్రత్యేకంగా హిందూ, సిక్కు, క్రైస్తవ, జైన మతాలని పేర్కొనవలసిన అవసరం లేదు. పౌరసత్వం ఇచ్చే న్యాయస్థానాలు కూడా సరైన మత వివక్షను నిరూపించే పత్రాల ఆధారంగానే పౌరసత్వం ఇస్తాయి. ప్రత్యేకంగా ఒక మతాన్ని వేరుచేసి చూపించే ప్రయత్నం రాజకీయ ప్రయోజనాల కోసం మతాల మధ్య ఘర్షణ సృష్టించే ఎత్తుగడగా కనిపిస్తున్నది. నిబద్ధతగా కాందిశీకులకు ప్రయోజనం కలిగించాలని ఉంటే విద్య, ఉద్యోగ, గృహవసతి అవకాశాలను కల్పించి త్వరితగతిన పౌరసత్వం ఇచ్చే ఏర్పాటు చేయవచ్చు. కానీ వారి అసౌకర్యాలను ఉపయోగించుకునే క్షుద్ర రాజకీయమే అభ్యంతరకరం.

పౌరసత్వ చట్టం వల్ల భారతీయ ముస్లింలకు ఎలాంటి హాని కలుగదు కాబట్టి ఆందోళన చెందవలసిన అవసరం లేదని మోదీ ప్రభుత్వం ప్రచారం చేస్తున్నది. అంకెలను విభజించినట్లుగా సమాజాన్ని విభజించ వీలుకాదనే సత్యాన్ని ఇంకా మోదీ, షాలు గ్రహించినట్టుగా లేదు. ముస్లిమేతరులు ప్రయోజనం పొందుతున్నారు కాబట్టి మతాల వారీగా అందరి మద్దతు లభిస్తుందని ఆశించిన ప్రభుత్వానికి ప్రజల నిరసనలను చూసిన తర్వాత దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. క్రైస్తవులు సిక్కులు మద్దతు ఇస్తారని ఆశించిన ప్రభుత్వానికి నిరాశే ఎదురైంది. పంజాబ్ అసెంబ్లీ ఈ చట్టానికి వ్యతిరేకంగా తీర్మానం చేసింది. ఒక మతస్తులను హింసకు గురిచేయడం ఆ దేశ అంతర్గత వ్యవహారం కాదు, తప్పనిసరిగా అంతర్జాతీయ సమాజం ప్రతిస్పందిస్తుంది. పౌరసత్వ చట్టం వచ్చిన తర్వాత భారతీయులు విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అమెరికాలోని భారతీయులు లాటిన్ అమెరికా లేదా యూరప్ వెళ్లినప్పుడు ఆ దేశ ప్రజలు ట్రంప్ లాంటి వ్యక్తిని మీరు ఎలా అధ్యక్షునిగా ఎన్నుకున్నారని ప్రశ్నిం చేవారు. ఈ చట్టం పుణ్యమాని మోదీ ట్రంప్ గురించి ప్రశ్నిస్తున్నారు. ఇంకొందరు హిట్లర్ ఉపయోగించిన స్వస్తిక్ గుర్తుకు భారతీయ మూలాల గురించి ప్రశ్నిస్తున్నారు. మోదీ పెట్టిన చిచ్చు ప్రవాస భారతీయులకు ఇబ్బందిగా మారింది.

ప్రజలు మతపరమైన ఆంక్షలను ప్రభుత్వం నుంచి ఎదుర్కొన్నప్పుడు ప్రజాస్వామ్య దేశాలు ఆశ్రయం ఇస్తాయి. ఉగాండాలో ఈదీ అమీన్ నుంచి హింస ఎదుర్కొన్నప్పుడు క్రైస్తవ దేశాలైన అమెరికా, యూరప్ దేశాలు భారతీయులను మతాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ఆశ్రయం ఇచ్చాయి. సిరియాలో సంక్షోభం వచ్చినప్పుడు 16 లక్షల ముస్లిం మతస్తులకు జర్మనీ ఆశ్రయం ఇచ్చింది. భారతదేశ క్రైస్తవులే గాక క్రైస్తవ దేశాలు కూడా భారతదేశ చట్టం పట్ల తీవ్ర అభ్యంతరం తెలుపుతున్నాయి. 453 బిలియన్ డాలర్ల నిధి కలిగిన లెగ్ మేసన్ కంపెనీ భారత దేశం పెట్టుబడికి సరైన ప్రదేశం కాదని పెట్టుబడిని చైనా మలేషియా దేశాలకు తరలిస్తున్నది. ప్రముఖ దాత, ఒబామాను అధ్యక్షునిగా చేయడంలో ప్రధాన పాత్ర వహించిన జార్జ్ సోర్స్ మోదీ ప్రభుత్వం భారతదేశాన్ని మతమౌఢ్యం వైపు తీసుకెళ్తుందని విమర్శించాడు. పెద్ద కంపెనీలకు వివిధ దేశాల ఆర్థిక సామాజిక పరిస్థితులను అధ్యయనం చేసే సంస్థలుంటాయి. ఆ సంస్థలు ఇటీవల మోదీ ప్రభుత్వం తీసుకున్న చర్యలన్నీ భారతదేశాన్ని అస్థిరతకు గురిచేసే అవకాశాలున్నాయనే అభిప్రాయానికి వస్తున్నాయి. డెమొక్రాటిక్ పార్టీ అగ్రనాయకత్వం అంతర్గత సమావేశాల్లో ట్రంప్‌ను విమర్శించిన ప్రతిసారి మోదీ పేరు ప్రస్తావిస్తున్నారు. ఈ ఆరేండ్లలో దేశానికి జరిగిన ఏకైక మేలు ఏమిటంటే మోదీపై ఉన్న అంతర్జాతీయ ప్రయాణ ఆంక్షలను సడలించడం మాత్రమే.

ఒక వ్యక్తి ప్రేరణతో గాడ్సే ద్వేషం పెంచుకొని గాంధీని చంపాడు. ఇప్పుడు లక్షలాది గాడ్సేలు తయారయ్యారు. స్కూల్లో చదువుకోవలసిన గోపాల్ అనే 17 ఏండ్ల విద్యార్థి తుపాకి పట్టుకొని ఢిల్లీలో ప్రదర్శనకారులపై కాల్పులు జరిపాడు. హిందూ మతం ప్రమాదం లో పడింది అనే భయాన్ని దేశవ్యాప్తంగా కలిగించి అమాయక యువకులను హింసకు ప్రేరేపిస్తున్నారు. గో రక్షకదళాలు మతం పేరిట సాటి మనుషులను చంపుతుంటే విలేఖరులు వార్తలు రాయడానికి, పోలీసులు కేసులు పెట్టడానికి భయపడుతున్నారు.

మోదీ ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం భారతదేశాన్ని ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ దేశాల దారిలో మతవాదం వ్యాప్తి చేయడానికి ప్రయత్నిస్తున్నది. ఉర్దూ కవి మగ్దూం మొయినొద్దీన్ రజాకార్ల చర్యలను నిరసిస్తూ 'తలల్లోన మతమౌఢ్యపు దాస్యం నర్తించెనే' అని ఆవేదన చెందాడు. ప్రభుత్వ చర్యలు హిందూ రజాకార్లను తయారుచేస్తున్నాయి. ఒక వ్యక్తి ప్రేరణతో గాడ్సే ద్వేషం పెంచుకొని గాంధీని చంపాడు. ఇప్పుడు లక్షలాది గాడ్సేలు తయారయ్యారు. స్కూల్లో చదువుకోవలసిన గోపాల్ అనే 17 ఏండ్ల విద్యార్థి తుపాకి పట్టుకొని ఢిల్లీలో ప్రదర్శనకారులపై కాల్పులు జరిపాడు. హిందూమతం ప్రమాదంలో పడింది అనే భయాన్ని దేశవ్యాప్తంగా కలిగించి అమాయక యువకులను హింసకు ప్రేరేపిస్తున్నారు. గో రక్షకదళాలు మతం పేరిట సాటి మనుషులను చంపుతుంటే విలేకరులు వార్తలు రాయడానికి, పోలీసులు కేసులు పెట్టడానికి భయపడుతున్నారు. దేశం ముందున్న ప్రధాన సమస్య ఏమిటంటే మధ్యయుగాల నాటి మతవాద వ్యవస్థ కావాలా లేక ఆధునిక ప్రజాస్వామ్య లౌకిక వ్యవస్థ కావాలా? ప్రతి ఎన్నికల్లోనూ బీజేపీని ఓడించడంలో విజయం సాధిస్తున్న కేసీఆర్ భారతదేశ సమైక్యతకు, సహనశీలతకు, లౌకిక సంస్కృతి పరిరక్షణకు తీసుకుంటున్న చొరవ అభినందనీయం. దేశవ్యాప్తంగా అసంఘటితమైన లౌకికశక్తులు ఒక వేదికపైకి రావలసిన ఆవశ్యకత ఉన్నది. దేశాన్ని మత ప్రాతిపదికన ముక్కలు చేసి అయినా అధికారం చెలాయించాలని ప్రయత్నించే వారిని నిలువరించాలి.

**(వ్యాసకర్త: సీనియర్ రాజకీయ విశ్లేషకులు, వాషింగ్టన్ డీసీ)**

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481,
Published at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481, Telangana State. Editor: **Katta Shekar Reddy.** Ph: +91 878 2283899, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/38229.

epaper.ntnews.com

# బడ్జెట్ రంగం

## వాణిజ్య

## 15 శాతానికి పెంపు




కార్పొరేట్ బాండ్లపై విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల(ఎఫ్‌పీఐ) పరిమితిని పెంచేయోచనలో కేంద్రం ఉన్నది. ప్రస్తుతం ఈ బాండ్లపై 9 శాతం పరిమితి ఉండగా, దీనిని 15 శాతానికి పెంచాలనుకుంటున్నట్లు నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వ సెక్యూరిటీల్లో విదేశీ పెట్టుబడులను ఆకట్టుకోవాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నది.

## 37,000 కోట్లు

ప్రభుత్వరంగ టెలికం సంస్థలైన బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్‌లలోకి రూ.37,640 కోట్ల నిధులను కేటాయించనున్నట్లు కేంద్రం ప్రభుత్వం ప్రకటించింది. ఈ నిధులను 4జీ స్పెక్ట్రం, స్వచ్ఛంద పదవీ విరమణ పథకం అమలు చేయడంలో భాగంగా ఈ నిధులను కేటాయిస్తున్నట్లు తెలిపింది. వీటిలో 4జీ స్పెక్ట్రం కోసం బీఎస్ఎన్ఎల్‌కు రూ.14,115 కోట్లు కేటాయించనుండగా, ఎంటీఎన్ఎల్‌కు రూ.6,295 కోట్ల నిధులను వెచ్చించనున్నది.



## 284 బిలియన్ డాలర్లు

విదేశీ పెట్టుబడులు ఆకట్టుకోవడంలో భారత్ దూసుకుపోతున్నది. గడిచిన ఐదేండ్లకాలంలో భారత్‌లోకి 284 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులు వచ్చాయి. వచ్చే ఆర్థిక సంవత్సరానికిగాను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన సార్వత్రిక బడ్జెట్‌లో వెల్లడించారు.

## పన్ను బకాయిలు మార్చి 31 వరకు చెల్లించవచ్చు..

పన్ను బకాయిలు చెల్లించడానికి కేంద్ర ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించింది. మార్చి 31లోగా పన్ను బకాయిలు చెల్లించిన వారికి వడ్డీ, జరిమానాలను పూర్తిగా ఎత్తివేయనున్నట్లు ప్రకటించింది. బకాయిలకు సంబంధించి పేరుకుపోయిన 4.83 లక్షల ప్రత్యక్ష పన్ను వసూళ్లకు సంబంధించి వ్యాజ్యాలను పరిష్కరించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నది కేంద్రం. ఇందుకోసం 'వివాద్ సే విశ్వాస్' పేరుతో ప్రత్యేక పథకాన్ని ప్రకటించింది. ప్రస్తుతం ఆదాయం పనున అప్పిలెట్ ట్రిబ్యునల్(ఐటీఏటీ), హైకోర్టు, సుప్రీంకోర్టుల వద్ద 4.83 లక్షల పన్నులకు సంబంధించి కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. జూన్ 30 వరకు అమలులో ఉండనున్న ఈ పథకం కింద మార్చి 31లోగా చెల్లించిన వారికి వడ్డీ, జరిమానాలను ఎత్తివేసిన కేంద్రం..ఆ తర్వాత అదనంగా చెల్లింపులు జరుపాల్సి ఉంటుందని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. గత బడ్జెట్‌లో ప్రకటించిన సబ్కా విశ్వాస్ స్కీంతో 1.89 లక్షల పన్ను వ్యాజ్యాలను పరిష్కరించినట్లు, వీటిద్వారా రూ.39 వేల కోట్లు పన్ను వసూలైనట్లు చెప్పారు.

## 4,375 కోట్లు



కేంద్ర సమాచార, ప్రసార శాఖకు బడ్జెట్‌లో రూ.4,375 కోట్లు కేటాయించారు. గతేడాదితో పోలిస్తే ఇది రూ.310 కోట్లు అధికం. ప్రసారభారతికి కేటాయింపులు 2019-20 సవరించిన అంచనాల మాదిరిగానే రూ.2,889.36 కోట్లనే కొనసాగించారు. సమాచారం, పబ్లిసిటీకి రూ.967.29 కోట్లు కేటాయించారు. ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టీటీఐ)కి రూ.49.4 కోట్లు, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మాస్ కమ్యునికేషన్‌కు రూ.61.30 కోట్లు కేటాయించారు.

## ద్రవ్యలోటు 3.3% కాదు.. 3.8%

**జీడీపీలో** ద్రవ్యలోటు అంచనాలు మరోసారి పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2019-20) దేశ వృద్ధిరేటులో ద్రవ్యలోటును 3.3 శాతానికి కట్టడి చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే. అయితే ఆర్థిక మందగమన పరిస్థితులు, పన్ను వసూళ్ల క్షీణత మధ్య ఇది అసాధ్యంగా పరిణమించింది. ఈ క్రమంలోనే తాజా బడ్జెట్‌లో ఈ లక్ష్యాన్ని 3.8 శాతానికి సవరించారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. పడిపోయిన ప్రభుత్వ రాబడుల దృష్ట్యా ద్రవ్యలోటు కట్టడి లక్ష్యాలను 0.5 శాతం పెంచుతున్నట్లు స్పష్టం చేశారు. మరోవైపు వచ్చే ఆర్థిక సంవత్సరం (2020-21)లో ద్రవ్యలోటు కట్టడి లక్ష్యాన్ని 3.5 శాతంగా పేర్కొన్నారు.

## డివిడెండ్ డిస్ట్రిబ్యూషన్ ట్యాక్స్‌కు గుడ్‌బై

**ఆర్థిక** మందగమనం, మార్కెట్ స్తబ్ధత మధ్య కంపెనీల మొరను కేంద్రం ఆలకించింది. డివిడెండ్ డిస్ట్రిబ్యూషన్ ట్యాక్స్ (డీడీటీ)ను రద్దు చేస్తామని బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. ఈ మేరకు ప్రతిపాదనలు చేసిన మంత్రి.. ఈ నిర్ణయం వల్ల ఖజానాకు రూ.25 వేల కోట్ల వార్షిక ఆదాయం దూరం కానుందని తెలిపారు. ప్రస్తుతం తమ వాటాదారులకు చెల్లిస్తున్న డివిడెండ్‌పై 15 శాతం డీడీటీని కంపెనీలు చెల్లించాల్సి వస్తున్నది. దీనికి సర్‌చార్జీ, సెస్సు అదనం. లాభాలపై ఆయా సంస్థలు చెల్లిస్తున్న పన్నులు కాకుండా ఈ డీడీటీ, సర్‌చార్జీ, సెస్సు.. డివిడెండ్ల కోసం ప్రత్యేకంగా సర్కారుకు కంపెనీలు ఇవ్వాల్సి వస్తున్నది. అయితే డివిడెండ్ అందుకున్న భాగస్వాములపై వారికి వర్తించే శ్రేణిలో డీడీటీని వేస్తామన్నారు. స్టార్టప్‌ల కోసం పన్ను చెల్లింపులను సులభతరం చేస్తామని, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తామని స్పష్టం చేశారు.

## విత్ హోల్డింగ్ ట్యాక్స్ తగ్గింపు

**విదేశీ** ఇన్వెస్టర్లను ఆకర్షించేందుకు విత్ హోల్డింగ్ ట్యాక్స్‌ను ఒక శాతం తగ్గిస్తున్నట్టు ఆర్థికశాఖ మంత్రి ప్రకటించారు. అంతర్జాతీయ ఆర్థిక సేవా కేంద్రాల (ఐఎఫ్ఎస్‌సీ) వద్ద బాండ్ల లిస్టింగ్‌ను పెంచేందుకు ప్రస్తుతం ఐదు శాతంగా ఉన్న పన్నును నాలుగు శాతానికి తగ్గిస్తున్నట్టు చెప్పారు. మరోవైపు దేశ స్వేచ్ఛా వాణిజ్య విధానంపై (ఎఫ్‌టీపీ) సమీక్షిస్తామని నిర్మల పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలు వంటి ఉత్పత్తుల విషయంలో ఇతర దేశాలతో చేసుకున్న ఒప్పందాలను, అందులోని నిబంధనలను సడలిస్తామని నిర్మల పేర్కొన్నారు.

## వైమానికరంగానికి రూ.3,797 కోట్లు

**వైమానిక** రంగానికి 2020-21 బడ్జెట్‌లో రూ3,797 కోట్లు కేటాయించారు. ఇది గత ఏడాది బడ్జెట్‌తో పోల్చితే 2.62 శాతం అధికం. 2019-20 బడ్జెట్‌లో వైమానిక రంగానికి రూ.3,700 కోట్లు కేటాయించారు. రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి ప్రయాణించేందుకు రెండు 'బీ777' విమానాలను కొనుగోలు చేసేందుకు రూ.810 కోట్లు కేటాయించారు. గత ఏడాదితో (రూ.272 కోట్లు) పోల్చితే ఇది దాదాపు మూడు రెట్లు ఎక్కువ. ప్రస్తుతం వీరు ఎయిర్ ఇండియాకు చెందిన బీ747 విమానాలను వినియోగిస్తున్నారు. వీటినే 'ఎయిర్ ఇండియా వన్'గా పిలుస్తున్నారు. దీంతోపాటు ఉడాన్ కింద ద్వితీయ శ్రేణి నగరాలకు వైమానిక సేవలను అందించేందుకు బడ్జెట్‌లో రూ.465 కోట్లు కేటాయించారు. ఇది గత ఏడాదితో పోల్చితే 3.1 శాతం అదనం. ఎయిర్‌ఇండియా నుంచి వందశాతం ప్రభుత్వ వాటాను వెనక్కి తీసుకోవాలని కేంద్రం నిర్ణయించిన సంగతి తెలిసిందే.

## బడ్జెట్‌కీ బాత్



ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే బడ్జెట్ ఇది. హెల్త్‌కేర్ రంగానికి భారీగా నిధులు కేటాయించడం సంతోషదాయకం. ద్వి, తృతీయ నగరాల్లో సైతం ఆయుష్మాన్ భారత్ పథకం కింద అదనపు ఆసుపత్రులను ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నాం. సులభతర వాణిజ్యం, నియంత్రణ సరళతరం, విధాన స్థిరత్వంతో ఫార్మా రంగం వృద్ధి బాట పట్టనున్నది

సతీష్ రెడ్డి, డాక్టర్ రెడ్డీస్ ల్యాబోరేటరీస్ చైర్మన్



వ్యక్తిగతంగా, పారిశ్రామికంగా మరింత బలోపేతం అవడానికి ఈ బడ్జెట్‌లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ ఏడాది ద్రవ్యలోటును 3.8 శాతం కట్టడి చేయనుండగా, వచ్చే ఏడాది 3.5 శాతం లక్ష్యంగా పెట్టుకున్నారు.

– సంగీతా రెడ్డి, ఫిక్కీ ప్రెసిడెంట్



హెల్త్‌కేర్ రంగానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించడం శుభసూచికం. ఆయుష్మాన్ భారత్‌ను ద్వి, తృతీయ నగరాలకు విస్తరించడంతో సామాన్యులకు సైతం నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడానికి వీలు పడనున్నది

– భాస్కర్ రావు, కిమ్స్ హాస్పిటల్స్ ఎండీ

గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం దిశగా బడ్జెట్‌లో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తయారీ రంగాన్ని ప్రోత్సహించడంలో భాగంగా మొబైల్, ఎలక్ట్రానిక్ పరికరాల దిగుమతులపై సుంకాన్ని మరింత పెంచింది. ఇన్వెస్ట్‌మెంట్ క్లియరెన్స్ సెల్, డివిడెండ్ డిస్ట్రిబ్యూషన్ ట్యాక్స్‌ను ఎత్తివేయడం వంటి కీలక నిర్ణయాలు పెట్టుబడులకు ఊతమివ్వనున్నాయి.

– డీ రాజు, సీఐఐ తెలంగాణ చైర్మన్



# మార్కెట్ ఢమాల్

మదుపరులను మెప్పించని బడ్జెట్.. భీకర నష్టాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు

సెన్సెక్స్ 988 పాయింట్లు పతనం.. 300 పాయింట్లు క్షీణించిన నిఫ్టీ

ఒక్కరోజే ఈ స్థాయిలో నష్టపోవడం గత పదేండ్లలో ఇదే తొలిసారి

**ముంబై, ఫిబ్రవరి 1**

దేశీయ స్టాక్ మార్కెట్లలో బడ్జెట్ బాంబు పేలింది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2020-21)గాను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్.. మదుపరులను ఏమాత్రం మెప్పించలేకపోయింది. దీంతో సూచీలు కుప్పకూలాయి. కేంద్ర బడ్జెట్ రోజున స్టాక్ మార్కెట్లు ట్రేడ్ అవడం సంప్రదాయంగా వస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే శనివారమైనప్పటికీ అటు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ), ఇటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)లలో ట్రేడింగ్ జరిగింది. అయితే ఉదయం ఆరంభమే నష్టాలతో మొదలైన సూచీలు.. చివరిదాకా అదే దారిలో పయనించాయి. ఆర్థిక క్రమశిక్షణ, వృద్ధిదాయక చర్యలను ఆశించిన మదుపరులకు భంగపాటే ఎదురైంది. దీంతో సమయం గడుస్తున్నకొద్దీ నష్టాలు తీవ్రరూపం దాల్చాయి. ఫలితంగా సెన్సెక్స్ 987.96 పాయింట్లు లేదా 2.43 శాతం దిగజారి 40 వేల మార్కుకు దిగువన 39,735.53 వద్ద ముగిసింది. గడిచిన దశాబ్దానికిపైగా కాలంలో ఒక్కరోజే సెన్సెక్స్ ఈ స్థాయిలో నష్టపోవడం ఇదే తొలిసారి. చివరిసారిగా అక్టోబర్ 24, 2008న 1,070.63 పాయింట్లు పడిపోయింది. మళ్లీ ఆ తర్వాత ఇప్పుడే. అదీ బడ్జెట్ రోజున కావడం గమనార్హం. ఇక ఒకానొక దశలో సెన్సెక్స్ దాదాపు 1,275 పాయింట్లు నష్టపోవడం బడ్జెట్‌పట్ల మదుపరుల్లో ఉన్న అసంతృప్తికి అద్దం పడుతున్నది. నిఫ్టీ కూడా 300.25 పాయింట్లు లేదా 2.51 శాతం కోల్పోయి 11,661.85 వద్ద నిలిచింది. నిజానికి నిరుడు బడ్జెట్ రోజున మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. జూలై, 2019న సెన్సెక్స్ 222.14 పాయింట్లు, నిఫ్టీ 149.30 పాయింట్లు పుంజుకున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2019-20)గాను జీడీపీలో ద్రవ్యలోటు కట్టడి లక్ష్యాన్ని 3.3 శాతం నుంచి 3.8 శాతానికి పెంచడంతో మార్కెట్ పతనం మొదలైంది. ఆ తర్వాత నిర్మలా సీతారామన్ ప్రకటనలన్నీ మార్కెట్ అంచనాలను అందుకోవడంలో విఫలం కావడంతో క్రమేణా మదుపరులు విపరీతమైన అమ్మకాల ఒత్తిడిలోకి జారుకున్నారు. ఆదాయం పన్ను (ఐటీ) కోతలు కొంత అయోమయానికి గురిచేసినా.. డివిడెండ్ డిస్ట్రిబ్యూషన్ ట్యాక్స్ (డీడీటీ) ఎత్తివేత నిర్ణయం సైతం మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరుచలేకపోయింది. కార్పొరేట్ బాండ్లలో విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపరులకున్న (ఎఫ్‌పీఐ) పెట్టుబడుల పరిమితిని 9 శాతం నుంచి 15 శాతానికి పెంచుతామన్న నిర్ణయం కూడా మదుపరులను ఆకట్టుకోలేకపోయింది. కాగా, రియల్టీ, క్యాపిటల్ గూడ్స్, ఇండస్ట్రియల్స్, ఫైనాన్స్, బ్యాంకింగ్, మెటల్ రంగాల షేర్లు 7.82 శాతం మేర నష్టపోగా, ఐటీ, టెక్నాలజీ రంగాల షేర్లు 1.41 శాతం మేర లాభపడ్డాయి.

### పొగాకు షేర్లకు బడ్జెట్ సెగ

పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకం పెంపుతో సిగరెట్ తయారీ సంస్థల షేర్లు భారీ నష్టాలకు లోనైయ్యాయి. ఐటీసీ షేర్ విలువ అత్యధికంగా పడిపోయింది. బీఎస్ఈలో 6.97 శాతం పతనమై రూ.218.85 వద్ద ముగిసింది. ఒకానొక దశలో 8.31 శాతం క్షీణించి 52 వారాల కనిష్ఠాన్ని తాకుతూ రూ.215.70 స్థాయిని చేరింది. గాడ్‌ఫ్రే ఫిలిప్స్ ఇండియా 6.82 శాతం, వీఎస్టీ ఇండస్ట్రీస్ 5.40 శాతం, గోల్డెన్ టొబాకో 0.18 శాతం చొప్పున నష్టపోయాయి. ఎల్‌అండ్‌టీ, హెచ్‌డీఎఫ్‌సీ, ఎస్బీఐ, ఓఎన్జీసీ, ఐసీఐసీఐ బ్యాంక్, ఇండస్ఇండ్ బ్యాంక్ షేర్లు 5.98 శాతం మేర నష్టపోయాయి. అయితే ఐడీబీఐ బ్యాంక్ షేర్ విలువ 10 శాతానికిపైగా పెరిగింది. బ్యాంక్‌లోని మిగతా వాటానూ ప్రభుత్వం అమ్మనుందన్న బడ్జెట్ ప్రకటన మదుపరులను మెప్పించింది. దీంతో బీఎస్ఈలో 10.03 శాతం పుంజుకుని రూ.37.30 వద్ద ముగిస్తే.. ఎన్ఎస్ఈలో 10.20 శాతం ఎగబాకి రూ.37.25 వద్ద నిలిచింది. టీసీఎస్, హెచ్‌యూఎల్, నెస్లే ఇండియా, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్ షేర్లూ లాభపడ్డాయి.

## రూ.3.46 లక్షల కోట్లు ఆవిరి



**స్టాక్** మార్కెట్లకు బడ్జెట్ మింగుడుపడకపోవడంతో ఏరులైపారిన నష్టాలు.. లక్షల కోట్ల రూపాయల మదుపరుల సంపదను ఆవిరి చేశాయి. శనివారం ఒక్కరోజే బీఎస్ఈలోని సంస్థల మార్కెట్ విలువ రూ.3.46 లక్షల కోట్లు కరిగిపోయింది. బీఎస్ఈ ప్రధాన సూచీ 988 పాయింట్లు పతనమైన నేపథ్యంలో రూ.3,46,256.76 కోట్ల మదుపరుల సంపద చేజారిపోయింది. ప్రస్తుతం బీఎస్ఈ సంస్థల మార్కెట్ విలువ రూ.1,53,04,724.97 కోట్లుగా ఉన్నది. నిర్మలమ్మ పద్దులో వృద్ధిదాయక చర్యలు ఆశించిన స్థాయిలో లేకపోవడం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసిందని షేర్స్ అండ్ స్టాక్ బ్రోకర్స్ ప్రధాన ఆర్థికవేత్త ఆనంద్ రాఠీ అన్నారు. కాగా, డీడీటీ రద్దు, పన్ను కోతలు మార్కెట్లకు ఊతమిచ్చేవేనని, నెమ్మదిగా మదుపరులు అర్థం చేసుకుంటారన్న అభిప్రాయాన్ని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఎండీ మోతీలాల్ ఓస్వాల్ వ్యక్తం చేశారు. బీఎస్ఈలో 1,724 షేర్లు నష్టపోగా, 611 షేర్లు లాభపడ్డాయి. 126 షేర్ల విలువ యథాతథంగా ఉన్నది.

## బీమా షేర్లకు దెబ్బ

**ఐటీ** శ్లాబుల్లో మార్పులు, కొత్త ఐటీ విధానంతో బీమా షేర్లు ప్రభావితమైయ్యాయి. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బీమా సంస్థల షేర్లు గరిష్ఠంగా 13 శాతం నష్టాలను చవిచూశాయి. బీఎస్ఈలో మ్యాక్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ 12.78 శాతం, ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ 10.93 శాతం, ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ 10.02 శాతం, న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ 7.16 శాతం, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ 6.06 శాతం చొప్పున నష్టపోయాయి. కొత్త ఐటీ శ్లాబులు, రేట్లను పన్ను చెల్లింపుదారులు ఎంచుకుంటే రూ.50 వేల స్టాండర్డ్ డిడక్షన్, పిల్లల ట్యూషన్ ఫీజులు, బీమా ప్రీమియం, ప్రావిడెంట్ ఫండ్‌లపై పన్ను మినహాయింపులను కోల్పోవాల్సి వస్తున్నది. దీంతో ఈ నిర్ణయం మదుపరులను నిరాశపరుచగా, బీమా షేర్లను దెబ్బతీసింది.

# ఎల్ఐసీ ప్రైవేట్‌పరం!

- ఐపీవోకి రాబోతున్న బీమా దిగ్గజం
- గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** బంగారుబాతును ప్రైవేట్ పరం చేయడానికి సిద్ధమైంది కేంద్ర ప్రభుత్వం. ప్రభుత్వరంగ వాటాల విక్రయానికి పెద్ద దిక్కులా వచ్చిన ఎల్ఐసీలో వాటాలను అమ్మకానికి పెట్టబోతున్నది కేంద్రం. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఎల్ఐసీని స్టాక్ మార్కెట్లో లిస్ట్ చేయబోతున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. డిజిన్వెస్ట్‌మెంట్‌లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు 2020-21 ఏడాదికిగాను ప్రవేశపెట్టిన సార్వత్రిక బడ్జెట్ సందర్భంగా మంత్రి వెల్లడించారు. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎల్ఐసీ)లో కేంద్రానికి 100 శాతం వాటా ఉన్నది. ఎంత శాతం వాటా విక్రయించేదానిపై స్పష్టత లేకపోయినప్పటికీ...మార్కెట్ నియంత్రణ మండలి సెబీ మార్గదర్శకాల ప్రకారం లిస్టెడ్ కంపెనీల్లో 35 శాతం వాటాను విక్రయించాల్సి ఉంటుంది.

### ఆందోళన బాటలో ఉద్యోగ సంఘాలు

**ఎల్ఐసీలో** వాటాల విక్రయ ప్రతిపాదనను కంపెనీ ఉద్యోగ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఎల్ఐసీలో తనకున్న వాటాలో కొంతమేర విక్రయించాలనుకున్న ప్రభుత్వ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం.. ఈ చర్య జాతీయ ప్రయోజనాలకు విరుద్ధమని ఉద్యోగ సంఘాల ప్రతినిధి ఒకరు మీడియాకు వెల్లడించారు. ప్రభుత్వ చర్యకు నిరసనగా త్వరలో దేశవ్యాప్తంగా ఆందోళన చేయనున్నట్లు ఉద్యోగ సంఘాలు ప్రకటించాయి. ఎప్పుడు చేసేదానిపై స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు. 1956లో ప్రారంభమైన ఎల్ఐసీ..లైఫ్ ఇన్సూరెన్స్ విభాగంలో అత్యధిక మార్కెట్ వాటాను కలిగివున్నది. ప్రస్తుతం సంస్థలో 1,11,979 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. 'మోదీ ప్రభుత్వం పెట్టుబడుల ఉపసంహరణల్లో భాగంగా ఎల్ఐసీ చేత చాలా సంస్థల్లో పెట్టుబడులు పెట్టించారు..ఇవన్నీ నష్టాల్లో ఉన్న సంస్థలు, కొన్ని దశాబ్దాలుగా కాపాడుకుంటూ వస్తున్న సంస్థపై ప్రభుత్వ పెత్తనాన్ని కొనసాగనివ్వబోమని దక్షిణ జోన్ బీమా ఉద్యోగుల ఫెడరేషన్ జాయింట్ కార్యదర్శి శివసుబ్రమణియన్ హెచ్చరించారు.

### అతిపెద్ద సంస్థగా అవతరణ!

**ఎల్ఐసీ** మార్కెట్లో లిస్టెయితే దేశంలో అతిపెద్ద కంపెనీగా అవతరించే అవకాశాలు పుష్కలం. ప్రస్తుతం కంపెనీకి ఉన్న ఆస్తులు, పెట్టుబడులు చూస్తే..రిలయన్స్ ఇండస్ట్రీస్‌ను మించిపోనున్నది. ఇప్పటి వరకు సంస్థ రూ.31.11 లక్షల కోట్ల మేర పెట్టుబడులు పెట్టింది. మార్చి 2019 నాటికి రూ.26 లక్షల కోట్ల మేర పెట్టుబడులు పెట్టింది. ఎల్ఐసీ మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.8 లక్షల కోట్ల నుంచి రూ.10 లక్షల కోట్ల మధ్యలో ఉండనున్నట్లు విశ్లేషకులు అంచనావేస్తున్నారు. గతేడాది డిసెంబర్‌లో స్టాక్ మార్కెట్లో అడుగుపెట్టిన సౌదీకి చెందిన అరామ్‌కో మార్కెట విలువ 117.82 బిలియన్ డాలర్లు.

## డిజిన్వెస్ట్‌మెంట్ రూ.2.10 లక్షల కోట్లు




**వచ్చే** ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వరంగ సంస్థల్లో వాటాల విక్రయం ద్వారా రూ.2.10 లక్షల కోట్ల నిధులను సేకరించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నది. ఐపీవోకి రానున్న బీమా దిగ్గజం ఎల్ఐసీ, ఐడీబీఐ బ్యాంక్‌లో వాటాలను విక్రయించడం కేంద్రం నిర్దేశించుకున్న లక్ష్యంలో సగం ఈ రెండు కంపెనీల నుంచి సమకూరనున్నది. వీటితోపాటు ఇంధన విక్రయ సంస్థ బీపీసీఎల్, కంకార్ అండ్ షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో వాటాలను మరికొద్ది నెలల్లో విక్రయించనున్నారు. డిజిన్వెస్ట్‌మెంట్ లక్ష్యంపై గట్టి నమ్మకాన్ని వ్యక్తం చేసిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్...వచ్చే కొన్ని నెలల్లో ఇందుకు సంబంధించి కార్యాచరణ ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. 2019-20లో రూ.1.05 లక్షల కోట్లు సేకరించాలనుకున్నప్పటికీ ఈ లక్ష్యానికి చేరుకునే అవకాశాలేమి కనిపించడం లేదు. ఇప్పటి వరకు కేవలం రూ.18 వేల కోట్లు మాత్రమే సేకరించింది. ఏప్రిల్ 1 నుంచి ప్రారంభంకానున్న ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వరంగ బ్యాంకులు, ఆర్థిక ఇనిస్టిట్యూట్‌లలో వాటాల విక్రయం ద్వారా రూ.90 వేల కోట్లు సేకరించాలని సంకల్పించింది. వచ్చే ఏడాదిలో బీమా దిగ్గజం ఎల్ఐసీలో ప్రభుత్వానికి ఉన్న కొంత వాటాను విక్రయించనున్నట్లు ప్రకటించిన కేంద్రం..ఐడీబీఐ బ్యాంకులో ఉన్న వాటాను సైతం అమ్మకానికి పెట్టబోతున్నది. బ్యాంకింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి గత కొన్నేండ్లుగా కేంద్రం తీసుకున్న కీలక నిర్ణయాలు ఊతమిచ్చాయి. ఐడీబీఐ బ్యాంకుల్లో కేంద్రానికి 47.11 శాతం వాటా ఉండగా, ఎల్ఐసీకి 51 శాతం వాటా ఉన్నది. బ్యాంకులో కేంద్రానికి ఉన్న వాటాను ఎల్ఐసీకి విక్రయించడానికి గతేడాది ఆగస్టులోనే కేంద్ర క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. 2016-17లోనూ డిజిన్వెస్ట్‌మెంట్ లక్ష్యానికి చేరుకోలేకపోయింది. రూ.56,500 కోట్లు లక్ష్యంగా పెట్టుకోగా..దీంట్లో రూ.46,247 కోట్లు సేకరించగలిగింది. రెండేండ్ల తర్వాత మళ్లీ 2019-20లో లక్ష్యానికి చేరుకునే అవకాశాలు కనిపించడం లేదు. 2017-18లో మాత్రం లక్ష కోట్ల రూపాయలకు బదులుగా రూ.1,00,056 కోట్లు, 2018-19లో రూ.80 వేల కోట్ల కంటే రూ.84,972 కోట్లు సేకరించగలిగింది.

## జీఎస్టీ మరింత సరళం

**వస్తు,** సేవల పన్ను (జీఎస్టీ)ను మరింత సరళతరం చేయాలని నిర్ణయించింది కేంద్ర ప్రభుత్వం. సరళీకరించిన జీఎస్టీ రిటర్నుల విధానం ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అమల్లోకి రానున్నది. ఈ మేరకు బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. పన్ను వసూళ్లను పెంచడమే లక్ష్యంగా ఈ మార్పులు వస్తున్నాయి. కాగా, జీఎస్టీ అమలుతో వినియోగదారులకు లక్ష కోట్ల రూపాయల ప్రయోజనం చేకూరిందని, ఇన్‌స్పెక్టర్ రాజ్ విధానం పోయిందని, రవాణా రంగానికీ మేలు జరిగిందని చెప్పారు. జీఎస్టీ రాకతో గృహస్తుడి నెలసరి సగటు వ్యయం 4 శాతం తగ్గిందన్నారు. తమ ఈ బడ్జెట్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉందని తెలిపారు. జనవరిలో జీఎస్టీ వసూళ్లు లక్ష కోట్ల రూపాయల మార్కును దాటగా, రూ.1.1 లక్షల కోట్లుగా నమోదైయ్యాయి. 2017 జూలైలో దేశవ్యాప్తంగా జీఎస్టీ అమల్లోకి వచ్చిన దగ్గర్నుంచి ఈ స్థాయిలో వసూళ్లు జరుగడం ఇది రెండోసారి.

## ఎంఎస్ఎంఈలకు ఊతం

**సూక్ష్మ,** చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్ఎంఈ)ల వృద్ధికి ఊతమిచ్చే నిర్ణయాలను బడ్జెట్‌లో ప్రకటించింది కేంద్రం. ఎంఎస్ఎంఈల ఖాతాల ఆడిటింగ్ కోసం నిర్దేశించిన టర్నోవర్ పరిమితిని రూ.5 కోట్లకు పెంచుతున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. అలాగే ఎంఎస్ఎంఈ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఇతోధిక రుణాలను కల్పించాలని కూడా నిర్ణయించినట్లు తెలిపారు. ప్రస్తుతం కోటి రూపాయలకు మించి వార్షిక టర్నోవర్ ఉన్న సంస్థలు.. అకౌంటెంట్లచే తమ ఖాతాలను ఆడిటింగ్ చేయాల్సి ఉన్నది. ఇది చిన్న రిటైలర్లు, ట్రేడర్లు, దుకాణదారులకు భారంగా పరిణమిస్తున్నది. దీంతో ఈ పరిమితిని రూ.5 కోట్లకు పెంచుతున్నట్లు తన బడ్జెట్ ప్రసంగంలో మంత్రి వెల్లడించారు. అంతేగాక ఎంఎస్ఎంఈల రుణ పునర్వ్యవస్థీకరణ పథకాన్ని వచ్చే ఏడాది మార్చి 31దాకా పొడిగించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ)ను కోరారు.

## ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ

**ప్రస్తుతం** ప్రపంచంలో భారత్ ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉందని బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. 2014 మార్చిలో దేశ జీడీపీలో 52.2 శాతంగా ఉన్న ప్రభుత్వ రుణ భారం.. ఇప్పుడు 48.7 శాతానికి తగ్గిందని చెప్పారు. 2014-19లో దేశ వృద్ధిరేటు 7.4 శాతాన్ని అధిగమించిందని వివరించారు. ద్రవ్యోల్బణ సగటు 4.5 శాతంగా ఉందని స్పష్టం చేశారు. చౌక గృహాలు, నగదు బదిలీ, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు దేశ ఆర్థిక వ్యవస్థకు దన్నుగా నిలిచాయన్నారు. మరోవైపు దేశ ఆర్థిక వ్యవస్థ మందగమనం నుంచి బయటపడుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయని మంత్రి చెప్పారు. ఈ క్రమంలోనే వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2020-21)గాను నామినల్ జీడీపీని 10 శాతంగా అంచనా వేశారు. ఆదాయం రూ.22.46 లక్షల కోట్లుగా, వ్యయం రూ.30.42 లక్షల కోట్లుగా ఉండొచ్చన్నారు. ప్రస్తుత మార్కెట్ ధరల్లో జీడీపీ గణనే ఈ నామినల్ జీడీపీ. ప్రస్తుతం త్రైమాసిక, వార్షిక జీడీపీ గణాంకాలను 2011-12 ఆర్థిక సంవత్సరం ధరల ఆధారంగా లెక్కిస్తున్న విషయం తెలిసిందే. గతంలో 2004-05 ధరల ప్రకారం జీడీపీ గణన జరిగేది.

## టెలికం రంగంపై ఆశలు

**అప్పులు** పెరిగి.. ఆదాయం తరిగి.. జరిమానాల భారంతో సతమతమవుతున్న దేశీయ టెలికం రంగం.. వచ్చే ఆర్థిక సంవత్సరం (2020-21) కోలుకుంటుందన్న ఆశాభావాన్ని కేంద్రం ఈ బడ్జెట్‌లో వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే 2020-21లో టెలికం రంగం ఆదాయాన్ని రూ.1.33 లక్షల కోట్లుగా అంచనా వేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2019-20)లో టెలికం రంగ ఆదాయం రూ.50,519.8 కోట్లుగా ఉండొచ్చని గత బడ్జెట్‌లో అంచనా వేశారు. అయితే రూ.58,686.64 కోట్లకు చేరవచ్చన్న అంచనాలున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చే ఆర్థిక సంవత్సరం రూ.1,33,027.2 కోట్ల ఆదాయాన్ని టెలికం సంస్థలు అందుకోవచ్చని తాజా బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## డిపాజిట్లపై 5 లక్షల బీమా

**చిన్న** స్థాయి డిపాజిట్‌దారుల ఆందోళనలను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకున్నది. డిపాజిట్లపై ప్రస్తుతం ఉన్న లక్ష రూపాయల బీమా కవరేజ్‌ను రూ.5 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. వచ్చే ఆర్థిక సంవత్సరానికిగా ప్రవేశపెట్టిన సార్వత్రిక బడ్జెట్‌లో ఈ కీలక నిర్ణయం తీసుకున్నది. ముంబైకి చెందిన పంజాబ్ అండ్ మహారాష్ట్ర సహకార బ్యాంక్ మూతపడటంతో డిపాజిటర్ల తమ నగదు ఉపసంహరణపై పరిమితులు విధించిన నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నది. బ్యాంకుల ఆర్థిక పరిస్థితులు ఆశాజనకంగా ఉన్నయని, డిపాజిట్ దారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిర్మలా సీతారామన్ భరోసానిచ్చారు.

ఫోన్స్ నెటిల్ మారేట్ Regd.No. 122/1989
# ముదిరాజ్ మ్యారేజ్ బ్యూరో
మీ అందరికి ఉబ్బకకడ శుభాకాంక్షలతో...
మీ పిల్లలకు కావలసిన దేశ/విదేశ మరియు ఇంజనీర్స్, డాక్టర్స్, Govt., Pvt. జాబ్స్, బిజినెస్, 1వ, 2వ, సంబంధాలకై సంప్రదించండి. ఫిబ్రవరిలో (మాఘ మాసం), మార్చిలో మీ పిల్లలకు వివాహం చేయదలచిన వారు ఈ రోజే రిజిస్టర్ చేసుకోండి.
WhatsApp No.9346790631, Cell No. 9346244891
Office: D.No. 8-2413, Flat No. 101, 1st Floor, Kummariguda, Near Regional Passport Office, Tagore Secondary School Back Side, Secunderabad-500003



నమస్తే తెలంగాణ
# కళ్యాణమస్తు
...మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు



గౌడ, ఈడిగ, శెట్టిబలిజ
మొదటి, రెండవ వధూవరుల వివాహ సంబంధాలకై సంప్రదించండి
"శుభమస్తు" మ్యారేజ్ బ్యూరో
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
ఎస్. శారదా గౌడ్ 9490479371
ఎస్. రాములు గౌడ్ 8790690309



# శక్తిశ్రీ రెడ్డి మ్యారేజ్ హెల్ప్ లైన్
తెలంగాణ రెడ్డి వధూవరుల వివాహ సంబంధాలకై సంప్రదించండి

Flat No. 201, 2nd Floor, Sheshadri Heights Apartment, Opp: SLMS Hospital, Nagole "X" Road, Hyderabad.
డి.శిరిడి శోభారెడ్డి MBA
73968 91999


# భాగ్యలక్ష్మి రెడ్డి మ్యాట్రిమోని
రెడ్డి వధూవరులకు ప్రత్యేకముగా చూడబడును

H.O.: తార్నాక, షాప్ నం.48, హుడా కాంప్లెక్స్, Konala Bhagyalakshmi Reddy, M.A. President: Telangana Marriage Links.
B.O.: Beside Santoshimaatha Temple, Backside RTC Bus Depot, Dilsukhnagar.
Whatsapp: 9866044439
bhagyalakshmireddymatrimoni@gmail.com

## వరుడు కావలెను
★రెడ్డి డాక్టర్: 26Y, 5'4", MBBS, MD, Doctor, వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888.
★రెడ్డి డాక్టర్: 27Y, 5'5", MBBS, Preparing for US steps, 2 Crores Property వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599.
★రెడ్డి : 28Y, 5'1", MS, SWE, USA, 70K PA వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229.
★రెడ్డి : 28Y, 5'5", B.Tech, MS, SWE, USA, 100K PA, 2 Crores Property వధువుకు తగిన వరుడు కావలెను. 9010051444.
★రెడ్డి : 26Y, 5'6", Pursuing Ph.D, SWE, USA, 8 Crores Property వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999.
★రెడ్డి : 28Y, 5'4", MS, SWE, USA, 90K PA వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888.
★రెడ్డి : 25Y, 5'5", B.Sc, M.Tech, Executive HR, 2.5L PA వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599.
★రెడ్డి : 26Y, 5'3", B.Tech(IIIT), MS, SWE, Bangalore, 27L PA, 40 Crores Property వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229.
★రెడ్డి : 25Y, 5'3", B.Tech (Bits Pilani), SWE, 24L PA, Well Settled వధువుకు తగిన వరుడు కావలెను. 9010051444.
★రెడ్డి : 34Y, 5'5", B.Tech, SWE, 120K PA, Well Settled వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999.

## వధువు కావలెను
★రెడ్డి డాక్టర్: 32Y, 5'9", MBBS, PG (Radiology), Doctor, 8 Crores Property వరునికి తగిన వధువు కావలెను. 9030315599.
★రెడ్డి డాక్టర్: 31Y, 6'2", MBBS, Govt. Employee, Medical Officer, 40,000/- PM, 10 Crores Property వరునికి తగిన వధువు కావలెను. 9246960888.
★రెడ్డి : 30Y, 5'8", MS, SWE, USA, 140K PA, 14 Crores Property వరునికి తగిన వధువు కావలెను. 9701960229.
★రెడ్డి : 26Y, 6Ft, B.Tech(IIT), MS, SWE, USA, 180K PA, 10 Crores Property వరునికి తగిన వధువు కావలెను. 9010051444.
★రెడ్డి : 29Y, 5'7", B.Tech, MBA, MS, SWE, USA, 9L PM, 25 Crores Property వరునికి తగిన వధువు కావలెను. 7207930999.
★రెడ్డి : 30Y, 5'6", MS, SWE, USA, 120K PA, 20 Crores Property వరునికి తగిన వధువు కావలెను. 9030315599.
★రెడ్డి : 36Y, 5'10", B.Pharmacy, M.Pharmacy, Ph.D, Scientist, USA, 120K PA, 20 Crores Property వరునికి తగిన వధువు కావలెను. 9246960888.
★రెడ్డి : 27Y, 5'7", MS (Germany), SWE, Europ, 54,000 Euros P/A, 3 Crores Property వరునికి తగిన వధువు కావలెను. 9010051444.
★రెడ్డి : 31Y, 5'9", B.Tech(Civil Engineering), Manager, 25L PA, 20 Crores Property వరునికి తగిన వధువు కావలెను. 9701960229.
★రెడ్డి రెండవ పెళ్లి: 30Y, 5'10", B.Tech, MBA, Product Manager, 27L PA, Well Settled వరునికి తగిన వధువు కావలెను. 9246960888.

# తెలంగాణ రెడ్డిలకు మాత్రమే
కేవలం తెలంగాణలో రెడ్డి వివాహ సంబంధాలు కుదర్చగల ఏకైక వివాహ వేదిక: కీసరి మోహన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో, Head Office: 4-7-312, Koti, Chadarghat, Sai Baba Temple, Hyd. మా బ్రాంచీలు: (1) B.N.రెడ్డి నగర్, సాగర్‌రోడ్. (2)అల్వాల్‌గూడ, బడంగ్‌పేట్ నగర పంచాయతీ, Hyd. Regn.No. 997/2009.
Ph: 9246573006, 9348067006.
E-mail: keesarimb@gmail.com, www.keesarimarriages.com
Native:తిరుగండ్లపల్లి, మర్రిగూడ, నల్లగొండ

## వధువు కావలెను
★రెడ్డి: 1987/ 5'7",/ BE/ MS/ 10LPA/ HYD/ 25Cr * 1985/ 5'11",/ BE/ 31LPA/ 50Cr సం.కీసరి మోహన్‌రెడ్డి Ph:9246573006.
★రెడ్డి: 1986/ 6'0",/ BE/ MBA/ 25LPA/ 5Cr * 1991/ 5'8",/ BE/ MS/ 12LPA / 40Cr సం.కీసరి మోహన్‌రెడ్డి Ph:9246573006
★మాల: Age: 28, Ht: 5'.4", MBBS, PG, Age: 29, Ht: 5'.3", MBBS, PG, Age: 30, Ht: 5'.2", MBBS, PG, Age: 34, Ht: 5'.6", MBBS, PG, అందమైన వధువులకు Well Settled వరులు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★మాల: Age: 28, Ht: 5'.4", Group-I Officer, Age: 32, Ht: 5'.5", Central Govt.Officer, Age: 27, Ht: 5'.2", Govt.Officer, Age: 30, Ht: 5'.2", Bank Manager, Age: 29, Ht: 5'.4", M.Tech, SWE, Well Settled వధువులకు తగిన వరులు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★ముదిరాజ్: Age: 26, Ht: 5'.4", MTCO, Age: 23, 5.4, BT co SWE, అందమైన వధువులకు Well Settled వరుడు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★గంగపుత్ర : Age: 30, Ht: 5'.4", MBA, ప్రైవేట్ జాబ్, Age: 32, Ht: 5'.3", M.A., B.Ed., ప్రైవేట్ టీచర్, అందమైన అమ్మాయిలకు తగిన వరులు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★బ్రాహ్మణ్: Age: 22, Ht: 5'.1", B.Tech NIIT MBA అందమైన Well Settled వధువుకు Govt., Engg/Govt Officers/SWE, Well Settled తగిన వరులు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★యాదవ (ఎర్రగొల్ల): Age: 23, Ht: 5'.4", B.Tech, SWE, Age: 25, Ht: 5'.2", B.Tech, MBA, Age: 26, Ht: 5'.2", B.Tech, MBA, అందమైన Well Settled వధువులకు తగిన వరులు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★రెడ్డి : Age: 29, Ht: 5'.2", Bank Employee Age: 28, Ht: 5'.4", B.Tech, SWE, Age: 32, Ht: 5'.4", B.Tech, SWE, 30 Lakhs / P.A. అందమైన Well Settled వధువులకు తగిన SWE/Govt. Employee Well Settled వరుడు కావలెను. Cell & Whatsapp: 9849943080.

**వధువు కావలెను**

★మాల: Age: 30, Ht: 5'.8", M.Sc., (UET) Dr. UPSC ప్రిపేర్ అవుతున్న, Age: 32, Ht: 5'.7", B.Tech, MBA, SWE Well Settled వరులకు అందమైన వధువు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★బ్రాహ్మణ : Age: 25, Ht: 5'.10", BBM, MS కెనడాకు వెళ్ళే అబ్బాయి, Age: 27, Ht: 5'.6", B.Tech, MS, USA, SWE వరులకు అందమైన తగిన వధువులు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★మాల: Age: 30, Ht: 5'.8", B.Tech, MBA, IAS Officer వరుడికి, Age: 32, Ht: 5'10", MBBS IRS Officer, IAS, IRS, Group-I అందమైన వధువు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★మాల : Age: 32, Govt Doctor MBBS/PG, Age: 35, Ht: 5'.7", MBBS/PG Employee, Age: 32, Ht: 5.5, MBBS/ Central Govt Doctors/ Well Settled వరులకు తగిన అందమైన వధువులు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★మాల : Age: 32, Ht: 5'.6", DRDO Employee, Age: 29, Ht: 5'.10", MBA, Police-CP, Age: 39, Ht: 5.6, B.Tech, Govt.Engg, Age: 38, Ht: 5.5, B.Tech, Govt. Engg Well Settled వరులకు తగిన అందమైన వధువులు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★మాదిగ : Age: 33, Ht: 5'.5", Central Govt A.O., Age: 30, Ht: 5'.5", Govt Engg., Age: 30, Ht: 5.7, APSEP Govt Employee, Age: 35, Ht: 5.5., HAL-Engg, Well Settled వరులకు తగిన Only Govt అందమైన వధువులు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★మాదిగ : Age: 30, Ht: 5'.8", B.Tech, Govt. A.E, Age: 30, Ht: 5'.7", B.Tech, Central Govt. Job, Well Settled వరులకు తగిన Govt Employees అందమైన వధువులు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★గౌడ్: Age: 32, Ht. 5.5, B.Tech, SWE, TCS-బెంగుళూర్ Age: 29, Ht. 5.10, B.Tech, SWE/Hyd. Well Setteled వరులకు తగిన అందమైన వధువులు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★రెడ్డి : Age: 29, Ht: 5'.9", B.Tech, (M.S., USA), SWE, Age: 30, Ht: 5'.6", MCA, SWE, Well Settled గల వరులకు తగిన అందమైన వధువులు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★పద్మశాలి : Age: 32, Ht: 5'.6", B.Sc, Computer Web.Designer, Age: 30, Ht: 5'.6", B.Tech, SWE, Age: 28, Ht: 5'.6", B.Tech, MBA, SWE / Pune, Well Settled వరులకు అందమైన వధువులు కావలెను. Cell & Whatsapp: 9849943080.




# వైట్ వాష్‌పై గురి

## నేడు భారత్, న్యూజిలాండ్ ఆఖరి టీ20

**మౌంట్ మాంగనీ:** వరుస విజయాలతో జోరుమీదున్న టీమ్‌ఇండియా.. న్యూజిలాండ్ గడ్డపై చరిత్ర సృష్టించేందుకు సిద్ధమైంది. ఇప్పటి వరకు కివీస్‌లో పొట్టి సిరీస్ నెగ్గని భారత జట్టు.. ఏకంగా ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయడానికి అడుగు దూరంలో నిలిచింది. రెండు 'సూపర్' థ్రిల్లర్ విజయాలతో కొండంత ఆత్మవిశ్వాసం నింపుకున్న భారత్.. ఆదివారం ఐదో టీ20లో న్యూజిలాండ్‌తో తలపడనుంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో పెద్దగా పోటీ నివ్వలేకపోయిన బ్లాక్‌క్యాప్స్.. మలి రెండు మ్యాచ్‌ల్లో పోరాడినా.. ఒత్తిడిని జయించలేక ఓటమి పక్షాన నిలువాల్సి వచ్చింది. మరి చివరి మ్యాచ్‌లోనైనా గెలిచి కివీస్ పరువు నిలబెట్టుకుంటుందా చూడాలి.

మధ్యాహ్నం 12.30 నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో..

**ఎట్టకేలకు పంత్‌కు చోటు!**

సిరీస్ చేతికి రాగానే బెంచ్ బలాన్ని పరీక్షించుకునే పనిలోపడ్డ భారత్ ఈ మ్యాచ్‌లోనూ దాన్ని కొనసాగించనుంది. సిరీస్‌లో ఇప్పటి వరకు తుది జట్టులో చోటు దక్కించుకోలేకపోయిన యువ వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్‌కు ఈ మ్యాచ్‌లో ఆ అవకాశం రానుంది. సూపర్ ఫామ్‌లో ఉన్న ఓపెనర్ లోకేశ్ రాహుల్‌కు రెస్ట్ ఇచ్చి అతడి స్థానంలో పంత్‌ను తుది జట్టులోకి ఎంపిక చేయడం ఖాయంగా కనిపిస్తున్నది. బౌలింగ్‌లోనూ చాహల్‌కు విశ్రాంతినిచ్చి కుల్దీప్ యాదవ్‌ను ఎంపిక చేయొచ్చు. కోహ్లీ రెస్ట్ తీసుకుంటే.. గత మ్యాచ్‌కు దూరంగా ఉన్న రోహిత్ శర్మ సారథ్య బాధ్యతలు చేపడతాడు. చాన్నాళ్ల తర్వాత అవకాశం దక్కించుకున్న సంజూ శాంసన్ నాలుగో టీ20లో పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. ప్రత్యర్థి బౌలర్లను బెదరగొట్టే లక్ష్యంతో బ్యాటింగ్ చేస్తున్న శాంసన్.. కాస్త సంయమనం వహించాల్సిన అవసరముంది. తనదైన ముద్ర వేయకపోతే అతడికి ఇదే చివరి చాన్స్ కావచ్చు. జడేజా స్థానంలో జట్టులోకి వచ్చిన వాషింగ్టన్ సుందర్ కూడా పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు.

**కలిసొచ్చే స్టేడియంలోనైనా..!**

అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా ఈ సిరీస్‌లో న్యూజిలాండ్‌కు ఏదీ కలిసి రావడం లేదు. ఇప్పటి వరకు జరిగిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ చక్కటి ఆటతీరు కనబర్చిన కివీస్ సిరీస్‌లో బోణీ మాత్రం కొట్టలేకపోయింది. అయితే చివరి మ్యాచ్ జరుగనున్న బే ఓవల్ మైదానంలో కివీస్‌కు మంచి రికార్డు ఉండటం కలిసొచ్చే అంశం. టీ20ల్లో న్యూజిలాండ్ అత్యధిక స్కోరు (243/5; 2018లో వెస్టిండీస్‌పై) చేసింది ఇక్కడే.

**5** ఇక్కడ జరిగిన గత ఐదు మ్యాచ్‌ల్లోనూ తొలుత బ్యాటింగ్ చేసిన జట్లే గెలుపొందాయి.

# క్వీన్.. కెనిన్

**ఆస్ట్రేలియన్ ఓపెన్ మహిళల సింగిల్స్ నయా చాంపియన్‌గా అమెరికా యువ స్టార్ సోఫియా కెనిన్ అవతరించింది. టోర్నీలో సంచలన విజయాలతో దూసుకొచ్చిన సోఫియా ఫైనల్లోనూ అదరగొట్టింది. ప్రపంచ మాజీ నంబర్ వన్ ముగురుజను చిత్తుచేసి మొదటిసారిగా గ్రాండ్‌స్లామ్ టైటిల్ ముద్దాడింది. తొలిసెట్ కోల్పోయినా ఆ తర్వాత కెనిన్ పుంజుకున్న తీరు అద్భుతమనిపించింది. నేడు జరిగే పురుషుల సింగిల్స్ ఫైనల్లో జొకోవిచ్ - థీమ్ తలపడనున్నారు.**

## ఆస్ట్రేలియన్ ఓపెన్ నయా చాంపియన్ సోఫియా
## ఫైనల్లో ముగురుజపై గెలుపు



ప్రైజ్ మనీ విజేతకు: **20.11** కోట్లు
రన్నరప్‌నకు: **10.8** కోట్లు

నేడు పురుషుల సింగిల్స్ ఫైనల్స్
**జొకోవిచ్ X థీమ్**
మధ్యాహ్నం 2గంటల నుంచి సోనీ సిక్స్‌లో..

"నా కల సాకారమైంది. ఈ ఆనందాన్ని వర్ణించలేకున్నా. ఇది నిజంగా అద్భుతం. మీకు కలలుంటే కష్టపడండి. కచ్చితంగా నెరవేరుతాయి. ఈ రెండు వారాలు నా జీవితంలో అత్యుత్తమైన రోజులు
**- సోఫియా కెనిన్**

**మెల్‌బోర్న్**

ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ఎలాంటి అంచనాలు లేకుండా అడుగుపెట్టిన అమెరికా యువ తార సోఫియా కెనిన్ అద్భుతం చేసింది. సెమీస్‌లో టాప్ సీడ్ ఆష్లే బార్టీని మట్టికరిపించిన జోరులోనే ఫైనల్లో ముగురుజను చిత్తు చేసి మహిళల సింగిల్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. 2008లో షరపోవా తర్వాత ఈ టైటిల్ అందుకున్న పిన్నవయస్కురాలిగా 21ఏండ్ల కెనిన్ రికార్డు సృష్టించింది. గ్రాండ్ స్లామ్ టోర్నీ ఫైనల్‌కు చేరిన తొలిసారే టైటిల్ సాధించింది. శనివారం ఇక్కడ జరిగిన మహిళల సింగిల్స్ తుదిపోరులో 14వ సీడ్ సోఫియా 4-6, 6-2, 6-2తేడాతో ప్రపంచ మాజీ నంబర్ వన్, అన్‌సీడెడ్ గార్బిన్ ముగురుజ(స్పెయిన్)ను ఓడించి నూతన చాంప్‌గా అవతరించింది. మ్యాచ్ తొలిసెట్లో వింబుల్డన్ మాజీ విజేత ముగురుజ దూకుడు ప్రదర్శించి 3-1తో ముందంజ వేసింది. బలమైన షాట్లతో కెనిన్‌ను ఆత్మరక్షణ ధోరణిలోకి నెట్టింది. ఆ తర్వాత కూడా అదే కనబరిచి రెండుసార్లు సోఫియా సర్వీస్‌లు బ్రేక్ చేసి 6-4తో తొలిసెట్ కైవసం చేసుకుంది. ఆ తర్వాత కెనిన్ విజృంభణ ప్రారంభమైంది. రెండో సెట్ తొలి గేమ్‌లోనే ప్రత్యర్థికి ఒక్కపాయింట్ కూడా ఇవ్వని సోఫియా ఆ తర్వాత మరింత రెచ్చిపోయింది. కీలకమైన సమయాల్లో పాయింట్లు సాధిస్తూ రెండుసార్లు ముగురుజ సర్వీస్‌ను బ్రేక్ చేసి రెండో సెట్‌ను 6-2తో దక్కించుకుంది. నిర్ణయాత్మక సెట్‌లో ఇద్దరు ప్లేయర్లు హోరాహోరీగా ఆడడంతో లాంగ్‌ర్యాలీలు అభిమానులను అలరించాయి. అయితే కీలక సమయాల్లో పైచేయి సాధిస్తూ ముందుకు సాగిన సోఫియా జోరు పెంచింది. 3-2తో ఆధిక్యంలో ఉన్న సమయంలో స్పెయిన్ ప్లేయర్ సర్వీస్‌ను బ్రేక్ చేసి ముందంజ వేసింది. చివరి గేమ్‌లోనూ ముగురుజ సర్వీస్‌లో సోఫియా రెచ్చిపోయింది. చివర్లో అడ్వాంటేజ్ పాయింట్ వద్ద ఇద్దరు ప్లేయర్ల మధ్య లాంగ్‌ర్యాలీ జరిగినా చివరికి సోఫియా దూకుడు కనబరిచి 6-4తో సెట్‌ను కైవసం చేసుకుంది. కిలిమంజారో అధిరోహించిన ముగురుజపై గెలిచి కెనిన్ విజేతగా నిలిచింది. కోర్టులోనే ఆనంద బాష్పాలతో అభివాదం చేస్తూ భావోద్వేగానికి లోనైంది. మ్యాచ్ మొత్తంలో సోఫియా ఒక్క డబుల్ ఫాల్ట్ చేయలేదు. కాగా ఎనిమిది డబుల్ ఫాల్ట్‌లతో కీలక సమయాల్లో పాయింట్లు కోల్పోయిన మాజీ నంబర్ వన్ ముగురుజ మూల్యం చెల్లించుకుంది. ఈ విజయంతో అమెరికా దిగ్గజం సెరెనా విలియమ్స్‌ను వెనక్కి నెట్టి.. అమెరికా నంబర్ వన్ టెన్నిస్ ప్లేయర్‌గా సోఫియా నిలిచింది.



ముగురుజ

**జొకోతో థీమ్ ఢీ**

ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల సింగిల్స్ టైటిల్ పోరు ఆదివారం జరుగనుంది. ఈ టోర్నీ తుదిపోరులో అడుగుపెట్టిన ఏడుసార్లూ విజేతగా నిలిచిన డిఫెండింగ్ చాంపియన్ నొవాక్ జొకోవిచ్‌తో.. తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్ వేటలో ఉన్న ఐదో సీడ్ థీమ్ తలపడనున్నాడు. పదేండ్లలో ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో మూడుసార్లు మాత్రమే సెర్బియా స్టార్ జొకో ఓటమి పాలయ్యాడు. ఈసారి కూడా టైటిల్ సాధించి గ్రాండ్‌స్లామ్‌ల సంఖ్యను 17కు పెంచుకొని నాదల్(19), రోజర్ ఫెదరర్(20)కు మరింత చేరువవ్వాలని పట్టుదలగా ఉన్నాడు. ఈ మ్యాచ్ గెలిస్తే గతేడాది చేజారిన ప్రపంచ అగ్రర్యాంకును నొవాక్ మరోసారి సాధిస్తాడు. మరోవైపు డొమెనిక్ థీమ్(ఆస్ట్రియా) సైతం దూకుడైన ఆటతో సవాల్ విసురుతున్నాడు. సెమీస్‌లో ప్రపంచ అగ్రర్యాంకు ప్లేయర్, స్పెయిన్ బుల్ నాదల్‌ను ఓడించిన థీమ్.. అదే తీరైన ఆటతో డిఫెండింగ్ చాంప్‌కు షాకివ్వాలని కసరత్తులు చేస్తున్నాడు. ఇప్పటి వరకు ఫ్రెంచ్ ఓపెన్లో రెండుసార్లు ఫైనల్ చేరినా నిరాశ ఎదురవడం తో.. ఆస్ట్రేలియా గడ్డపైనే గ్రాండ్‌స్లామ్ టైటిల్ ఖాతా తెరువాలని భావిస్తున్నాడు. మరి జొకో అనుభవం గెలుస్తుందా.. తర్వాతి తరంగా భావిస్తున్న థీమ్ దూకు డు పైచేయి సాధిస్తుందో చూడాలి.

### తండ్రి కల నెరవేరింది

**సోఫియా** కెనిన్.. రష్యాలోని మాస్కోలో 1998లో జన్మించింది. సోవియట్ యూనియన్‌లో అప్పుడున్న పరిస్థితుల వల్ల తన పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉండదేమోనని భావించిన సోఫియా తండ్రి అలెగ్జాండర్ కెనిన్ ఆ తర్వాత కొన్నాళ్లకే కుటుంబంతో సహా శాశ్వతంగా అమెరికాకు వలసవెళ్లాడు. న్యూయార్క్‌లో స్థిరపడి రాత్రివేళల్లో ట్యాక్సీ డ్రైవర్‌గా ఉంటూ పగటి పూట కంప్యూటర్ శిక్షణ, ఇంగ్లిష్ తరగతులకు వెళ్లేవాడు. మూడున్నరేండ్ల వయసులోనే సోఫియాకు టెన్నిస్ రాకెట్ పట్టించి ప్రోత్సహించాడు. చిన్నతనంలో కోచ్‌ల దగ్గర శిక్షణ ఇప్పించినా.. క్రమంగా తానే మార్గనిర్దేశకుడిగా మారాడు. ప్రస్తుతం కెనిన్‌కు ఆయనే కోచ్‌గా ఉన్నాడు. సోఫియా చిన్నతనం నుంచే అంచెలంచెలుగా అన్ని టోర్నీల్లోనూ రాణించింది. ప్రస్తుతం గ్రాండ్‌స్లామ్ టైటిల్ సాధించి.. తనను గొప్పస్థాయిలో చూడాలనుకున్న తండ్రి కలను నెరవేర్చింది.

## క్రీడలకు రూ.2826 కోట్లు

**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌లో భాగంగా 2020-21 ఏడాదికి గాను క్రీడల కోసం రూ.2826.92 కోట్లు కేటాయించింది. శనివారం లోక్‌సభలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ క్రీడలకు చెప్పుకోదగ్గ కేటాయింపులు లేకుండానే సాగింది. గతేడాదితో పోల్చుకుంటే ఈసారి రూ.50 కోట్లు అదనంగా కేటాయింపులు మినహా భారీ మార్పులేమి లేవు. మోదీ సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 'ఖేలో ఇండియా'కు మాత్రం రూ.890.42 కోట్లు కేటాయించింది. గతేడాదితో చూసుకుంటే ఇది రూ.312.42 కోట్లు అధికం. క్రీడాకారులకు ఇచ్చే ప్రోత్సాహకాల కేటాయింపులను రూ.111 కోట్ల నుంచి రూ.70 కోట్లకు తగ్గించారు. ఇక జాతీయ క్రీడాభివృద్ధి నిధి కోసం రూ.50 కోట్లు కేటాయించారు. భారత క్రీడా ప్రాధికార సంస్థ (సాయ్)కు ఈసారి రూ.115 కోట్లు తగ్గించి రూ.500 కోట్లు ఇచ్చారు.

## జయేశ్, జితేందర్‌రెడ్డికి చుక్కెదురు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ ఆట ప్రతినిధి:** తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్(టీవోఏ) ఎన్నికలు ఊహించని మలుపు తిరిగాయి. శనివారం ఒలింపిక్ భవన్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి జస్టిస్ చంద్ర కుమార్ నేతృత్వంలో నామినేషన్ల స్క్రూటిని పూర్తయ్యింది. అనంతరం ఆమోదం పొందిన అభ్యర్థుల జాబితాను సాయంత్రం విడుదల చేశారు. ఇందులో అధ్యక్ష పదవి కోసం పోటీపడ్డ రాష్ట్ర ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి నామినేషన్లు తిరస్కరణకు గురికాగా, ప్రొఫెసర్ కే రంగారావు ఆమోదం పొందారు. దీంతో ఆయన ఏకగ్రీవ ఎన్నికకు దాదాపు మార్గం సుగమమైందని చెప్పొచ్చు. నామినేషన్ తిరస్కరణ విషయంలో జయేశ్ వర్గం కోర్టును ఆశ్రయించబోతున్నట్లు తెలిసింది. టీవోఏ ఎన్నికల్లో జరుగుతున్న పరిణామాలపై ఆదివారం మీడియా సమావేశం ఏర్పాటు చేయబోతున్నట్లు రాష్ట్ర హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు పేర్కొన్నారు.

## పాండ్యా ఔట్

**న్యూఢిల్లీ:** వెన్ను నొప్పితో బాధపడుతున్న టీమ్‌ఇండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా న్యూజిలాండ్ పర్యటనకు దూరమయ్యాడు. 'త్వరలో న్యూజిలాండ్‌తో జరుగనున్న టెస్టు సిరీస్‌కు పాండ్యా దూరమయ్యాడు. ఎన్‌సీఏ ఫిజియో ఆశిష్ కౌశిక్‌తో కలిసి లండన్ వెళ్లిన పాండ్యా వెన్నెముక సర్జన్ జేమ్స్ అలీబోన్ వద్ద ప్రత్యేక చికిత్స తీసుకుంటున్నాడు.



బాన్సువాడలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న స్పీకర్ పోచారం

## క్యాంపు ఆఫీస్‌లతో ప్రజల వద్దకే పాలన

స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

**బాన్సువాడ రూరల్:** రాష్ట్రప్రభుత్వం ప్రజల వద్దకే పాలనను తీసుకొచ్చిందని స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, జెడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ, జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే, కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ శ్వేతారెడ్డితో కలిసి శనివారం ప్రారంభించారు. క్యాంపు కార్యాలయాల ద్వారా ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉంటారని పోచారం చెప్పారు. అంతకుముందు ఆయన హోమం, యజ్ఞంలో సతీసమేతంగా పాల్గొన్నారు.



సిద్దిపేట జిల్లా బక్రిచెప్యాలలో డబుల్ బెడ్‌రూం ఇంటిని ప్రారంభిస్తున్న మంత్రి హరీశ్‌రావు

## పేదలందరికీ డబుల్ ఇండ్లు

మంత్రి తన్నీరు హరీశ్‌రావు

**సిద్దిపేట కలెక్టరేట్, నమస్తే తెలంగాణ:** పేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టించి ఇస్తున్నామని మంత్రి హరీశ్‌రావు చెప్పారు. శనివారం సిద్దిపేటలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. సిద్దిపేట అర్బన్ మండలం బక్రిచెప్యాలలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను ప్రారంభించి గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జగ్జీవన్‌రామ్‌భవన్‌లో 750 మంది రైతులకు పాసుపుస్తకాలు, కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయా సమావేశాల్లో మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ నెల రోజుల్లో సిద్దిపేటకు కాళేశ్వరం నీళ్లు వస్తాయని తెలిపారు. మంత్రి వెంట జెడ్పీచైర్‌పర్సన్ రాధాశర్మ తదితరులు ఉన్నారు.



కరీంనగర్ కలెక్టరేట్‌లో శనివారం బీసీ సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్ పలువురికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..తెలంగాణ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పారు.
- కరీంనగర్ కార్పొరేషన్, నమస్తే తెలంగాణ

# జన జాతర

## వనదేవతల దర్శనానికి పోటెత్తిన భక్తులు
## ముందస్తు మొక్కులతో కిక్కిరిసిన మేడారం
## అమ్మవార్లను దర్శించుకున్న 1.50 లక్షల మంది



మేడారం సమ్మక్క, సారలమ్మ అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో భక్తజనం

**వరంగల్ ప్రధాన ప్రతినిధి, నమస్తే తెలంగాణ / తాడ్వాయి:** సమ్మక్క-సారలమ్మ దర్శనానికి వస్తున్న భక్తులతో మేడారం జనజాతరను తలపిస్తున్నది. శనివారం వివిధ ప్రాంతాల నుంచి సుమారు లక్ష యాభై వేల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారు. జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరిస్తూ, అమ్మవార్ల గద్దెల వద్దకు చేరుకుని గిరిజన సంప్రదాయ పద్ధతుల్లో పసుపు, కుంకుమ, ఎత్తుబెల్లం, కొత్త వస్త్రాలు, పూలు, పండ్లు సమర్పించి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకుంటున్నారు. భక్తులరాక పెరుగుతుండడంతో జాతర పరిసరాల్లో ఇబ్బందులు కలుగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

**దేశంలోని గిరిజన ప్రజాప్రతినిధులకు ఆహ్వానం**

మేడారం జాతరకు దేశంలోని ఆదివాసీ, గిరిజన మంత్రులు, ఎంపీలకు రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానాలు పంపించింది. ఈ నెల 5 నుంచి 8 వరకు జరిగే మహాజాతరను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం రూ.75 కోట్లు విడుదల చేసింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా సమ్మక్క-సారలమ్మ జాతర నిర్వహించడమే కాకుండా జాతరకు జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతిని తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేస్తున్నది. ఇందులో భాగంగానే జాతీయస్థాయి ఆదివాసీ, గిరిజన ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలు పంపించామని ఏటూరునాగారం ఐటీడీఏ పీవో చక్రధర్‌రావు 'నమస్తే తెలంగాణ'కు చెప్పారు. జాతర ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంలో ఆదివాసీ, గిరిజన సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా కళారూపాల ప్రదర్శనను ఏర్పాటు చేశామన్నారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌తోపాటు ఈశాన్య రాష్ట్రాల నుంచి కళాకారులు మేడారం వస్తున్నట్టు కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ నుంచి సమాచారం ఉన్నదని ఐటీడీఏ పీవో వివరించారు. కాగా, తక్కువ సమయంలో మేడారం వెళ్లిరావాలనుకునే భక్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం హెలిక్యాప్టర్ సేవలను అందుబాటులో ఉంచింది. ఇప్పటికే మేడారం పోలీస్ క్యాంప్ ప్రాంగణంలో రెండు హెలిప్యాడ్లను సిద్ధం చేయగా, ప్రైవేట్ చాపర్లు నిలించేందుకు మేడారానికి మూడు కిలోమీటర్ల దూరంలో పగిడాపూర్-ఎల్బాక వద్ద రెండు హెలిప్యాడ్లను సిద్ధం చేస్తున్నది.

### 7న గవర్నర్, సీఎం కేసీఆర్ రాక

ఈ నెల 7న గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్, ముఖ్యమంత్రి కేసీఆర్ మేడారాన్ని సందర్శించి వన దేవతలకు మొక్కులు చెల్లించనున్నట్టు మంత్రులు తెలిపారు. 7న ఉదయం సీఎం రామగుండంలో నీటిని విడుదల చేసిన అనంతరం ఉదయం 10.30 గంటలకు మేడారం చేరుకుంటారని తెలిపారు. గవర్నర్ పర్యటన సమయం ఖరారు కావల్సి ఉందని పేర్కొన్నారు.

### జాతర ఏర్పాట్లు బాగున్నాయి

మంత్రులు ప్రశాంత్‌రెడ్డి, ఎర్రబెల్లి, సత్యవతి



మేడారంలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు. వేదికపై మంత్రులు ప్రశాంత్‌రెడ్డి, సత్యవతితోపాటు పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

**ములుగు జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ:** మేడారం జాతర ఏర్పాట్లు బ్రహ్మాండంగా ఉన్నాయని రోడ్లు, భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు సీఎం కేసీఆర్ ఆదేశాలతో రూ.800 కోట్లతో రహదారులు అభివృద్ధి చేస్తున్నామన్నారు. మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోత్ కవిత, రైతు సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డితో కలిసి హైదరాబాద్ నుంచి మేడారం వరకు రోడ్లను పరిశీలించారు. అనంతరం మేడారంలో ఆర్టీసీ బస్సుస్టేషన్, మీడియా పాయింట్ ప్రారంభించి, తల్లుల దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ నుంచి వరంగల్, మహబూబాబాద్ నుంచి నర్సంపేట, వరంగల్ నుంచి మేడారం, వరంగల్ నుంచి భూపాలపల్లికి చేపట్టిన రోడ్లను పరిశీలించామన్నారు. అనంతరం మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. జాతరకు వచ్చే ఏ ఒక్క భక్తుడికి ఇబ్బంది కలగొద్దని సీఎం ఆదేశించారని తెలిపారు. ఆదివాసీల సంప్రదాయాలను గౌరవిస్తూ పూజారుల మనోభావాలకు భంగం కలగకుండా జాతరను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఆర్టీసీ ఎండీ సునీల్‌శర్మ, ఈఎన్సీ గణపతిరెడ్డి, ఎమ్మెల్యే సీతక్క, కలెక్టర్లు కర్ణన్, వెంకటేశ్వర్లు, నోడల్ ఆఫీసర్ గౌతం, ఐటీడీఏ పీవో చక్రధర్‌రావు పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లా రఘునాథపురంలో ఆవుదూడకు టీకా వేస్తున్న మంత్రి తలసాని

## పాడి పరిశ్రమకు పెద్దపీట

మంత్రి తలసాని

**రాజాపేట:** రాష్ట్రంలో పాడి సంపద పెంపును ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం రఘునాథపురంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ, జియో ట్యాగింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గత పాలకులు పాడి పరిశ్రమ అభివృద్ధిని పట్టించుకోలేదని, తెలంగాణ ప్రభుత్వం పాడి రంగ అభివృద్ధి కోసం వేల కోట్ల నిధులు కేటాయిస్తున్నదన్నారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు.

## సమత కుటుంబానికి మూడెకరాల భూమి

**ఖానాపూర్ రూరల్:** ఇటీవల ఆసిఫాబాదు జిల్లాలో లైంగికదాడి, హత్యకు గురైన సమత కుటుంబానికి రాష్ట్రప్రభుత్వం మూడెకరాల భూమిని కేటాయించింది. శనివారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం పాతయెల్లాపూర్ శివారులోని 108 సర్వే నంబర్‌లో కేటాయించిన భూమిని తాసిల్దార్ నారాయణ పరిశీలించారు. సోమవారం సమత కుటుంబసభ్యులకు భూమిపత్రాలు అందజేయనున్నారు.

# పేదపిల్లలకు ఉచిత వైద్యం ఆదర్శనీయం

- గుండె చికిత్సాశిబిరాలు విస్తరించాలి
- మంత్రి ఈటల రాజేందర్




కరీంనగర్ జిల్లా నగునూర్‌లోని ప్రతిమ మెడికల్ కళాశాలలో మాట్లాడుతున్న మంత్రి ఈటల

**కరీంనగర్ రూరల్:** చిన్నారులకు ఉచితంగా గుండె శస్త్ర చికిత్సలు చేయడం ఆదర్శనీయమని ఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. కరీంనగర్‌రూరల్ మండలం నగునూర్‌లోని ప్రతిమ మెడికల్ కళాశాలలో ప్రతిమ ఫౌండేషన్, హీలింగ్ లిటిల్ హార్ట్స్ లండన్ సంయుక్త ఆధ్వర్యంలో గత నెల 26 నుంచి ఈ నెల 1 వరకు గుండె శస్త్రచికిత్స శిబిరం నిర్వహించారు. 90 మంది పేదపిల్లలకు ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి మంత్రి ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ఉచిత గుండె చికిత్సలు నిర్వహిస్తూ ప్రతిమ ఫౌండేషన్, హీలింగ్‌హార్ట్స్ లండన్ సంస్థలు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. గుండెశస్త్రచికిత్స శిబిరాలను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమణ దన్నపునేని, జెడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, నగర మేయర్ సునీల్‌రావు, ప్రతిమ వైద్యశాల సీఈవో రాంచంద్రరావు, వైద్య కళాశాల డీన్ డాక్టర్ వివేకానంద, డాక్టర్ రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట రేంజ్ పరిధిలోని వటువర్లపల్లి, దోమలపెంట సమీపంలో అక్కమహాదేవి బిలం మార్గంలో శనివారం ప్రమాదవశాత్తు నల్లమల అడవికి నిప్పంటుకున్నది. విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమై మంటలను అదుపులోకి తెచ్చారు. యాత్రికులెవరైనా కాలుతున్న బీడీ, సిగరెట్ అడవిలో పడేయడంతో మంటలు చెలరేగినట్టు భావిస్తున్నామని అటవీశాఖ అధికారులు చెప్పారు. - అమ్రాబాద్ రూరల్



సీఎం కేసీఆర్‌కు మన్యంకొండ ఆలయ చిత్రపటాన్ని అందజేస్తున్న మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, ఇంద్రకరణ్‌రెడ్డి



మంత్రి కే తారకరామారావుకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## మన్యంకొండ బ్రహ్మోత్సవాలకు రండి

సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ను ఆహ్వానించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ/మహబూబ్‌నగర్ రూరల్:** తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన మహబూబ్‌నగర్ జిల్లాలోని మన్యంకొండ బ్రహ్మోత్సవాలకు రావాలని శనివారం ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌ను మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ ఆహ్వానించారు. బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని మంత్రి కేటీఆర్‌కు కూడా ఆహ్వానపత్రికను అందజేశారు.

## బీసీలకు ప్రాధాన్యంపై ధన్యవాదాలు

మంత్రి కేటీఆర్‌ను కలిసిన బీసీ సంఘాల ప్రతినిధులు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** మున్సిపల్ ఎన్నికల్లో బీసీలు, ఎంబీసీ కులాలకు పెద్దఎత్తున ప్రాతినిధ్యం కల్పించడంపై బీసీ సంఘాల ప్రతినిధులు టీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే తారకరామారావుకు ధన్యవాదాలు తెలిపారు. శనివారం ప్రగతిభవన్‌లో ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో బీసీ సంఘాల ప్రతినిధులు కేటీఆర్‌ను కలిశారు. 70 ఏండ్లలో పార్టీలు బీసీ కులాలకు కనీసం వార్డు సభ్యులుగా కూడా అవకాశం ఇవ్వలేదని.. టీఆర్‌ఎస్ ప్రభుత్వం మాత్రం ఏకంగా చైర్‌పర్సన్లు, మేయర్లుగా అవకాశం ఇచ్చిందని తెలిపారు. సీఎం కేసీఆర్ సామాజిక న్యాయానికి అత్యంత ప్రాధాన్యమిచ్చారని తెలిపాయి. సీఎం కేసీఆర్ ఇచ్చినమాట నిలబెట్టుకున్నారని కొనియాడారు. కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, జాతీయ ఎంబీసీ సంఘం అధ్యక్షుడు కేసీ కాళప్ప, విజయ్ భాస్కర్‌గౌడ్, ప్రేమ్‌లాల్, మల్లికార్జున ఖడ్డే, శ్రీనివాస్, బీసీ సంఘాల ప్రతినిధులు ఉన్నారు.



ప్రగతిభవన్‌లో మంత్రి కే తారకరామారావును కలిసిన బీసీ సంఘాల నేతలు. చిత్రంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కూడా ఉన్నారు.





శనివారం హెచ్ఐసీసీలో అత్యాధునిక ఇంటర్వెన్షనల్ పల్మనాలజీపై అంతర్జాతీయ సదస్సు బ్రాంకస్ 2020ని ప్రారంభిస్తున్న గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్

## ఇంటర్వెన్షనల్ పల్మనాలజీలో మరో విప్లవం

దేశంలోనే మొదటిసారి యశోద హాస్పిటల్స్‌లో సేవలు

**నమస్తే తెలంగాణ, హెల్త్ డెస్క్:** శ్వాసకోశ వ్యాధులకు ఓపెన్ సర్జరీ అవసరం లేకుండా చిన్న గాటుతోనే చికిత్సలు అందించగలుగుతుంది ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ. ఇందులో ఇప్పుడు మరో ముందడుగు పడింది. దేశంలోనే మొదటిసారిగా ఎంఫసీమా వ్యాధికి మరో అత్యాధునిక చికిత్సను యశోద హాస్పిటల్స్ అందుబాటులోకి తెచ్చింది. దీర్ఘకాలం పొగతాగడం వల్ల పాడైపోయిన ఊపిరితిత్తులకు కొత్త ఊపిరులూదే ఈ కొత్త చికిత్సే ఇంటర్వెన్షనల్ బ్రాంకోస్కోపిక్ థర్మల్ వేపర్ అబ్లేషన్ (బీటీవీఏ). శనివారం హెచ్ఐసీసీలో అత్యాధునిక ఇంటర్వెన్షనల్ పల్మనాలజీపై అంతర్జాతీయ సదస్సు బ్రాంకస్ 2020ని, బీటీవీఏను గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. పల్మనాలజీలో ఎప్పటికప్పుడు అత్యాధునిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తున్న యశోద హాస్పిటల్స్ వైద్యరంగంలో తెలంగాణను ముందువరుసలో నిలిపిందని చెప్పారు. యశోద హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జీఎస్ రావు మాట్లాడుతూ.. మహమ్మారిలా పరిణమిస్తున్న ఊపిరితిత్తుల వ్యాధులకు మరింత సమర్థవంతంగా చికిత్స అందించే ఉద్దేశంతో యశోద హాస్పిటల్స్ ఎప్పటికప్పుడు నూతన పరికరాలను, చికిత్స పద్ధతులను తీసుకువస్తున్నదని చెప్పారు. మే నెలలో మరో ప్రపంచస్థాయి వైద్యపరికరాన్ని అందుబాటులోకి తీసుకురాబోతున్నదని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ పల్మనాలజిస్ట్ డాక్టర్ హరికిషన్, యశోద హాస్పిటల్స్ డైరెక్టర్ పవన్ గోరుకంటి తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక కేంద్రంగా ‘కాళేశ్వరం’

- ప్రాజెక్టు పరీవాహక ప్రాంతాలను అభివృద్ధి చేయండి
- రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించండి
- అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి కేసీఆర్



కేంద్ర బడ్జెట్, రాష్ట్రంలో పర్యాటకరంగ అభివృద్ధిపై సమీక్ష నిర్వహిస్తున్న సీఎం కేసీఆర్. చిత్రంలో ప్రభుత్వ ముఖ్యసలహాదారు రాజీవ్‌శర్మ, సీఎస్ సోమేశ్‌కుమార్, ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి రామకృష్ణ, సీఎంవో ముఖ్యకార్యదర్శి నర్సింగ్‌రావు, కార్యదర్శి స్మితాసబర్వాల్ తదితరులు ఉన్నారు.

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన బరాజ్‌లు, రిజర్వాయర్లు, పంపుహౌజ్‌లను కలుపుతూ ప్రాజెక్టు పరీవాహక ప్రాంతాలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యాటకానికి అనువైనప్రాంతాలను ఎంపిక చేసి, అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. రాష్ట్రంలో పర్యాటకరంగ అభివృద్ధిపై శనివారం ప్రగతిభవన్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్‌శర్మ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణ, సీఎం ముఖ్యకార్యదర్శి నర్సింగ్‌రావు, కార్యదర్శి స్మితాసబర్వాల్, ప్రత్యేక కార్యదర్శి భూపాల్ రెడ్డి, పర్యాటకాభివృద్ధి సంస్థ ఎండీ మనోహర్, కాళేశ్వరం ఈఎన్సీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన బరాజ్‌ల వల్ల వందల కిలోమీటర్ల మేర గోదావరి నిత్యం జలకళ ఉట్టి పడుతున్నదన్నారు. ఏడాది పొడవునా నది, కాల్వల్లో నీరు నిల్వ ఉంటుండంతో బోటింగ్‌కు అవకాశం ఉంటుందని.. నదికి రెండువైపులా దాల్‌లేక్ మాదిరిగా ఆకర్షణీయమైన చెట్లు పెంచవచ్చని అధికారులకు సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని బరాజ్‌లు, రిజర్వాయర్లు, పంపుహౌస్‌ల వద్ద కావాల్సినంత ప్రభుత్వస్థలం ఉన్నది.. అక్కడ బృందావన్ గార్డెన్‌వంటి ఫౌంటేన్ మ్యూజికల్ వాటర్‌పార్కులు ఏర్పాటుచేయవచ్చు అని తెలిపారు. ‘కాళేశ్వరంతోపాటు తుపాకులగూడెం, దుమ్ముగూడెం బరాజ్‌లు కూడా నిర్మితమవుతున్నాయి. వీటికి ఆనుకొనే బాసర, ధర్మపురి, కాళేశ్వరం, గూడెం సత్యనారాయణస్వామి, కోటిలింగాల, పర్ణశాల, భద్రాచలం పుణ్యక్షేత్రాలున్నాయి. రామగుండం, మంచిర్యాలల్లో బొగ్గు గనులున్నాయి. ఓపెన్ కాస్ట్, అండర్‌గ్రౌండ్ గనుల్లో బొగ్గు ఉత్పత్తిని, పంపుహౌస్‌ల పనితీరును పర్యాటకులకు చూపించవచ్చు. రామగుండం, జైపూర్‌లో విద్యుత్‌ఉత్పత్తి ప్లాంట్లనూ సందర్శనీయంగా తీర్చిదిద్దవచ్చు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని పర్యాటకకేంద్రాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి’ అని సీఎం చెప్పారు.



సన్‌షైన్ దవాఖాన ఆధ్వర్యంలో మాదాపూర్‌లోని సైబర్ కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం ఏర్పాటు చేసిన ఆర్థోబోటిక్ 4వ ఎడిషన్‌లో రోబో ఆర్థోబోటిక్‌ను వైద్యారోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ ప్రారంభించారు. మోకాలు మార్పిడి చికిత్సకు సన్‌షైన్ దవాఖాన ఉత్తమ సేవలను అందిస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్, సన్‌షైన్ హాస్పిటల్స్ చైర్మన్ గురువారెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్‌రంజన్, రాజ్యసభ సభ్యుడు కేవీపీ రాంచందర్‌రావు, టెన్నిస్ క్రీడాకారిణి పీవీ సింధు, సినీనటుడు తనికెళ్ల భరణి, దర్శకుడు అశ్వనీదత్ పాల్గొన్నారు. - మాదాపూర్

## ‘కరోనా’పై ఆందోళన వద్దు

- గాంధీలో ట్రయల్ పరీక్షలు పూర్తి
- హెల్త్ బులెటిన్ విడుదల చేసిన మంత్రి ఈటల రాజేందర్
- హైదరాబాద్‌లో 18కి చేరిన అనుమానితుల సంఖ్య

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** కరోనా వైరస్ పట్ల ఆందోళన చెందాల్సిన పనిలేదని, ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక్క పాజిటివ్ కేసు కూడా నమోదుకాలేదని వైద్యారోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ తెలిపారు. హైదరాబాద్‌లో కరోనా వైరస్ పరీక్షలు నిర్వహించేందుకు కేంద్రం కిట్స్ పంపిందని, వారి సూచనల మేరకు శనివారం ట్రయల్స్ పరీక్షలు నిర్వహించారని చెప్పారు. సోమవారం నుంచి పూర్తిస్థాయిలో కరోనా పరీక్షలు హైదరాబాద్‌లోనే నిర్వహిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కరోనా వైరస్‌కు సంబంధించి హెల్త్ బులెటిన్‌ను మంత్రి ఈటల శనివారం మీడియాకు విడుదలచేశారు. ఇప్పటివరకు అనుమానితులుగా 18 మంది చేరగా.. 11 మందిలో వైరస్ నిర్ధారణ కాలేదని, మరో ఏడుగురి పరీక్షల ఫలితాలు రావాల్సి ఉన్నదన్నారు. కరోనాపై అనుమానాల నివృత్తికి 24 గంటల కాల్‌సెంటర్ (040-24651119) ఏర్పాటు చేశామని మంత్రి చెప్పారు.

### ఢిల్లీకి ట్రయల్స్ నివేదికలు

గాంధీ దవాఖానలో శుక్రవారం నుంచి కరోనా ట్రయల్ పరీక్షలు కొనసాగుతున్నట్టు వైస్‌ప్రిన్సిపాల్, మైక్రోబయాలజి విభాగాధిపతి డాక్టర్ నాగమణి తెలిపారు. శుక్రవారం జరిపిన ట్రయల్స్ నివేదికలను ఢిల్లీకి పంపినట్టు చెప్పారు.

### మరో మూడు అనుమానిత కేసులు

హైదరాబాద్‌లో మరో మూడు కరోనా అనుమానిత కేసులు నమోదైనట్టు వైద్యాధికారులు తెలిపారు. చైనాలో వైద్యవిద్య అభ్యసిస్తున్న వ్యక్తితోపాటు మరో ఇద్దరు ఇటీవల నగరానికి వచ్చారు. ఈ ముగ్గురు తీవ్ర జలుబు, జ్వరంతో బాధపడుతూ ముందు జాగ్రత్త చర్యగా నల్లకుంట ఫీవర్ దవాఖానలో చేరారు. శాంపిల్స్‌ను పుణెకు పంపనున్నట్టు వైద్యులు తెలిపారు.



ఎమ్మెల్యే రోజా విసిరిన గ్రీన్‌చాలెంజ్‌ను స్వీకరించిన ఏపీ డిప్యూటీ సీఎం పుష్ప శ్రీవాణి శనివారం కురుపాం నియోజకవర్గంలోని చినమేరంగిలో మొక్కనాటుతున్న దృశ్యం.

## కేంద్రం వాటాలో కోత

మూడోపేజీ తరువాయి...

వృద్ధిరేటును నమోదు చేసుకున్నట్టు డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ (అర్థ గణాంకశాఖ) తాజాగా వెల్లడించిన విషయం తెలిసిందే. వచ్చే ఆర్థిక సంవత్సరం 2020-21లోనూ తెలంగాణ దూకుడు ప్రదర్శించే అవకాశమున్నదని ఆర్థిక సంఘం తెలిపింది. వచ్చే సంవత్సరం అన్ని రాష్ట్రాలకు కలిపి సగటు 11శాతం లోపే ఉంటుందని అంచనా వేసింది. అందులో తెలంగాణ జీఎస్డీపీ మాత్రం 11.3 శాతాన్ని మించుతుందని విశ్లేషించింది. వాస్తవానికి 2018-19 ఆర్థిక సంవత్సరంలో వివిధ రంగాల్లో రాష్ట్రం మొత్తం సంపద రూ.8,66,688 కోట్లకు పెరిగింది. 2014-15లో 12శాతం ఉన్న జీఎస్డీపీ వృద్ధిరేటు 2015-16లో 14.2గా, 2016-17లో 14.2 శాతంగా, 2017-18లో 14.3 శాతంగా ఉండగా, ఈసారి 14.8 శాతానికి పెరిగింది. అసలు ఒక రాష్ట్రం అభివృద్ధికి జీఎస్డీపీనే ప్రధాన ప్రాతిపదికగా తీసుకుంటాం. దానిని అనుసరించే రెవెన్యూ రాబడులు, ఖర్చులు, పెట్టుబడి వ్యయం అన్నింటినీ అంచనా వేస్తారు. ప్రాథమిక రంగం వ్యవసాయ అనుబంధ రంగాల్లో 10.9 శాతం, ద్వితీయ శ్రేణిరంగం కింద పరిశ్రమలు, విద్యుత్ ఉత్పత్తి, నిర్మాణరంగంలో 14.9 శాతం వృద్ధిరేటు నమోదు చేసుకోగా, సేవా రంగం (టర్షియరీ సెక్టార్)లో 19.8 శాతం వృద్ధిరేటు నమోదు చేసుకున్నది. గత ఏడాది అంచనాల ప్రకారం రాష్ట్ర జీడీపీ ప్రస్తుత ధరల వద్ద 10.3 శాతానికి పెరిగింది. అదే సమయంలో జాతీయ జీడీపీ 6.8 శాతంగానే ఉన్నది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో అర్థ గణాంకశాఖ ముందస్తు అంచనాల ప్రకారం రాష్ట్ర మొత్తం సంపద ప్రస్తుత ధరల వద్ద రూ.8,65,688 కోట్లకు పెరిగింది. గత ఏడాది ఇదే సమయానికి రూ.7,53,804 కోట్లుగా ఉన్న సంపద అదనంగా, 1,13,071 కోట్లు పెరిగింది. ఇది మొత్తం జాతీయ సంపదలో 4.43 శాతంగా ఉన్నది. జీఎస్డీపీ ప్రస్తుత ధరల వద్ద రూ.8,66,875 కోట్లుగా ఉండగా, జాతీయస్థాయిలో జీడీపీ రూ.1,90,53,967 కోట్లుగా ఉంటుందని 2018-19 ముందస్తు అంచనాల్లో వెల్లడైంది. తెలంగాణ సంపద వృద్ధిరేటు 15 శాతంగా ఉండగా, జాతీయస్థాయిలో వృద్ధిరేటు 11.5 శాతంగా మాత్రమే ఉన్నది. ఇక 2011- 12 స్థిర ధరల వద్ద రాష్ట్ర మొత్తం సంపద రూ.6,25,003 కోట్లు కాగా, జాతీయ సంపద రూ.1,41,00,119 కోట్లుగా ఉన్నది. స్థిర ధరల వద్ద రాష్ట్ర సంపద వృద్ధిరేటు 10.3 శాతం కాగా, జాతీయస్థాయిలో అది 6.8 శాతంగా మాత్రమే ఉన్నది. రాష్ట్రంలో వ్యవసాయం, ఉద్యానవనం, మత్స్య సంపద, భూగర్భ వనరులు, పారిశ్రామిక ప్రగతి, ఉత్పత్తి, రవాణారంగం, సొంతపన్నుల రాబడి తదితర విషయాలను పరిగణనలోకి తీసుకొని రాష్ట్ర సంపదను లెక్కిస్తారు.

### మళ్లీ కాళేశ్వరం ఊసెత్తని బడ్జెట్

సాగునీటిరంగంలో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణకు కేంద్ర సర్కార్ మరోసారి మొండిచేయి చూపింది. తెలంగాణలో ఏకంగా 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి జాతీయహోదా డిమాండ్‌ను ఈసారి కూడా పక్కనపెట్టింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి జాతీయహోదా ఇవ్వాలంటూ సీఎం కేసీఆర్, టీఆర్‌ఎస్ ఎంపీలు అనేకసార్లు ప్రధానితోసహా కేంద్రప్రభుత్వాన్ని కోరారు. కనీసం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికైనా జాతీయహోదా ఇవ్వాలని కేంద్రం ఎదుట తెలంగాణ ప్రతిపాదన ఉంచింది. దేనికీ హోదా ఇవ్వకుండా కేంద్రం వివక్ష కొనసాగింది.

### కాళేశ్వరాన్ని విస్మరించడం విచారకరం: మంత్రి నిరంజన్‌రెడ్డి

తెలంగాణలో దాదాపు 70 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు మూడేండ్ల రికార్డు సమయంలోనే నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయహోదాతోపాటు ఇతర సహాయ సహకారాల గురించి బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం విచారకరమని మంత్రి నిరంజన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

## రుణమాఫీ నష్టదాయకం అనడం సరికాదు

తెలంగాణ రుణ విమోచన కమిషన్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** వ్యవసాయరంగానికి ఉచితాలు, రుణమాఫీలు ప్రకటించడం మంచిదికాదంటూ ఆర్థికసర్వేలో పేర్కొనడం పట్ల తెలంగాణ రుణ విమోచన కమిషన్ అభ్యంతరం వ్యక్తంచేసింది. రాష్ట్ర ప్రభుత్వాల పూచీకత్తుపై రిజర్వుబ్యాంకు, సంబంధిత బ్యాంకులు సహకరించి, పాతరుణాలతో సంబంధం లేకుండా కొత్త రుణాలు పంపిణీచేస్తే.. రుణమాఫీల వల్ల రైతులకు ఉపశమనం కలుగుతుందని కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, సభ్యులు పాకాల శ్రీనివాసరావు, కవ్వ లక్ష్మారెడ్డి శనివారం ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. రైతాంగ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి అనేక మార్గాలున్నాయని, వీటిని కేంద్రం అమలుచేయాలని కోరారు. రాష్ట్రంలో అమలుచేస్తున్న రైతుబంధు, రైతుబీమా పథకాలను కేంద్రం దేశవ్యాప్తంగా అమలుచేయాలని సూచించారు.

## ఐఐటీ-జేఈఈ విద్యార్థులకు ఉచితంగా టెస్ట్ పేపర్లు, కీ

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఐఐటీ-జేఈఈ ఫోరం, ప్రముఖ ఐఐటీ శిక్షణా సంస్థలు సంయుక్తంగా రూపొందించిన జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్-2020 గ్రాండ్ టెస్ట్‌పేపర్లు, కీలను విద్యార్థులకు ఉచితంగా అందజేస్తున్నట్టు ఐఐటీ-జేఈఈ ఫోరం కన్వీనర్ కే లలిత్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జేఈఈ (మెయిన్)-2020కు సంబంధించిన 10 గ్రాండ్ టెస్ట్‌పేపర్లు, కీతోసహా, అడ్వాన్స్‌డ్ పరీక్షకు సంబంధించిన ఐదు గ్రాండ్‌టెస్ట్‌ల పేపర్-1, పేపర్-2, కీతోపాటు విద్యార్థుల అవగాహన కోసం మొబైల్ వెర్షన్ ద్వారా సాఫ్ట్‌కాపీని వాట్సప్ ద్వారా సోమవారం నుంచి అందిస్తున్నట్టు పేర్కొన్నారు. అభ్యర్థులు 9849016661 నంబర్‌కు ‘గ్రాండ్ టెస్ట్’ అని టైప్‌చేసి వాట్సప్ చేయాలని సూచించారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనాల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
ఇంజినీర్-ఇన్-చీఫ్ (R&B) స్టేట్ రోడ్స్: 1920/ 2వ పిలుపు/ENC (R&B)/DCE (R) EE-R/ DEE-7/AEE2/2020 తేదీ: 30-01-2020
1. NIT నం. 1920/2వ పిలుపు/ENC (R&B)/ DCE (R)/EE-R/DEE-7/ AEE2/2020, తేదీ:30-01-2020 ప్రకారం (R&B) శాఖ యొక్క నాన్ ప్లాన్ (నిజామాబాద్ జిల్లాకు సంబంధించి 4 పనులు మరియు కామారెడ్డి జిల్లాకు సంబంధించి 3 పనులు) క్రింద 7 పనుల కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి.2. టెండరుదార్లు టెండరు షెడ్యూళ్ళను ఇ-మార్కెట్ ప్లేస్ అనగా https://tenders.telangana.gov.in నుండి 3-2-2020న మ.3.00 గం. నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. టెండర్ల స్వీకరణకు ఆఖరి తేదీ: 10-02-2020న లేదా ఆలోగా మ. 3.30 గం. వరకు. తదుపరి వివరాలను ఇ- ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా https://tenders.telangana.gov.in వద్ద చూడవచ్చును.
RO.No.08/02 - DP/CL/Advt/1/2019-20 Dt:01.02.2020 సం/- ఇంజినీర్ -ఇన్-చీఫ్ (R&B) స్టేట్ రోడ్స్ & CRN

తెలంగాణ ప్రభుత్వం
ప్రజారోగ్యం మరియు మున్సిపల్ ఇంజినీరింగ్ శాఖ
No. SE/PH/WGL/Mandamarry/MPty/DMFT/2019-2020/1212, ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన తేది: 31-01-2020
పని పేరు: 1) DMFT నిధుల క్రింద మందమర్రి మున్సిపాలిటీలో ఒర్రెగడ్డ (Orregadda) వద్ద KCR పార్క్ యొక్క బ్యాలన్స్ డెవలప్‌మెంట్ వంటి అర్బన్ ప్రాంతాల అభివృద్ధి. ECV: రూ. 125.23 లక్షలు. స్వీకరణకు ఆఖరి తేదీ, సమయం: 12-02-2020, సా|| 5.00 గం. సంప్రదించు నంబర్లు: 9000103966 (Dy. EE), 9394223281 (Tech. ఆఫీసర్). తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.tender.telangana.gov.inలో చూడవచ్చును. సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్ (A/c),
DIPR RO.No. 10/02-DP/CL/ADVT/1/2019-20, Dt: 01-02-2020 PH సర్కిల్, వరంగల్

మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం: ఖమ్మం
ROC No. DB/KMC/63/EOI/2020, ఆసక్తి వ్యక్తీకరణ (EOI) తేది: 28-01-2020
అర్హతగల ఏజెన్సీలు/సంస్థలు/కన్సల్టెన్సీలు వ్యవహరిస్తున్న వాటి నుండి BOOT ప్రాతిపదికన ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో బస్టాండ్ వద్ద (i) బస్ షెల్టర్స్ నిర్మాణం (ii) ఎలివేటర్ (లిఫ్ట్)తో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కొరకు కమిషనర్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌వారు ఆసక్తి వ్యక్తీకరణ (EOI) కోరుచున్నారు.

| క్ర.సం. | ఈవెంట్ వివరణ | తేదీలు |
|---|---|---|
| 1. | EOI డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది | 31-01-2020, ఉ|| 10.30 గం. |
| 2. | EOI డౌన్‌లోడింగ్ ముగింపు తేది | 10-02-2020, సా|| 4.00 గం. |
| 3. | సీల్డ్ కవర్‌లో EOI దాఖలుకు ఆఖరి తేదీ, సమయం | 10-02-2020, సా|| 4.30 గం.వరకు |

విడి కవర్లలో సీల్ చేసిన సాంకేతిక బిడ్, ఆర్థిక బిడ్‌లను కమిషనర్ ఛాంబర్‌లోగల EOI బాక్స్‌లో 10-02-2020న సా|| 4.30 గం.లోగా వేయాలి మరియు అవి 10-02-2020న సా|| 5.00 గంటలకు తెరువబడతాయి. ఐటమ్‌ల వివరణ, నిబంధనల కొరకు http://khammamcorporation.telangana.gov.inకు లాగాన్ చేయండి.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్,
DIPR RO.No. 12/02-PP/CL/ADVT/1/2019-20, Dt: 01-02-2020 ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్

## మేడారం జాతరకు హెలికాప్టర్ ప్యాకేజీ

- ఒక్కరికి రూ.30 వేలు.. ఆరుగురికి రూ.1.2 లక్షలు
- నేడు ప్రారంభించనున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** మేడారం జాతరకు వెళ్లే భక్తుల కోసం తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ హెలికాప్టర్ ప్యాకేజీని తీసుకువచ్చింది. హైదరాబాద్-మేడారం-హైదరాబాద్‌గా పిలిచే ఈ ప్యాకేజీని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆదివారం ఉదయం 8 గంటలకు బేగంపేట పాతఎయిర్‌పోర్టులో ప్రారంభించనున్నారు. ఆరుగురు ప్రయాణించేందుకు వీలుగా ఉన్న ఈ హెలికాప్టర్‌లో ఒక్కొక్కరికి టికెట్ రూ.30 వేలుగా.. ఆరుగురు గ్రూపుగా వస్తే రూ.1.20 లక్షలుగా నిర్ణయించారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో మేడారం తీసుకెళ్లి.. దర్శనం చేయించి, తిరిగి హైదరాబాద్ తీసుకురానున్నట్టు పర్యాటకాభివృద్ధి సంస్థ అధికారులు తెలిపారు. హెలికాప్టర్ ప్యాకేజీ ఎంపికచేసుకునేవారు ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు.

### మేడారం జాతరకు 20 ప్రత్యేక రైళ్లు

మేడారం జాతరకు వెళ్లే భక్తులకోసం దక్షిణ మధ్యరైల్వే 20 ప్రత్యేక రైళ్లు నడుపనున్నది. ఈ నెల 4నుంచి 8వ తేదీవరకు ఈ రైళ్లు అందుబాటులో ఉంటాయని శనివారం ప్రకటించింది. హైదరాబాద్-సికింద్రాబాద్-వరంగల్ మీదుగా 10 ప్రత్యేక సర్వీసులు ఉంటాయని.. ఇవి మౌలాలీ, చర్లపల్లి, ఘట్‌కేసర్, బీబీనగర్, భువనగిరి, రాయగిరి, వంగపల్లి, ఆలేరు, పెంబర్తి, జనగామ, రఘునాథ్‌పల్లి స్టేషన్లలో ఆగుతాయని తెలిపింది. సిర్పూర్ కాగజ్‌నగర్-వరంగల్-సిర్పూర్ కాగజ్‌నగర్ మధ్య మరో 10 రైళ్లు నడుస్తాయని.. ఇవి రాలాపేట్, ఆసిఫాబాద్ రోడ్, రేపల్లెవాడ, రేచ్నీరోడ్, బెల్లంపల్లి, మందమర్రి, రవీంద్రఖని, మంచిర్యాల, పెద్దంపేట్, రామగుండం, రాఘవపురం, పెద్దపల్లి, కొత్తపల్లి, కొలనూర్, ఓదెల, పొత్కపల్లి, బిజిగిరి షరీఫ్, జమ్మికుంట, ఉప్పల్, హసన్‌పర్తి రోడ్, ఖాజీపేటటౌన్ స్టేషన్లలో ఆగనున్నాయి. సికింద్రాబాద్ నుంచి రైలు మధ్యాహ్నం 12 గంటలకు బయల్దేరి సాయంత్రం 3.40కు వరంగల్ చేరుకుంటుందని.. తిరుగు ప్రయాణంలో వరంగల్‌లో సాయంత్రం 5.45కు ప్రారంభమై రాత్రి 9.40కి హైదరాబాద్ చేరుకుంటుందని అధికారులు పేర్కొన్నారు. ఇక సిర్పూర్ కాగజ్‌నగర్‌లో ఉదయం 5.30 గంటలకు ప్రారంభమై ఉదయం 9.30 గంటలకు వరంగల్ చేరుకొని.. తిరుగు ప్రయాణంలో వరంగల్‌లో ఉదయం 11.00 గంటలకు ప్రారంభమై, మధ్యాహ్నం 3 గంటలకు సిర్పూర్ చేరుకుంటుందని తెలిపారు.



మేడారం జాతర కోసం టూర్ ప్యాకేజీ బస్సును ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ భూపతిరెడ్డి

### మేడారానికి పర్యాటకశాఖ బస్సు

**బంజారాహిల్స్, నమస్తే తెలంగాణ:** మేడారం జాతరకు వెళ్లే పర్యాటకులు, భక్తుల కోసం పర్యాటకశాఖ ఏర్పాటుచేసిన బస్సును శనివారం టూరిజం కార్పొరేషన్ చైర్మన్ భూపతిరెడ్డి, ఎండీ మనోహర్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. హైదరాబాద్-మేడారం-హైదరాబాద్ ఒక్కరోజు ప్యాకేజీ టూర్‌లో భాగంగా వోల్వోబస్‌లో పెద్దలకు రూ.1500, పిల్లలకు రూ.1200 చార్జీగా, నాన్ ఏసీ హైటెక్ కోచ్‌కు పెద్దలకు రూ.1000, పిల్లలకు రూ.800 చార్జీగా నిర్ణయించామని తెలిపారు.



క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ‘డ్రైవర్ ఎంపవర్మెంట్ స్కీం’ కార్లను శనివారం బేగంపేటలోని టూరిజం ప్లాజాలో మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ లబ్ధిదారులకు పంపిణీచేశారు. మొదటివిడుతగా 133 మందికి 60 శాతం సబ్సిడీతో కార్లను పంపిణీ చేశామని చెప్పారు. కార్యక్రమంలో సంక్షేమశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి అజయ్‌మిశ్రా, ప్రభుత్వ సలహాదారు ఏకే ఖాన్, ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావు, మైనార్టీ సంక్షేమశాఖ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ అక్బర్‌హుస్సేన్ పాల్గొన్నారు. - హైదరాబాద్, నమస్తే తెలంగాణ

## కొలనుపాకలో బుద్ధుడు

గుర్తించిన తెలంగాణ చరిత్ర బృందం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** యాదాద్రి భువనగిరి జిల్లా కొలనుపాకలో బుద్ధునికి సంబంధించిన ఆనవాళ్లను గుర్తించినట్టు తెలంగాణ చరిత్ర బృందం ప్రతినిధి శ్రీరామోజు హరగోపాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బౌద్ధస్థూపం ఆనవాళ్లను, శాతవాహన కాలంనాటి ఇటుకలు, కుండపెంకులు, పైకప్పుకోసం వాడే పాలాస్త్రి పెంకలను బృందం గుర్తించిందన్నారు. రఘునాథపురంలో రామస్వామి గుట్టమీద గుండుకుచెక్కి పెట్రోగ్లైఫ్‌లో బౌద్ధుడు లింగాన్ని కాలితో తన్నుతున్న దృశ్యాన్ని బృందం గుర్తుపట్టిందన్నారు. కొలనుపాక, ఆలేరు, షారాజిపేటలో మట్టిఒరల బావులు బయటపడిన చరిత్ర ఉన్నదని, అవి బౌద్ధఆవాసాలలోనే కనిపిస్తాయని తెలిపారు. కొలనుపాకలో జైనం, శైవం మతాలు విల్లసిల్లడానికి ముందే బౌద్ధమత కేంద్రం అనడానికి ఇది ఒకరుజువు అని పేర్కొన్నారు. సోమేశ్వరాలయం వెనుక ఉన్న చతురస్రాకారపు బావి.. చాడలోని షట్కోణపు బావితో, ఆలేరు ముడిగెలలోని చతురస్రాకారపు బెల్లంబావితో పోల్చదగిందని తెలిపారు. వీటికి, బౌద్ధుల ఆవాసాలకు సంబంధం ఉన్నట్టు తెలుస్తున్నదని హరగోపాల్ వివరించారు.

## ఆపరేషన్ స్మైల్‌లో 3600 మంది గుర్తింపు

- కాపాడిన చిన్నారుల్లో సగంమంది ఇతర రాష్ట్రాలు, దేశాలవారు
- 1571 మందిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీస్‌శాఖ
- ఆపరేషన్ స్మైల్-6 గణాంకాలు వెల్లడించిన ఐజీ స్వాతిలక్రా

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలో తప్పిపోయిన, బాలకార్మికులు, వెట్టిచాకిరిలోఉన్న పిల్లలను గుర్తించడం, యాచకులు, ట్రాఫికింగ్‌లో చిక్కుకున్న చిన్నారులను రక్షించి వారి తల్లిదండ్రులకు అప్పగించేందుకు తెలంగాణా పోలీస్‌శాఖ చేపట్టిన ఆరోవిడుత ఆపరేషన్ స్మైల్ శుక్రవారం ముగిసింది. జనవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో 3,600 మంది చిన్నారులను గుర్తించినట్టు రాష్ట్ర మహిళా భద్రతావిభాగం ఇంచార్జి, ఐజీ స్వాతిలక్రా తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక బృందాల ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్లు, బస్‌స్టేషన్లు, మతపరమైన స్థలాలు, ట్రాఫిక్ కూడళ్లు, మెకానిక్ షాపులు, ఇటుక బట్టీలు, టీస్టాళ్లు, దుకాణాలపై నిర్వహించిన ఈ డ్రైవ్‌లో 3,600 మందిని రక్షించినట్టు తెలిపారు. వీరిలో బాలురు 2,923, బాలికలు 677 మంది ఉన్నట్టు పేర్కొన్నారు. 1,571 మంది చిరునామా తెలుసుకుని వారి తల్లిదండ్రులకు అప్పగించగా.. మిగిలినవారిని స్టేట్ హోంలకు తరలించినట్టు వివరించారు.

### విదేశాల చిన్నారులూ గుర్తింపు

3,600 మంది చిన్నారుల్లో ఇతర రాష్ట్రాలు, వివిధ దేశాలకు చెందిన 1,292 మంది చిన్నారులు ఉన్నట్టు స్వాతిలక్రా తెలిపారు. వీరిలో నేపాల్‌కు చెందిన 13 మంది, మయన్మార్‌కు చెందిన నలుగురు చిన్నారులు ఉన్నట్టు చెప్పారు. ఒడిశాకు చెందిన 304 మంది ఉన్నారు. ఏపీ-140, బీహార్-166, ఛత్తీస్‌గఢ్- 97, జార్ఖండ్- 30, కర్ణాటక- 56, మధ్యప్రదేశ్-58, మహారాష్ట్ర- 145, రాజస్థాన్- 76, ఉత్తరప్రదేశ్- 134, పశ్చిమబెంగాల్- 44 , తమిళనాడు- ఎనిమిది, కేరళ- ఇద్దరు, గుజరాత్, హర్యానా, ఉత్తరప్రదేశ్ నుంచి ఒకరు చొప్పున చిన్నారులు ఉన్నట్టు పేర్కొన్నారు.



నీరా పాలసీ అధ్యయనం కోసం కేరళ వెళ్లిన రాష్ట్ర బృందం మూడురోజులపాటు పలు ప్రాంతాల్లో పర్యటించింది. అక్కడి అధికారులతో సమావేశమైంది. తమ పర్యటన వివరాలను గౌడ ఐక్యసాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్ శనివారం హైదరాబాద్‌లో మీడియాకు తెలిపారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వానికి నీరాపై అధ్యయన నివేదికను అందజేయనున్నట్టు పేర్కొన్నారు. - బషీర్‌బాగ్

# ప్రజా నాయకుడా..
# అందుకో మా జన్మదిన శుభాభివందనం..!!



పంచాయతీ వార్డు మెంబర్ నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ...
ప్రజల ఆదరాభిమానాలతో మూడుసార్లు భారత అత్యున్నత పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన నాయకుడు...
నీతి, నిజాయితీ, నిబద్ధతతో ప్రజలకు సేవ చేస్తున్న నిస్వార్థ ప్రజా సేవకుడు...
నిరాడంబర వ్యక్తిత్వంతో విలువలకు పట్టం కట్టిన విలక్షణ నాయకుడు...
తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంట్‌లో పోరాడిన ఉద్యమధీరుడు...
గౌ॥ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి దీవెనలతో... రైతు సమన్వయ సమితి అధ్యక్షులుగా, శాసనమండలి చైర్మన్‌గా
బాధ్యతలు చేపట్టిన కార్యదక్షుడు, మన అందరికి ఆత్మీయుడు, ఉమ్మడి నల్లగొండ జిల్లా ముద్దుబిడ్డ
**శ్రీ గుత్తా సుఖేందర్‌రెడ్డి** గారికి ఇవే మా హార్థిక జన్మదిన శుభాకాంక్షలు

**గుత్తా ఆత్మీయ అభిమానులు మరియు TRS పార్టీ నాయకులు, కార్యకర్తలు,**
**ఉమ్మడి నల్లగొండ జిల్లా**

epaper.ntnews.com

నమస్తే తెలంగాణ WWW. NTNEWS.COM
/nt.zindagi
జిందగీ
కరీంనగర్ ఆదివారం 2 ఫిబ్రవరి 2020





**మొదటి రెండు బంతులు ఫోర్లు ... ఆ తర్వాత అందరూ సిక్సర్ కోసం వెయిటింగ్**
**ఆ భారీ సిక్సర్ షాట్‌లో బంతి స్టేడియం బయట పడితే ఆ కిక్కే వేరు...**
**ఇప్పుడు 'అల వైకుంఠపురములో' ద్వారా త్రివిక్రమ్-అల్లుఅర్జున్ జోడీ ప్రేక్షకులకు అలాంటి కిక్‌నే ఇచ్చింది.**
**కాస్త గ్యాప్ ఇచ్చి రీ ఎనర్జీతో స్టైలిష్ కథానాయకుడు అల్లు అర్జున్, తన కలం పదునుతో సినిమాను ఓ అందమైన జ్ఞాపకంలా మలిచే మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలిసి 'అల వైకుంఠపురములో' ను ఒక వేడుకగా కుటుంబ సమేతంగా చూసేంత సంక్రాంతి కనువిందులా మార్చేశారు.**
**తెలుగు సినిమా చరిత్రలో ఆల్‌టైమ్ ఇండస్ట్రీ రికార్డులతో హాట్‌టాపిక్‌గా మారిన ఈ కూల్ సినిమా కథానాయకుడు అల్లు అర్జున్, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో 'నమస్తే తెలంగాణ' ప్రత్యేక ఇంటర్వ్యూ ఇది.**

... మదూరి మధు

# ఇద్దరిదీ ఒకేమాట!

- **సోలోగా విడుదలైతే రికార్డులు కొట్టడం సాధ్యం. కానీ సంక్రాంతి రేసులో విడుదలైన ఈ సినిమా. చాలా చోట్ల నాన్ బాహుబలి-2 రికార్డుల్ని సృష్టించింది. ఫ్యామిలీ సినిమాకు ఇంత స్కోప్ ఉందని 'అల వైకుంఠపురం..' నిరూపించింది? ఇదెలా సాధ్యమైంది?**

**అల్లు అర్జున్ :** తెలుగు సినిమాకు ఇంత పొటెన్షియాలిటి ఉందనే పాజిటివ్ పరిణామాన్ని ఈ సినిమా మరోసారి తీసుకొచ్చింది. ముఖ్యంగా సినిమా బాగుంటే ఎంత పోటీ ఉన్నా అవాంతరాలు ఎదురైనా ప్రేక్షకులు చూస్తారని నిరూపించిన చిత్రమిది. జనాలు చూపించే ఉత్సాహం బాగుంది. ఇది ఇండస్ట్రీకి చాలా మంచిది. పరిశ్రమతో పాటు థియేటర్లు, ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు సినిమా ఆరంభం నుంచి ముగింపు వరకూ పనిచేసే అందరికి ఉపయోగపడే మంచి పరిణామమిది. నెట్‌ఫ్లిక్స్ వంటి ఓటీటీ ఫ్లాట్‌ఫామ్స్ ఉన్నాయి కాబట్టి థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య తగ్గింది. (రిలీజ్) సినిమా చాలా తక్కువ సమయం తీసుకుంటున్నదనే సమయంలో ఇలాంటి సినిమాలు రావడం చాలా హెల్ప్ అవుతుంది. ఓవరాల్‌గా సినీ పరిశ్రమకు మంచిది. జోనర్‌పరంగా చూసుకుంటే ఫ్యామిలీ జోనర్ గొప్పదని నా అభిప్రాయం. ఈ జోనర్‌లో 'హమ్ ఆప్‌కే హే కౌన్' తో పాలు పలు కుటుంబ కథా చిత్రాలు మంచి విజయాల్ని సాధించాయి. థ్రిల్లర్ ఇతివృత్తాలతో తెరకెక్కిన సినిమాలు ఆల్‌టైమ్ రికార్డు కొడితే సర్‌ప్రైజ్ అవ్వాలి. కానీ ఈ జోనర్‌లో హిట్ కొట్టడం పెద్దగా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు.

- **ఈ సినిమాకు అభినయం పరంగా మీకు వచ్చిన ప్రశంసలు ఏ సినిమాకు రాలేదు. ఇంతలా ప్రశంసలు దక్కుతాయని ఊహించారా?**

**అల్లు అర్జున్ :** ఈ సినిమాకు ఇంత పేరు వస్తుందని కలలో కూడా ఊహించలేదు. మొదట్లో సినిమా బాగుందనే ఆనందంలో నా నటన బాగుందని అంటున్నారని అనుకున్నాను. సాధారణంగా ఇలాంటి ఫ్యామిలీ జోనర్‌లో సినిమా బాగుందని, దాంతో పాటు హీరో బాగా ఎంటర్‌టైన్ చేశాడని చెబుతుంటారు. ప్రత్యేకంగా నటించడానికి పెర్‌ఫార్మెన్స్ ఓరియెంటెడ్ సినిమాలుంటాయి. 'మహానటి'లాంటి సినిమాల్లో లుక్స్, వేరియేషన్స్‌ను యాక్టర్ ప్రదర్శించాల్సి ఉంటుంది. పీరియాడిక్ డ్రామా 'రుద్రమదేవి' సినిమాలో గోన గన్నారెడ్డిగా తెలంగాణ స్లాంగ్ పరంగా వేరియేషన్ చూపించాను. ఇవి నటుడికి సవాలుగా అనిపించే సినిమాలు. కానీ ఈ సినిమాలో కమర్షియల్ సినిమాలోని కాంటెంపరరీ క్యారెక్టర్. అభినయానికి స్పేస్ ఉండదు. అలాంటి సినిమా ఇంతలా గుర్తింపును తీసుకొస్తుందని నేనైతే అనుకోలేదు. విడుదల రోజు ఉదయం మీ అభినయం బాగుందని చెబితే షాక్ అయ్యాను. త్రివిక్రమ్‌కు ఫోన్ చేసి 'అందరూ అభినయం బాగుందని అంటున్నారు. నాతో ఏం చేయించారు' అని అడిగాను. అది అర్థం చేసుకోవడానికి రెండు రోజులు పట్టింది.



- **చాలా గ్యాప్ తర్వాత చేసిన ఈ సినిమా పూర్తి కమర్షియల్ సినిమా కాదు. ఎడ్జ్ మీద వెళ్లే కథ ఇది. త్రివిక్రమ్ మీద ఉన్న నమ్మకంతో ఈ సినిమా చేశారా? ఈ కథను ఎలా జడ్జ్ చేశారు?**

**అల్లు అర్జున్ :** త్రివిక్రమ్ నేను కలిసి ఎంటర్‌టైనర్ చేస్తే బాగుంటుందని అనుకున్నాం. అందుకే ఈ జోనర్‌లో కథ వెతుక్కున్నాం. ఎంతో కొంత నాకొచ్చిన ఫీడ్‌బ్యాక్‌లో జనాలు కామెడీ సినిమానే నా నుంచి చూద్దామని అనుకున్నారు. ఎంటర్‌టైనర్ జోనర్‌లో చేస్తే బాగా వర్కవుట్ అవుతుందని అనిపించింది. ఆ జోనర్‌కు తగిన కథ రావడంతో త్రివిక్రమ్ తనదైన శైలిని మేళవిస్తూ ఈ కథను ఆవిష్కరిస్తారని నాకు తెలుసు. అలాగే జరిగింది.

**త్రివిక్రమ్ :** కథ విన్నప్పుడు ఫస్ట్ అందరం ఏంజాయ్ చేశాం. నేను చెబుతున్నప్పుడు నవ్వులు, ఛలోక్తుల మధ్య వినిపించడం ఉంటుంది. కమర్షియల్‌గా ఉండదేమో, ఎడ్జ్ మీద ఉందని మేము అనుకోలేదు.

- **యాక్షన్ ఏపిసోడ్స్ కూడా చాలా కొత్తగా చేశారని అంటున్నారు?**

**అల్లు అర్జున్ :** ఫ్యామిలీ జోనర్ సినిమాలో ఫైట్స్, యాక్షన్ తక్కువగా ఉంటాయి. త్రివిక్రమ్ ఏదో విధంగా ఆ అంశాల్ని కథలోకి తీసుకొచ్చేలా చేస్తారు. అవి లేకుండా చేయరు. ఎంతోకొంత బ్యాలెన్స్ చేస్తారనే నమ్మకముంది. అది బాగా కుదిరింది. 'హమ్ ఆప్‌కే హేకౌన్' లాంటి సినిమాలు చూస్తే ఒక్క ఫైట్ ఉండదు. అది కూడా ప్రేక్షకులను కూర్చొబెట్టగలిగితే మాత్రం చాలా అందంగా ఉంటుంది. ఫైట్స్ అందంగా కుదిరాయని మాట్లాడుకుంటున్నారు. అవే హైలైట్ అంటున్నారు.

**త్రివిక్రమ్ :** మాకున్న బోర్‌డమ్‌ను బ్రేక్ చేయడానికి ప్రయత్నించాం. నడిచిన దారిలో నడవకుండా వీలైనంతవరకు ప్రయత్నించాం. కమర్షియల్ ఫార్మాటే కదా అనే భయాల్ని, ఆలోచనల్ని ముందుగా తీసేశాం. అందుకే ఆ వైపు ఆలోచించలేదు. 'సిత్తరాల సిరపడు' పాటలో ఫైట్ ఏంటి? క్లైమాక్స్ ఫైట్ కదా రిస్క్ ఏమో అనే ఆలోచనను నాకు ఒక్కరూ కూడా చెప్పలేదు. బన్నీ, ఫైట్స్‌మాస్టర్స్, కెమెరామెన్లు, నా ఆలోచనను అల్లు అరవింద్ గారికి చెప్పగానే. ఆ రోజు రాత్రి పదకొండు గంటలకు ఫోన్ చేసి చాలా బాగుందని అభినందించారు. అందరం నిజాయితీగా చెప్పాలని ప్రయత్నించాం. కథ ఏం డిమాండ్ చేసిందో అదే చెప్పాలనుకున్నాం.

- **ఈ సినిమా నెలకొల్పిన రికార్డులు సంతృప్తినిచ్చాయా? ప్రేక్షకుల నుంచి వస్తున్న ప్రశంసలు ఆనందాన్నిచ్చాయా?**

**అల్లు అర్జున్ :** 'గీతాంజలి' సినిమా నాకు బాగా నచ్చింది. అది ఎంత కలెక్ట్ చేసిందో నాకు తెలియదు. గ్యాంగ్‌లీడర్ చాలా ఇష్టం. ఆ సినిమా ఐదు కోట్లు వసూళ్లు చేసుంటుంది. ఆ రోజుల్లో అదే రికార్డ్. ఈ రోజు ఆ కలెక్షన్స్ చాలా తక్కువ. కానీ గ్యాంగ్‌లీడర్ ఇప్పుడు చూసిన ఓ కిక్ ఉంటుంది. ఆ ఫీలింగ్‌ను నంబర్స్‌తో కొలవలేం. ఇవాళ జనాలకు ఇంతగా నచ్చిందని చెప్పడానికి నంబర్స్ ప్రామాణికాలుగా ఉన్నాయి. ఒకప్పుడు ఎన్ని రోజులు సినిమా ఆడిందనే ప్రామాణికంగా తీసుకునేవారు. ఆ తర్వాత డబ్బులు లెక్కలోకి తీసుకున్నారు. భవిష్యత్తులో ఇంతమంది ఇష్టపడ్డారని హెడ్‌కౌంట్ ఆధారంగా చెబుతుంటారు. మేజరింగ్ యూనిట్స్ మారుతున్నాయి అంతే.

**త్రివిక్రమ్ :** మా సినిమా ఎంతమందికి చేరువైందనడానికి వసూళ్లు ఓ ప్రామాణికం మాత్రమే. ఇది వరకు రోజుల్లో 175 డేస్ ఆడింది, సంవత్సరం ఆడిందని చెప్పేవారు. ఇప్పుడు అలా చెప్పలేం. రెండు వారాలు, మూడు వారాలు ఆడిందని ప్రకటించలేం. ఇన్ని కోట్లు ఇంత టైమ్‌లో కలెక్ట్ చేసిందనే లెక్కలను బట్టి ఇంత మంది చూశారనేది అర్థమవుతుంది.

> - **వ్యక్తిగతంగా మీకు త్రివిక్రమ్‌లో నచ్చినదేమిటి?**
> **అల్లు అర్జున్:** త్రివిక్రమ్‌లో బాగా నచ్చినది ఓపెన్‌గా ఉండడం. ఇదివరకు వ్యక్తిగత జీవితంలో నేను అంతగా ఓపెన్‌గా ఉండేవాణ్ణి కాదు. ఒకసారి ఏదైనా ప్రశ్నకు సమాధానం దొరికితే ఎక్కువ మంది అభిప్రాయాల్ని తీసుకునేవాణ్ణికాదు. సమాధానం దొరికినా కూడా అందరూ అభిప్రాయాల్ని తీసుకోవాలి. అందువల్ల సమాధానం మారదు. ఛాయిస్ మారదు. తీసుకునే ఛాయిస్ నుంచి బెస్ట్ అవుట్‌పుట్ ఇవ్వాలంటే అందరి అభిప్రాయాల్ని తీసుకోవాలి. అదే నేర్చుకున్నాను.

- **బన్నీతో మూడో సినిమా చేయాలని అనుకున్నప్పుడు సున్నితమైన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను ఎంచుకోవాలని అనుకున్నారా?**

**త్రివిక్రమ్ :** 'సన్నాఫ్‌సత్యమూర్తి' సమయంలో మళ్లీ సినిమా చేస్తే పూర్తిస్థాయి ఎంటర్‌టైన్‌మెంట్ కథతో చేయాలని ఇద్దరం నిర్ణయించుకున్నాం. 'అరవింద సమేత' ఎండింగ్‌లో కలుసుకున్నాం.. ఇద్దరం అదే మాట మీద ఉన్నాం. ఆ దిశగానే ఆలోచించాం.

- **తెలుగు టాప్ ఫైవ్ గ్రాసర్స్‌లో మూడు మెగా హీరోల సినిమాలే ఉన్నాయి?**

**త్రివిక్రమ్ :** ఫ్యామిలీ, ఫ్రెండ్ సినిమాలే కాబట్టి అందరూ కుటుంబమే అనుకోవాలి (నవ్వుతూ)

**అల్లు అర్జున్:** చిరంజీవిగారు టాప్ ఫైవ్ గ్రాస్‌లో ఉండటం సర్‌ప్రైజ్ కాదు. తర్వాత తరాన్ని ముందుకు నడిపించేనేను, చరణ్ టాప్ స్థాయిలో ఉండటం మాతో పాటు కుటుంబసభ్యులంతా ఆనందించే విషయం. టాప్ ఫైవ్‌లో చిరంజీవి చాలా సార్లు ఉన్నారు. ఆయన ఉన్నారనేదానికంటే చరణ్, నేను ఉన్నామన్నది ఎక్కువగా ఆనందంగా ఉంది. మొత్తంగా మా కుటుంబం నుంచి ముగ్గురు ఉండటం మరింత సంతోషంగా ఉంది.



> - **మూడు సినిమాల ప్రయాణంలో బన్నీలో మీకు నచ్చినదేమిటి?**
> **త్రివిక్రమ్:** పండితుడికి, లైబ్రేరియన్‌కి తేడా ఏమిటంటే ఎక్కువ పుస్తకాల మధ్య లైబ్రేరియన్ ఉంటాడు. ఆ పుస్తకాల్ని పండితుడు చదివి ఆ జ్ఞానాన్ని జీవితంలో వాడుతుంటాడు. బన్నీ లైబ్రేరియన్ కాదు పండితుడు. నేర్చుకున్న విషయాల్ని అప్లై చేస్తుంటాడు. కొన్న చాలా మంది కొత్త వస్తువుల్ని కొనే వరకు మోజు ఉంటుంది. కొన్న తర్వాత వాడకుండా చాలా మంది పక్కన పెట్టేస్తారు. బన్నీ అలా కాదు. ఏదైనా విషయాన్ని తెలుసుకుంటాడు. ఆ తర్వాత నేర్చుకున్నదానిని నిజజీవితానికి అన్వయిస్తుంటాడు. అందరూ నేర్చుకోదగిన విషయం అనిపిస్తుంది.

- **ఓ హీరోతో మూడోసారి చేయడం బోర్ అనిపించలేదా?**

**త్రివిక్రమ్ :** ఏ కోశానా అనిపించలేదు (నవ్వుతూ). మేము మాట్లాడుకోవడం మొదలు పెడితే గంటలు సరిపోవు. అందుకే బోర్ కొట్టడమనే ప్రశ్నే లేదు. కొత్త అంశాల్ని వెతకడమే. అందులో చాలా ఫన్ ఉంటుంది.

**అల్లు అర్జున్ :** చాలా ఛాలెంజింగ్‌గా ఉంటుంది. మాకు మేము బలంగా అనుకున్నాం కాబట్టే మూడోసారి పనిచేయగలిగాం.

- **నాన్నకు ఈ సినిమాతో కమర్షియల్ హిట్ ఇచ్చారు సరే.. మీ అమ్మ, మీ భార్య స్నేహ గారి స్పందన ఎలా ఉంది?**

**అల్లు అర్జున్:** మా ఇంట్లో పాత హోమ్ థియేటర్ ఉండేది. అల వైకుంఠపురములో సినిమా కోసం కొత్త హోమ్ థియేటర్ కావాలని విడుదలకు వారం రోజుల ముందు అమ్మ కోరింది. కొత్త హోమ్ థియేటర్ సెట్ చేయడానికి నెల రోజులు టైం పడుతుంది. కానీ అమ్మ అడగడంతో హోమ్ థియేటర్ తీసుకొచ్చి సినిమా చూపించాం. నా భార్య స్నేహ సినిమా ఎలా ఉంటే అలా చెప్పేస్తుంది. సాధారణ ప్రేక్షకుల మాదిరిగానే తన అభిప్రాయాల్ని వెల్లడిస్తుంది. అలాగని విమర్శించదు. తనకు సినిమాల గురించి ఎక్కువగా పరిజ్ఞానం లేదు. నచ్చిందో లేదో చెబుతుంది. 'రేసుగుర్రం' చూసి వినోదభరితంగా ఉందని, అదే 'సరైనోడు' చూసి మీరు ఇలాంటి సినిమా చేయగలరని ఊహించలేదని చెప్పింది. ఈ సినిమా చూసి 'మీరు చాలా అందంగా కనిపిస్తున్నారు. రియల్లీనైస్' అని కాంప్లిమెంట్ ఇచ్చింది. తను సింపుల్‌గానే చెప్పిన ఆ మాటల్లో తీసుకోవాల్సిన అర్థం చాలా ఉంటుంది. అయాన్, అర్హ సినిమా ఎలా ఉంటుందో ఏమైందో తెలియదు. అర్హకు 'సిత్తరాల సిరిపడు' చాలా ఇష్టం. ప్రతిరోజు సాయంత్రం ఆ పాట వింటూ ఆడుకుంటుంది. బుట్టబొమ్మ పాట కూడా ఇష్టం. అయాన్, నేను అల వైకుంఠపురం శ్లోకం వింటాం. ఈ పాటలు వారికి బాగా నచ్చాయి. చూసేవాళ్లకు నా సినిమా కాబట్టి నేను ప్రమోట్ చేస్తున్నానని అనుకుంటారు. కానీ వాళ్ల ఇష్టం. ఏది నచ్చుతుందో మనం ఒత్తిడి చేయలేం.

> - **సంక్రాంతి సెలవులు పూర్తయిన సినిమాకు అదే స్థాయిలో వసూళ్లు లభించడం ఎలా అనిపిస్తుంది?**
> **అల్లు అర్జున్:** సినిమా విడుదలైన రెండు వారాల తర్వాత మా పనైపోతుంది. కానీ హాలీడే ప్లాన్ చేసుకున్నా కుదరడం లేదు. ఇంకా సినిమాకు వసూళ్లు తగ్గకపోవడంతో దానిని ప్రమోట్ చేసే బాధ్యత మాపై ఉంది. జనాలు చూపించిన ఆదరణకు ప్రతిస్పందించాల్సిందే. ఇంత లాంగ్ రన్ వస్తుందని ఊహించలేదు.

- **త్రివిక్రమ్ పుస్తకాల లైబ్రేరీ.. ఆయన వల్ల మీకు పుస్తకాలు చదవడం అలవాటైందా?**

**త్రివిక్రమ్:** అర్జున్ నాన్‌ఫిక్షన్ పుస్తకాలు ఎక్కువగా చదువుతుంటారు. చదివేది ఒక్కటైనా లోతుగా చదువుతుంటారు.

**అల్లు అర్జున్ :** త్రివిక్రమ్ అంత కాదు గానీ నేను కొన్ని పుస్తకాలు చదువుతాను. తక్కువైనా పుస్తకాలు చదవడాన్ని నేను ఎంజాయ్ చేస్తాను.

- **అలా వైకుంఠపురములో ప్రయాణం ఇద్దరికీ ఎలాంటి అనుభూతిని పంచింది?**

**అర్జున్:** వైకుంఠపురములోకి వెళ్లడం ఎంత కష్టమో తెలిసింది. లాంగ్ జర్నీ ఇది.

**త్రివిక్రమ్ :** డిమాండింగ్ అండ్ హ్యాపీ జర్నీ ఇది. ఈ సినిమా అడిగినన్ని కోరికలు.. మాతో ఈ సినిమా చేయించుకున్నంత పని ఎప్పుడూ చేయలేదు. ఎంత పని చేయించుకుందో అంతే ఆనందాన్ని ఇచ్చింది.

- **ఇంతకుముందు మీ సినిమాల్లో నవ్వులు ఎక్కువగా ఉండేవి. ఇప్పుడు మీ హాస్యంలో మెచ్యూరిటీ కనిపిస్తుంది. త్రివిక్రమ్‌ను అనుకరించడం వల్ల , ఆడియన్స్‌కు కామెడీ స్కోప్ పెరగడం వల్ల మీ శైలి మార్చారా?**

**త్రివిక్రమ్:** కావాలని చేసిందేమీ లేదు. అనవసరమైన అంశాల్ని సినిమాలో పెట్టాలని అనుకోలేదు. కథకు అవసరమైన సన్నివేశాలు మాత్రమే రాసుకున్నాను. కొత్తగా ఏదీ ప్రయత్నించలేదు.

**ఈ సినిమా రికార్డులు, స్థాయిని, గౌరవాన్ని కాపాడుకోవడానికి భవిష్యత్తులో ఎలాంటి ప్లానింగ్‌లో ఉండబోతున్నారు?**

**అల్లు అర్జున్:** ఈ సినిమా రికార్డులను ఎవరైనా ఎంత తొందరగా దాటేసి వెళితేనే సినీపరిశ్రమ ముందుకు వెళుతుంది. ఎంత త్వరగా రికార్డు బ్రేక్ చేస్తే అంత మంచిది. ఆ రోజు ఉన్నదాని కంటే అంతకు మించిన స్థాయికి వెళ్లడానికి ప్రయత్నిస్తూనే ఉండాలి.

సి.ఎం. ప్రవీణ్‌కుమార్





## సీబీఐకి 802 కోట్లు

పలు ముఖ్యమైన కేసులను విచారిస్తున్న సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)కు 2020-21 కేంద్ర బడ్జెట్‌లో రూ.802.19 కోట్లు కేటాయించారు. ఇది 2019-20 బడ్జెట్‌తో పోలిస్తే రూ.4 కోట్లు మాత్రమే అదనం. 2019-20 బడ్జెట్‌లో సీబీఐకి 798 కోట్లు కేటాయించగా, ప్రస్తుతం 0.5 శాతం అధికంగా కేటాయించారు.



## రాష్ట్రపతి ఆఫీసుకు 81 కోట్లు

రాష్ట్రపతి కార్యాలయం, గృహ సిబ్బంది, ఇతర భత్యాల కోసం కేంద్ర బడ్జెట్‌లో రూ.80.98 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌తో పోలిస్తే ఇది రూ.6.56 కోట్లు అదనం. రాష్ట్రపతి జీతానికి సంబంధించిన రూ.60 లక్షలు, నిర్వహణ, ఇతర ఖర్చులకు రూ.32.78 కోట్లు, రాష్ట్రపతి నివాస నిర్వహణ ఖర్చులు, కార్యాలయ సిబ్బంది జీతాలకు రూ.47.6 కోట్లు కేటాయించినట్టు బడ్జెట్ పత్రాల్లో పేర్కొన్నారు.





కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టనున్న సందర్భంగా.. శనివారం పార్లమెంట్ ఆవరణలో ఉంచిన బడ్జెట్ పత్రాలు కలిగిన బ్యాగులను జాగిలాలతో తనిఖీచేస్తున్న భద్రతా సిబ్బంది



## జల్ జీవన్ మిషన్‌కు 11,500 కోట్లు

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న జల్‌జీవన్ మిషన్‌కు కేంద్ర బడ్జెట్‌లో రూ.11,500 కోట్లు కేటాయించినట్టు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. పైపుల ద్వారా ప్రతి ఇంటికీ తాగునీటిని అందించడమే జల్ జీవన్ మిషన్ లక్ష్యమని ఎర్రకోట వేదికగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించారని ఆమె బడ్జెట్ ప్రసంగం సందర్భంగా పేర్కొన్నారు. 'మన ప్రభుత్వం ఈ మిషన్ కోసం రూ.3.6 లక్షల కోట్లు మంజూరుచేసింది. ఇందులోభాగంగా 2020-21 బడ్జెట్‌లో ఈ మిషన్‌కు రూ.11,500 కోట్లు అందిస్తున్నాం' అని కేంద్రమంత్రి చెప్పారు.

# విద్యారంగంలో ఎఫ్‌డీఐలు!

### కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటన.. త్వరలో నూతన జాతీయ విద్యావిధానం

### బడ్జెట్‌లో విద్యారంగానికి రూ.99,300 కోట్లు.. నైపుణ్యాభివృద్ధికి మరో రూ.3,000 కోట్లు

### కొత్తగా జాతీయ పోలీస్ యూనివర్సిటీ, ఫోరెన్సిక్ సైన్స్ వర్సిటీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** విద్యారంగంలో మౌలిక వసతుల కల్పనకు ఎక్స్‌టర్నల్ కమర్షియల్ బారోయింగ్స్ (ఈసీబీ), విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను (ఎఫ్‌డీఐ) ప్రభుత్వం ప్రోత్సహించనున్నట్టు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రతిపాదనల్లో ప్రకటించారు. దేశంలో కొత్తగా జాతీయ పోలీస్ యూనివర్సిటీ, జాతీయ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీలను ఏర్పాటుచేయనున్నట్లు వెల్లడించారు. బడ్జెట్‌లో విద్యారంగానికి రూ.99,300 కోట్లు కేటాయించినట్టు చెప్పారు. నైపుణ్యాభివృద్ధి కోసం మరో రూ.3,000 కోట్లకుపైగా కేటాయించినట్టు పేర్కొన్నారు. 'నిపుణులైన ఉపాధ్యాయులను ఆకర్షించడానికి, ఆవిష్కరణలు, మెరుగైన ప్రయోగశాలల నిర్మాణానికి మన విద్యా వ్యవస్థలోకి పెద్దఎత్తున పెట్టుబడులు రావాల్సిన అవసరం ఉన్నది. ఇందుకోసం ఈసీబీ, ఎఫ్‌డీఐలను ప్రోత్సహించనున్నాం. తద్వారా నాణ్యమైన విద్య అందించేందుకు వీలవుతుంది' అని సీతారామన్ తెలిపారు. త్వరలో నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకురానున్నట్టు ఆమె వెల్లడించారు. '2030 నాటికి పని వయస్కుల (15-64) జనాభా భారత్‌లోనే అత్యధికంగా ఉండనున్నది. వారికి అక్షరాస్యతతోపాటు ఉద్యోగాలు, వృత్తి నైపుణ్యాలను కల్పించాల్సిన అవసరం ఉన్నది. నూతన విద్యా విధానంపై అన్ని రాష్ట్రాల విద్యా శాఖ మంత్రులు, ఎంపీలు, ఇతర భాగస్వామ్యపక్షాలతో చర్చలు జరిపాం. రెండు లక్షలకు పైగా సూచనలు అందాయి. త్వరలోనే నూతన జాతీయ విద్యా విధానం ప్రకటిస్తాం' అని తెలిపారు. జనరల్ స్ట్రీమ్ విద్యార్థుల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు 150కిపైగా ఉన్నత విద్యా సంస్థలు 2021 మార్చి నాటికి అప్రెంటిస్‌షిప్ అనుసంధానిత డిగ్రీ, డిప్లొమా కోర్సులను అందుబాటులోకి తేనున్నట్టు సీతారామన్ వివరించారు. అదేవిధంగా, సాంకేతికరంగ విద్యార్థుల కోసం పట్టణ స్థానిక సంస్థల్లో ఏడాది వరకు ఇంటర్న్‌షిప్ సదుపాయం కల్పించాలని ప్రభుత్వం ప్రతిపాదించట్టు తెలిపారు.

### పూర్తిస్థాయి ఆన్‌లైన్ డిగ్రీ కోర్సులు..

అణగారినవర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు, అలాగే ఉన్నత విద్య సదుపాయాలు లేని వారి కోసం డిగ్రీస్థాయిలో పూర్తిస్థాయి ఆన్‌లైన్ కోర్సులు ప్రవేశపెట్టనున్నట్టు నిర్మలా సీతారామన్ వెల్లడించారు. నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్‌లో టాప్ 100లో నిలిచిన విద్యాసంస్థలు మాత్రమే ఈ కోర్సులు అందించనున్నట్టు తెలిపారు. ఉపాధ్యాయులు, నర్సులు, పారామెడికల్ సిబ్బందిలో నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు వృత్తిపరమైన సంస్థలతో కలిసి కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ, నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖలు ప్రత్యేకంగా బ్రిడ్జి కోర్సులను రూపొందిస్తాయని మంత్రి తెలిపారు. వైద్య నిపుణుల కొరతను అధిగమించేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో (పీపీపీ) వైద్య కళాశాలలను జిల్లా దవాఖానతో అనుసంధానించనున్నట్టు పేర్కొన్నారు. మరోవైపు, ఉన్నత విద్యకు భారత్‌ను గమ్యస్థానంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉన్నదని సీతారామన్ పేర్కొన్నారు. 'స్టడీ ఇన్ ఇండియా' కార్యక్రమంలో భాగంగా.. భారతీయ విద్యాసంస్థల్లో ఉన్నత విద్యనభ్యసించేందుకు ఉపకారవేతనాలు పొందే విదేశీ విద్యార్థులకు బెంచ్‌మార్కింగ్ ఆసియా, ఆఫ్రికా దేశాల్లో ఇండ్- శాట్ పరీక్ష నిర్వహించనున్నట్టు తెలిపారు.

### క్వాంటమ్ సాంకేతికత అభివృద్ధికి 8,000 కోట్లు

'నేషనల్ మిషన్ ఆన్ క్వాంటమ్ టెక్నాలజీస్ అండ్ అప్లికేషన్స్'లో భాగంగా క్వాంటమ్ కంప్యూటింగ్ సంబంధిత సాంకేతికతలను అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.8,000 కోట్లను కేటాయించింది. వచ్చే ఐదేండ్లలో దీన్ని వెచ్చించనున్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్ సహా 27 అంశాల్లో సంయుక్తంగా పరిశోధనలు నిర్వహించేందుకు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీశాఖ ఇజ్రాయెల్‌తో ఒప్పందం కుదుర్చుకున్నది. క్వాంటమ్ సాంకేతికతను మనం సాధించగలిగితే ఈ రంగంలో మూడో అతిపెద్ద దేశంగా భారత్ నిలువనుందని మంత్రి తెలిపారు.

## పర్యాటకం పరుగులు

### 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెరిటేజ్ అండ్ కన్జర్వేషన్'ను ఏర్పాటుచేస్తామని ప్రతిపాదన

గతేడాదితో పోలిస్తే 2020-21 బడ్జెట్‌లో సాంస్కృతి కశాఖ, పర్యాటకశాఖకు కేటాయింపులు పెరిగాయి. ప్రధానంగా పర్యాటక రంగాన్ని పరుగులు పెట్టించే లక్ష్యంగా నిధులను పెంచారు. 2019-20 బడ్జెట్‌లో పర్యాటక శాఖకు రూ.2,189 కోట్లు కేటాయించగా.. ఈ సారి రూ.2,500 కోట్లను కేటాయించారు. అలాగే సాంస్కృతిక శాఖకు 2019-20 ఆర్థిక సంవత్సరంలో రూ.3,042 కోట్లు కేటాయించగా.. ఈ సారి రూ.3,150 కోట్లు కేటాయించారు.

**2.5 వేల కోట్లు**

బడ్జెట్ ప్రసంగం సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ దేశంలో 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెరిటేజ్ అండ్ కన్జర్వేషన్'ను ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న ఈ ఇన్‌స్టిట్యూట్‌కు డీమ్డ్ యూనివర్సిటీ హోదా కల్పిస్తామని తెలిపారు. జార్ఖండ్‌లోని రాంచీలో 'ట్రైబల్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు. హర్యానా (రాఖీఘరీ), ఉత్తరప్రదేశ్ (హస్తినాపూర్), అసోం (శివ్‌సాగర్), గుజరాత్ (ధోలావీరా), తమిళనాడు (ఆదిచానలూర్)లోని ప్రముఖ పురావస్తు ప్రదేశాలను ఐకానిక్ సైట్లుగా అభివృద్ధి చేయనున్నామని నిర్మలా సీతారామన్ తెలిపారు. 2014-19 మధ్య కాలంలో పర్యాటక రంగంలో గణనీయమైన అభివృద్ధిని సాధించామని చెప్పారు. 'ట్రావెల్ అండ్ టూరిజం కాంపిటేటివ్ ఇండెక్స్' సూచిలో 2014లో భారత్ ర్యాంకు 65 ఉండగా 2019 నాటికి ఈ ర్యాంకు 34కు చేరుకుందని, తాము సాధించిన ప్రగతికి ఈ సూచినే నిదర్శనమని వెల్లడించారు. పర్యాటక రంగంలో తాము చేపట్టిన సంస్కరణల వల్ల విదేశీ మారక ద్రవ్యం 7.4 శాతం ( రూ.1.75 లక్షల కోట్ల నుంచి రూ.1.88 లక్షల కోట్లకు ) పెరిగిందని చెప్పారు. దేశంలోని పురాతన మ్యూజియాలకు పూర్వవైభవం తీసుకొస్తామని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.





## ప్రైవేట్ ఉద్యోగులకు పెన్షన్ ట్రస్ట్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ ట్రస్ట్ నుంచి వేరు చేసి కొత్తగా ప్రైవేట్ ఉద్యోగుల పెన్షన్ ట్రస్ట్ ఏర్పాటుచేసేందుకు కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్ 2020-21 బడ్జెట్‌లో ప్రతిపాదనలు తీసుకొచ్చారు. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఆర్డీఏ)ను బలోపేతం చేసేందుకు పీఎఫ్ఆర్డీఏఐ చట్టంలో అవసరమైన సవరణలు చేయాల్సిన అవసరం ఉన్నదని, ఈ సవరణలు ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్పీఎస్ ట్రస్ట్‌ను పీఎఫ్ఆర్డీఏఐ నుంచి వేరుచేసేందుకు దోహదపడుతాయని వెల్లడించారు. ఈ సవరణల ద్వారా ప్రైవేట్ ఉద్యోగులచే నడిచే పెన్షన్ ట్రస్ట్ ఏర్పాటు లక్ష్యంగా ఈ ప్రతిపాదనలు ఉన్నాయని మంత్రి చెప్పారు. పీఎఫ్ఆర్డీఏఐ చట్టాన్ని 2013 సెప్టెంబర్‌లో ఆమోదించగా, 2014 ఫిబ్రవరి నుంచి అమలులోకి వచ్చింది. ప్రైవేట్ ఉద్యోగులచే నడిచే పెన్షన్ ట్రస్ట్ సాధారణ పౌరులను వారి వృద్ధాప్యం కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకోవడానికి ప్రేరేపిస్తుందనే నమ్మకం ఉన్నదని నిర్మలాసీతారామన్ పేర్కొన్నారు. ఆటో ఎన్రోల్‌మెంట్‌తో ప్రతి ఒక్కరూ సార్వత్రిక పెన్షన్ కవరేజీలోకి ప్రవేశించాలని ప్రభుత్వం కోరుకొంటున్నదని చెప్పారు.



## చిన్నస్థాయి ఎగుమతిదారులకు 'నిర్విక్' పథకం

### ఎక్కువ బీమా కవరేజీ..
### తక్కువ ప్రీమియం చెల్లింపులు
### తక్కువ వడ్డీతో బ్యాంకు రుణాలు పొందే అవకాశం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** చిన్నతరహా ఎగుమతిదారులకు రక్షణను కల్పించే ఉద్దేశంతో నిర్విక్(నిర్యత్ రిన్ వికాస్ యోజన) పేరుతో బీమా పథకాన్ని ప్రవేశపెడుతున్నట్టు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ పథకంలో భాగంగా ఎగుమతుదారులు చెల్లించే ప్రీమియం మొత్తాన్ని కూడా తగ్గిస్తున్నట్టు ఆమె వివరించారు. 'ఎగుమతులను భారీగా పెంచుతూనే, ఈ రంగంలో చిన్నస్థాయి వ్యాపారుల వాటాను పెంచే ఉద్దేశంతో 'నిర్విక్' బీమా పథకాన్ని ప్రవేశపెడుతున్నాం. దీని ద్వారా చిన్నతరహా ఎగుమతిదారులకు ఎక్కువ బీమా కవరేజీ లభించడంతో పాటు అధిక ప్రీమియం చెల్లించే అవస్థలు తప్పనున్నాయి. అలాగే, దావాలకు సంబంధించిన సమస్యలు (క్లెయిమ్ సెటిల్మెంట్లు) సులువుగా పరిష్కారం అవుతాయి' అని నిర్మల పేర్కొన్నారు. నిర్విక్ పథకాన్ని ఎక్స్‌పోర్ట్ క్రెడిట్ ఇన్సూరెన్స్ స్కీం(ఈసీఐఎస్)గా కూడా పిలుస్తారు. ఈసీఐఎస్ ద్వారా అసలు, వడ్డీలోని 90 శాతం సొమ్ముకు బీమా లభిస్తుంది. దీంతో చిన్న తరహా ఎగుమతిదారులకు తక్కువ వడ్డీరేటుతో బ్యాంకుల నుంచి రుణాలు మంజూరు కానున్నాయి. ప్రస్తుతం వీరికి 9 నుంచి 11 శాతం వడ్డీ రేటుతో రుణాలు మంజూరు అవుతుండగా.. ఈ వడ్డీరేటు 7.6కి తగ్గనున్నది. నిర్విక్ పథకం సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి ఎగుమతిదారులకు మేలు చేకూరుస్తుందని గ్లోబల్ ట్రేడ్ ఇన్ఫర్మేషన్ ప్లాట్‌ఫామ్ 'కనెక్ట్2ఇండియా' వ్యవస్థాపకుడు పవన్ గుప్తా అభిప్రాయపడ్డారు.




## 300 వస్తువులపై కస్టమ్స్ సుంకం పెంపు

### పెరుగనున్న పాదరక్షలు, ఫర్నిచర్ ధరలు!
### గోడ ఫ్యాన్లు, మిక్సర్ గ్రైండర్లు, హీటర్లపై 20 శాతం వరకు సుంకం విధింపు
### బొమ్మలపై ఏకంగా 60%.. ఈ-కామర్స్ అమ్మకాలపై టీడీఎస్ విధింపు

| వస్తువులు | ఇప్పటివరకు విధించిన సుంకం | పెరిగిన సుంకం |
|---|---|---|
| పాదరక్షలు | 25 శాతం | 35 శాతం |
| ఫర్నిచర్ | 20 శాతం | 25 శాతం |
| బొమ్మలు | 20 శాతం | 60 శాతం |
| గ్రైండర్లు, హీటర్లు | 10 శాతం | 20 శాతం |
| వాల్ ఫ్యాన్స్ | 7.5 శాతం | 20 శాతం |



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** విదేశాల నుండి దిగుమతి చేసుకొనే పాదరక్షలు, ఫర్నీచర్, బొమ్మలు తదితర 300 రకాల వస్తువులపై కస్టమ్స్ సుంకాన్ని పెంచుతున్నట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. 'మేకిన్ ఇండియా'ను ప్రోత్సహించడం, విదేశీ దిగుమతులను తగ్గించడంలో భాగంగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్టు విశ్లేషకులు భావిస్తున్నారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే పాదరక్షలు, ఫర్నీచర్, బొమ్మలు, గోడ ఫ్యాన్స్(వాల్ ఫ్యాన్స్), టేబుల్ సామగ్రి, వంటింటి సామగ్రి(మిక్సర్ గ్రైండర్లు, వాటర్ హీటర్లు), క్యాటలైటిక్ కన్వర్టర్లు, వాహనాల విడిభాగాలు(ఎలక్ట్రిక్ వాహనాలు కాకుండా) తదితరాలపై కస్టమ్స్ సుంకాన్ని పెంచుతున్నట్టు నిర్మల తెలిపారు. ఇప్పటివరకూ కస్టమ్స్ సుంకంపై మినహాయింపు పొందిన ముడి చక్కెర(రా షుగర్), వ్యవసాయ-పశు సంబంధిత ఉత్పత్తులు, తునా బైట్ (ఒకరకం చేప), కొవ్వు పదార్థాలను తీసివేసిన పాలు, కొన్ని రకాల ఆల్కహాల్ ఉత్పత్తులు, సోయా ఫైబర్, సోయా ప్రొటీన్ పదార్థాలపై ఇకపై కస్టమ్స్ సుంకాన్ని విధించబోతున్నట్టు పేర్కొన్నారు.

### ఈ-కామర్స్‌పై టీడీఎస్

ఈ-కామర్స్ అమ్మకాలపై టీడీఎస్ వాత పడనున్నది. ఈ-కామర్స్ ఆపరేటర్లు ఇకపై అన్ని అమ్మకాలపై టీడీఎస్(ట్యాక్స్ డిడక్షన్ ఎట్ సోర్స్)ను విధించవచ్చని, పాన్/ఆధార్ జమ చేసిన అమ్మకందార్ల నుంచి ఒక శాతం, జతచేయని వారి నుంచి 5 శాతం వరకు టీడీఎస్‌ను వసూలు చేయొచ్చని కేంద్రం పేర్కొంది. ఈ నిర్ణయంతో ఈ-కామర్స్‌లో లభించే ఉత్పత్తుల ధరలు పెరిగే అవకాశం ఉన్నదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అలాగే, విదేశాల నుంచి దిగుమతి చేసుకొనే వైద్య పరికరాలపై హెల్త్ సెస్(ఆరోగ్య సుంకం) విధిస్తున్నట్టు నిర్మల ఈ సందర్భంగా తెలిపారు.

### సెప్టెంబర్ నాటికి సమీక్ష

కస్టమ్స్ సుంకం నుంచి మినహాయింపు పొందుతున్న పలు ఉత్పత్తులపై ఈ సెప్టెంబర్ నాటికి సమీక్ష నిర్వహించి వాటి ప్రాధాన్యత క్రమాలను అనుసరించి సుంకం మినహాయింపు కొనసాగించాలా? వద్దా? అనే నిర్ణయం తీసుకుంటామని నిర్మల పేర్కొన్నారు. ప్రజల అవసరాలు, డిమాండ్ కాలానుగుణంగా మారుతాయని, దీనికి తగ్గట్టు ఉత్పత్తులపై కూడా సుంకం విధానాలు మారాల్సి ఉన్నదని ఆమె అభిప్రాయపడ్డారు. సుంకం మినహాయించాల్సిన వస్తువులపై ప్రజలు తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు. దిగుమతులు పెరిగితే దేశీయ పరిశ్రమ తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొంటుందని నిర్మల ఆందోళన వ్యక్తం చేశారు.

## దేశ రక్షణకు 3.37 లక్షల కోట్లు!

**రక్షణ రంగానికి జరిపే కేటాయింపులను కేంద్ర ప్రభుత్వం ఈసారి నామమాత్రంగా పెంచింది. 2020-21 బడ్జెట్ ప్రతిపాదనల్లో రక్షణ రంగానికి రూ.3.37 లక్షల కోట్లు కేటాయిస్తున్నట్టు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.**



గత ఏడాది కేటాయింపులతో (రూ.3.18లక్షల కోట్లు)తో పోలిస్తే ఈసారి 5.8 శాతం మాత్రమే పెంచారు. సవరించిన అంచనాలను బట్టి చూస్తే ఈ పెంపు 1.9 శాతంగానే ఉన్నది. ఇందులో కొత్త ఆయుధాలు, యుద్ధ విమానాలు, యుద్ధనౌకలు, ఇతర సైనిక సంబంధిత ఉపకరణాల కొనుగోలుకు రూ.1.13 లక్షల కోట్లు కేటాయించారు.

**1.9%**

**వేతనాలు, సైనిక సంపత్తి నిర్వహణకు రూ.2.09 లక్షల కోట్లు కేటాయించారు. పెన్షన్ల కోసం రూ.1.33 లక్షల కోట్లు కేటాయించారు. అయితే ఈ మొత్తాన్ని మొత్తం వ్యయంలో చేర్చలేదు. రక్షణరంగ కేటాయింపులు జీడీపీలో 1.5 శాతంగా ఉన్నాయి.**

చైనాతో 1962లో జరిగిన యుద్ధం సమయంలో జరిపిన కేటాయింపుల కంటే ప్రస్తుత కేటాయింపులు అత్యల్పమని నిపుణులు పేర్కొన్నారు. చైనా, పాకిస్థాన్‌లకు వ్యతిరేకంగా భారీ స్థాయిలో సామర్థ్యం పెంపు ప్రాజెక్టులు చేపట్టడానికి ఈ నిధులు సరిపోవని వారు అభిప్రాయపడ్డారు. నిజానికి మంత్రి తన ప్రసంగంలో రక్షణ రంగ బడ్జెట్ గురించి ప్రస్తావించనే లేదు. నామమాత్రపు కేటాయింపులు నావికాదళంపై తీవ్రంగా పభావం చూపనున్నాయి.

**13%**

తీవ్ర ఆర్థిక కొరతను ఎదుర్కొంటున్న నౌకా దళం ఇదివరకే అదనపు నిధుల కోసం ప్రభుత్వాన్ని సంప్రదించింది. ప్రస్తుత కేటాయింపులు దాని ఆశలపై నీళ్లు చల్లిన నేపథ్యంలో.. 2027 నాటికి 200 యుద్ధనౌకలను కలిగి ఉండాలన్న ప్రణాళికను నౌకాదళం మార్చుకోనుంది. రక్షణరంగ బడ్జెట్ నుంచి నౌకాదళానికి 2012-13లో లకు 18 శాతం నిధులు అందగా, ఈసారి ఆ మొత్తాన్ని 13 శాతానికి తగ్గించారు.

## ఓడరేవుల కార్పొరేటీకరణకు ఫ్రేంవర్క్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** సముద్ర ఓడరేవుల పనితీరు మెరుగుపడిందని, వాటి సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ చెప్పారు. ఓడరేవులను అభివృద్ధిపరిచేందుకు తమ ప్రభుత్వం ఒక ఫ్రేంవర్క్‌తో వస్తున్నదని, కనీసం ఒక పెద్ద ఓడరేవునైనా కార్పొరేటీకరణ చేసి స్టాక్ ఎక్స్ఛేంజిలలో లిస్టింగ్ అయ్యేట్టు చూస్తామన్నారు. యాంత్రీకరణ, డిజిటలైజేషన్, ప్రక్రియ సరళీకరణ వంటి అంశాల ద్వారా ఓడరేవుల కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని తెలిపారు. దేశంలో ఉన్న ప్రధాన ఓడరేవులు 2019 మార్చి నాటికి ఏటా 1,514 మిలియన్ టన్నుల సామర్థ్యం కలిగివున్నాయని, 2018-19లో 699.09 మెట్రిక్ టన్నుల వాణిజ్యం నిర్వహించినట్టు మంత్రి సీతారామన్ పేర్కొన్నారు. ఆర్థిక సర్వే ప్రకారం, 2017-18లో సాధించిన సగటు టర్న్అరౌండ్ టైమ్ 64.43 గంటలకు భిన్నంగా 2018-19లో 59.51 గంటలు నమోదైందని చెప్పారు. 2017-18 వార్షిక సంవత్సరంలో 15,333 మెట్రిక్ టన్నులుగా ఉన్న రోజుకు షిప్ బెర్త్ సగటు ఉత్పత్తి నుంచి 2018-19లో 16,541 టన్నులకు పెరిగిందని ఆమె తెలిపారు.



## మౌలిక ప్రాజెక్టులకు 103 లక్షల కోట్లు

### రవాణా రంగానికి రూ.1.7 లక్షల కోట్లు.. 15,500 కి.మీ మేర రహదారుల నిర్మాణం
### 2023 నాటికి ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్ వే పూర్తి

**న్యూఢిల్లీ:** దేశ మౌలికరంగానికి ఊతమిచ్చేందుకు, ఉద్యోగ కల్పనకు రానున్న ఐదేండ్లలో రూ.103 లక్షల కోట్ల ప్రాజెక్టులు చేపట్టనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. 'గత ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం ప్రసంగం సందర్భంగా వచ్చే ఐదేండ్లలో మౌలిక రంగంలో రూ.వంద లక్షల కోట్ల మేర పెట్టుబడులు పెడతామని ప్రధాని మోదీ చెప్పారు. ఇందులో భాగంగా రూ.103 లక్షల కోట్లతో జాతీయ మౌలికరంగ పైప్‌లైన్ (ఎన్ఐపీ)ను 2019 డిసెంబర్ 31న ప్రారంభించాం. ఇందులో అన్ని రంగాలకు చెందిన 6,500కు పైగా ప్రాజెక్టులున్నాయి. దీనికోసం ఇప్పటికే రూ.22 వేల కోట్ల నిధులను సమకూర్చాం' అని నిర్మల పేర్కొన్నారు. రవాణా రంగంలో మౌలిక సదుపాయాల వృద్ధికి ప్రత్యేకంగా 2020-21 ఏడాదికి రూ.1.7 లక్షల కోట్లు కేటాయించినట్లు చెప్పారు. దేశ ఆర్థిక వృద్ధికి జాతీయ రహదారులు ఎంతో కీలకమన్నారు. ఈ నేపథ్యంలో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేస్తామని చెప్పారు. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వశాఖకు గత బడ్జెట్‌లో రూ.83,016 కోట్లు కేటాయించగా ఈ బడ్జెట్‌లో నిధులు పెంచి రూ.91,823.22 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. వీటితో 9 వేల కి.మీ మేర ఆర్థిక కారిడార్‌తో కలిపి 15,500 కి.మీ మేర రహదారులను నిర్మించనున్నట్లు వివరించారు. 2,500 కి.మీ మేర ప్రవేశ నియంత్రణ రహదారులను అభివృద్ధిచేయడంతోపాటు 2 వేల కి.మీ తీర ప్రాంత రహదారులు, మరో 2 వేల కి.మీ మేర వ్యూహాత్మక రహదారులను నిర్మించనున్నట్లు వెల్లడించారు. 2023 నాటికి ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్ రహదారితోపాటు మరో రెండు ప్యాకేజీలను పూర్తి చేస్తామన్నారు. చెన్నై-బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌వే పనులు కూడా ప్రారంభమవుతాయని చెప్పారు.



### యువతకు ఉద్యోగ అవకాశాలు

మౌలిక రంగంలోని నిర్మాణ, కార్యాచరణ, నిర్వహణ విభాగాల్లో యువతకు ఎన్నో ఉద్యోగ అవకాశాలున్నాయని సీతారామన్ తెలిపారు. ఈ నేపథ్యంలో యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు కొత్త పథకాన్ని ప్రవేశపెట్టనున్నామని, జాతీయ నైపుణ్య అభివృద్ధి సంస్థ ఈ దిశగా దృష్టిసారిస్తుందని చెప్పారు. 'మౌలికరంగ ప్రాజెక్టుల కోసం ప్రాజెక్టు ప్రిపరేషన్ ఫెసిలిటీ ఏర్పాటుకు ప్రతిపాదనచేస్తున్నా. యువ ఇంజినీర్లు, మేనేజ్‌మెంట్ నిపుణులు, యూనివర్సిటీల నుంచి ఆర్థికవేత్తలు ఇందులో చురుగ్గా వ్యవహరిస్తారు. యువశక్తిని స్టార్టప్స్‌ల వైపు ప్రోత్సహించేందుకు అన్ని ప్రభుత్వ మౌలిక రంగ సంస్థలు ప్రత్యక్షంగా పాల్గొంటాయి. పౌరు నాణ్యమైన ప్రజా మౌలిక సదుపాయాలలో విలువ ఆధారిత సేవలను రూపొందించడంలో ఇవి సహాయపడతాయి' అని చెప్పారు. జాతీయ లాజిస్టిక్స్ విధానాన్ని కూడా త్వరలో విడుదల చేస్తామని తెలిపారు. జాతీయ రహదారులపై ఎలక్ట్రానిక్ టోల్‌గేట్స్‌లో భాగంగా ప్రవేశపెట్టిన ఫాస్టాగ్ విధానం వల్ల వాణిజ్యీకరణ పెరుగుతుందని, తద్వారా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్ఏఐ)కి ఆర్థిక వనరులు సమకూరుతాయని తెలిపారు. ఈ నేపథ్యంలో 2024కి ముందుగానే 6 వేల కి.మీకి పైగా కనీసం 12 హైవే టోల్‌గేట్స్ ఆర్జించే స్థాయికి చేరుతాయని నిర్మలా సీతారామన్ తెలిపారు.

# 150 రైళ్లు ప్రైవేటుకు!

### అన్ని పర్యాటక కేంద్రాలకు తేజస్ రైళ్లు

### పట్టాల వెంట సోలార్ ప్రాజెక్టులు.. బడ్జెటరీ మద్దతు రూ.70వేల కోట్లు

**త్వరలో 150 రైళ్లను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో నడుపుతామని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ప్రైవేటు సహకారంతో నాలుగు ప్రధాన రైల్వేస్టేషన్లను పునర్వ్యవస్థీకరిస్తామని చెప్పారు. బడ్జెట్ ప్రసంగంలో రైల్వేశాఖ గురించి ప్రస్తావించిన మంత్రి ఆ శాఖకు రూ.70వేల కోట్ల మద్దతును, రూ.1.61 లక్షల కోట్ల ప్రణాళికా పెట్టుబడిని కేటాయిస్తున్నట్టు తెలిపారు. పట్టాల వెంట ఉండే రైల్వే ఆస్తుల్లో భారీ సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని చెప్పారు.**

**న్యూఢిల్లీ:** దేశంలోని పర్యాటక ప్రాంతాలకు కొత్తగా తేజస్ వంటి రైళ్లను నడుపుతామని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఢిల్లీ-ముంబై మధ్య ఎక్స్‌ప్రెస్‌వేను 2023 నాటికి పూర్తి చేస్తామని చెప్పారు. ఆ సమయంలోనే చెన్నై-బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌వేను కూడా ప్రారంభిస్తామని తెలిపారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో దేశంలోని 27వేల కి.మీ రైలు మార్గాన్ని విద్యుదీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. బెంగళూరు సబర్బన్ ప్రాజెక్టుకు 20 శాతం ఈక్విటీని ఇస్తామని చెప్పారు. ఆ మొత్తం రూ.18,600 కోట్లు కానుంది. త్వరగా పాడైపోయే వ్యవసాయ ఉత్పత్తులను వేగంగా రవాణా చేసేందుకుగాను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో ఒక 'కిసాన్ రైలు'ను నడుపుతామని మంత్రి చెప్పారు. కొత్త మార్గాలకు రూ. 12వేల కోట్లు రైల్వేశాఖకు రూ.70 వేల కోట్లు కేటాయించిన ప్రభుత్వం పెట్టుబడి వ్యయ ప్రణాళికను రూ. 1.61 లక్షల కోట్లుగా పేర్కొంది. బడ్జెట్ అంచనాల ప్రకారం.. 2020-21లో ప్రయాణికులు, సరుకు రవాణా, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు, ఇతర మార్గాల ద్వారా వచ్చే ఆదాయాన్ని 9.5 శాతం పెరుగుతుందని భావిస్తున్నారు. కొత్త రైలు మార్గాల నిర్మాణానికి రూ.12వేల కోట్లు, గేజ్ మార్పిడి పనులకు రూ.2,250 కోట్లు, డబ్లింగ్ పనులకు రూ.700 కోట్లు కేటాయించారు. సరుకు రవాణాకు రూ.5,786.97, సిగ్నల్స్ – టెలికాం వ్యవస్థకు 1,650 కోట్లు నిర్దేశించారు. ప్రయాణికులకు సదుపాయాలు కల్పించేందుకు రూ.2,725.63 కోట్లు కేటాయించారు. ఆదాయానికి సంపాదించి.. ప్రయాణికుల చార్జీల ద్వారా రూ.61వేల కోట్లు, సరుకు రవాణా ద్వారా రూ.1.47లక్షల కోట్లు రాగలవని అంచనా వేశారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో అన్ని మార్గాల ద్వా రా రైల్వే శాఖ రూ.2,25,613 కోట్లను ఆర్జించగలదని అంచనా వేశారు. వేతనాల రూ పంలో రూ.92,993.07 కోట్లు చెల్లించాల్సి ఉంటుందని భావిస్తున్నారు.

#### ఆశలు నీరుగారాయి

రైల్వేశాఖ ఆర్థికంగా కుదేలవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం దానికి ఉద్దీపన ప్యాకేజీని అందజేస్తుందన్న ఆశలు ఆ శాఖ ఉద్యోగుల్లో నీరుగారిపోయాయి. కేటాయింపులను బట్టిచూస్తే.. 2020-21లో ఆ శాఖ రూపాయి సంపాదించడానికి 96.2 పైసలను ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. ఆపరేటింగ్ నిష్పత్తి (ఓఆర్)ను ప్రభుత్వం 96.2గా నిర్దేశించింది. 'ప్రయాణికుల నుంచి వచ్చే ఆదాయం స్థిరంగా ఉండగా, సరుకు రవాణా ద్వారా వచ్చే ఆదాయం తగ్గుతున్నది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రైల్వేకు ఉద్దీపన ప్యాకేజీ ఇస్తుందని ఆశించాము. కానీ ప్రభుత్వ బడ్జెట్ నిరుత్సాహ పరిచింది' అని రైల్వే బోర్డు మాజీ సభ్యుడు సుబోధ్ జైన్ పేర్కొన్నారు. ఈ బడ్జెట్‌లో రైల్వే శాఖకు గానీ, రైల్వే ఉద్యోగులకు గానీ ఏమీ లేదని ఆల్ ఇండియా రైల్వే మెన్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శివ్ గోపాల్ మిశ్రా విమర్శించారు. 150 మార్గాల్లో 100 రైళ్లను నడిపేందుకు ప్రైవేటు రంగానికి అనుమతిస్తామని మంత్రి గత ఏడాది కూడా చెప్పారు.

#### ఇండోర్-వారణాసి మధ్య ప్రైవేటు రైలు

పలు మార్గాల్లో రైళ్లను నడిపేందుకు ప్రభుత్వం ప్రైవేటు రంగానికి ద్వారాలు తెరిచిన నేపథ్యంలో ఐఆర్‌సీటీసీ త్వరలోనే తమ మూడో రైలును ఇండోర్, వారణాసి మధ్య నడుపనుంది. ఈ విషయాన్ని రైల్వే బోర్డ్ చైర్మన్ వినోద్‌కుమార్‌యాదవ్ శనివారం వెల్లడించారు. హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్ రైలులోని సదుపాయాలనే ఐఆర్‌సీటీసీ కూడా కల్పిస్తుందని చెప్పారు. ఐఆర్‌సీటీసీ ఇప్పటికే ఢిల్లీ – లక్నో, ముంబై – అహ్మదాబాద్ మధ్య రైళ్లను నడుపుతున్నది. ఇండోర్- వారణాసి మధ్య ఈనెల 20 నుంచి రైలు ప్రారంభం కావచ్చని భావిస్తున్నామనియాదవ్ పేర్కొన్నారు.





WWW.NTNEWS.COM

## అలిసిపోయిన ఆర్థికమంత్రి

రెండున్నర గంటలకుపైగా 160 నిమిషాలపాటు కొనసాగిన ప్రసంగాన్ని ముగించటానికి పది నిమిషాలముందు నిర్మల అలిసిపోయినట్లు కనిపించారు. మూడు సార్లు నీళ్లు తాగారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ క్యాండీ (చాకలేట్) ఇస్తే తీసుకున్నారు. మరో కేంద్రమంత్రి హర్‌సిమ్రత్‌కౌర్ కూడా నిర్మల వద్దకు వచ్చి ఒక క్యాండీని ఇచ్చారు. కేంద్రమంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా కూడా ఆమెతో మాట్లాడటం కనిపించింది. అయితే, పూర్తిగా అలిసిపోయిన నిర్మల ఇక బడ్జెట్ ప్రసంగాన్ని చదవలేనని, మిగిలిన వివరాలను కూడా సభలో వెల్లడించినట్లుగా భావించాలని స్పీకర్‌ను కోరుతూ కూర్చుండిపోయారు. అప్పటికి బడ్జెట్ ప్రసంగంలో ఆమె చదవాల్సిన పేజీలు మరో రెండు మాత్రమే మిగిలి ఉన్నాయి. సభా కార్యక్రమాలను స్పీకర్ వాయిదా వేసిన అనంతరం ప్రధాని మోదీ నిర్మల వద్దకు వచ్చి ఆమెతో మాట్లాడారు. పలువురు కేంద్రమంత్రులు, ప్రతిపక్షపార్టీల సభ్యులు కూడా నిర్మల వద్దకు వచ్చి ఆమె ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.

## 160

**నిర్మల 160 నిమిషాలపాటు బడ్జెట్ ప్రసంగం చేశారు. ఇదొక రికార్డు. ఇప్పటివరకూ ఏ ఆర్థికమంత్రి కూడా ఇంత సుదీర్ఘసమయంపాటు బడ్జెట్ ఉపన్యాసం ఇవ్వలేదు. గత ఏడాది రెండు గంటల 17 నిమిషాలపాటు బడ్జెట్‌ను చదివి రికార్డు నెలకొల్పిన నిర్మల ఈసారి దానిని అధిగమించి కొత్త రికార్డు నెలకొల్పారు.**




నమస్తే తెలంగాణ
కరీంనగర్
ఆదివారం 2 ఫిబ్రవరి 2020

# కోచ్ ఫ్యాక్టరీ ఊసేది?

- పత్తాలేని కొత్త డివిజన్ ఏర్పాటు
- కొత్త లేన్లు, విస్తరణకు నోచుకోని తెలంగాణ
- ఎన్ని బడ్జెట్లు ప్రవేశపెట్టిన ప్రయోజనం శూన్యం
- రాష్ట్ర ఎంపీల విజ్ఞప్తులన్నీ బుట్టదాఖలు



**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** దేశంలోనే అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణపై కేంద్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చూపుతున్నాయి. రాష్ట్రంలో రైల్వే వ్యవస్థ విస్తరణ జరుగాల్సి ఉన్నప్పటికీ పట్టించుకోవడం లేదు. కాజీపేట కేంద్రంగా కోచ్ ఫ్యాక్టరీ అంశం అటకెక్కింది. కాంగ్రెస్, బీజేపీ ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎన్ని బడ్జెట్లు ప్రవేశపెట్టినా రాష్ట్రానికి అన్యాయం జరుగుతూనే ఉన్నది. శనివారం నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కొత్త రాష్ట్రం తెలంగాణకు రైళ్లు, ఇతర అంశాల్లో ప్రాధాన్యం ఉంటుందని ఆశించినా ఎలాంటి కేటాయింపులుచేయలేదు. తెలంగాణ ప్రజల అవసరాలకు అనుగుణంగా, పెరుగుతున్న రద్దీ నేపథ్యంలో తమ రాష్ట్రానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఎంపీలు రైల్వే మంత్రిత్వశాఖకు, కేంద్ర ప్రభుత్వానికి అనేకమార్లు విజ్ఞప్తిచేశారు. ఎక్కడ ఎలాంటి ప్రాజెక్టుల అవసరం ఉన్నదో తెలిపేలా స్పష్టమైన నివేదికను ప్రతిసారీ అందిస్తూనే ఉన్నారు. తెలంగాణ ఏర్పాటయినప్పటికీ విభజన హామీల్లో పేర్కొన్న కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పా టు ఇంకా కాలేదన్న విషయాన్ని గుర్తుచేస్తూనే ఉన్నారు. అయినా ఈసారి కూడా ఎలాంటి లాభం లేకుండాపోయింది. నిజాంకాలంలో వేసిన రైల్వేలేన్లు తప్ప తెలంగాణలో పెద్దగా లేన్లు ఏర్పాటుచేసిన దాఖలాలులేవు. రద్దీ పెరుగుతున్నా ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు రైల్వేశాఖ నుంచి స్పందన ఉండటంలేదు. పండుగ సమయాల్లో తెలంగాణ ప్రజలు స్వగ్రామాలకు చేరుకొనేందుకు కిక్కిరిసిన రైళ్లలో ప్రయాణించాల్సి వస్తున్నది. రాష్ట్రంలో ప్రధాన పట్టణాలకు రైల్వే కనెక్టివిటీ లేకపోవడం పెద్ద సమస్యగా మారింది. దేశవ్యాప్తంగా రైలు మార్గాల్లో తెలంగాణ సగటు 2.7 శాతం మాత్రమే ఉన్నదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉన్నదో అర్థంచేసుకోవచ్చు.

#### కోచ్ ఫ్యాక్టరీ అటకెక్కినట్టేనా?

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, షెడ్యూల్ 13లో రైల్‌కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుఉన్నా.. ఆరేండ్లయినా అమలుకాలేదు. రైల్వే వ్యవస్థ ప్రైవేటీకరణ నేపథ్యంలో అసలు కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటే ప్రశ్నార్థకంగా మారిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కోచ్‌ఫ్యాక్టరీ పరిస్థితి ఏమిటని తెలంగాణ ఎంపీలు పలుమార్లు ప్రశ్నించినా కేంద్రం నుంచి సమాధానం రావడంలేదు. దక్షిణ మధ్య రైల్వేకు ఎప్పుడూ అన్యాయమే జరుగుతున్నదని రైల్వే ఉద్యోగులే చెప్తున్నారు. కొత్త రైళ్లు, లేన్లు, నిధుల కేటాయింపులను పట్టించుకోవడం లేదంటున్నారు. ఆదాయంలో అన్ని జోన్ల కంటే దక్షిణ మధ్య రైల్వే ఉన్నత స్థానంలో కొనసాగుతున్నా ప్రత్యేక ప్రోత్సాహం లభించడం లేదని వాపోతున్నారు.

#### కొత్త డివిజన్ ఏర్పాటు ఎప్పుడు?

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. కానీ అందుకు ఇప్పటివరకు తీసుకున్న చర్యలు మాత్ర శూన్యం. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఉన్న గుంతకల్లు, గుంటూరు, విజయవాడ డివిజన్లు కలుపుకొని కొత్త జోన్ ఏర్పాటుచేస్తే దక్షిణ మధ్య రైల్వే పరిధిలో సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ డివిజన్లు ఉంటాయి. తెలంగాణలో మిగిలేవి రెండు మాత్రమే కావడంతో కాజీపేట కేంద్రంగా మరో డివిజన్ ఏర్పాటుచేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

#### ఎంపీల డిమాండ్లు

- కాజీపేట- కరీంనగర్, హుజూరాబాద్ మీదుగా కొత్త లేన్.
- ఉందానగర్- మహబూబ్‌నగర్ డబ్లింగ్ పనుల వేగవంతం.
- కాజీపేట పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ ప్రాజెక్టుకు నిధులిచ్చి.. పనులు ప్రారంభించాలి.
- సికింద్రాబాద్ నుంచి నిజామాబాద్ మీదుగా ఢిల్లీకి రైలు.
- గద్వాల- వనపర్తి కొత్త రైల్వే లేన్.
- 20 ఏండ్ల క్రితం మంజూరై పక్కన పెట్టిన నల్లగొండ- మాచర్ల లేన్‌కు అనుమతి.
- సికింద్రాబాద్- కాజీపేట మూడో లేన్.
- హైదరాబాద్ శివారులో ముంబై వైపు నాగులపల్లి వద్ద గ్రీన్‌ఫీల్డ్ రైల్వే టెర్మినల్.



### బడ్జెట్ సైడ్‌లైట్స్

- లేత ఆకుపచ్చ అంచుతో కూడిన బంగారు రంగు చీర ధరించి వచ్చిన నిర్మల బడ్జెట్ ప్రసంగంలో చేసిన వ్యాఖ్యలు, ప్రకటనలపై అధికారపక్ష సభ్యులు జోరుగా బల్లలు చరుస్తూ హర్షం వెలిబుచ్చగా, బేటీ బచావో బేటీ పడావో వంటి అంశాలపై ఆమె మాట్లాడుతున్నప్పుడు మాత్రం ప్రతిపక్షాల నుంచి నిరసనలు వ్యక్తమయ్యాయి.
- గతేడాది నిర్మల తన తొలి బడ్జెట్ ప్రసంగంలో దాదాపు 137 నిమిషాలు మాట్లాడారు. ఈసారి మరో 20 నిమిషాలకుపైగా (160 నిమిషాల పాటు) ప్రసంగించారు.
- బడ్జెట్ ప్రసంగంలో ఆర్థికమంత్రి కశ్మీరీ కవితలను చదివి వాటి హిందీ అనువాదాన్ని కూడా వినిపించారు. ప్రసిద్ధ తమిళ కవి తిరువళ్లువర్, సంస్కృత కవి కాళిదాసు కవితల నుంచి కొన్నింటిని ఉదహరించారు.
- ఆదాయం పన్ను స్లాబుల గురించి నిర్మల ప్రకటిస్తున్నప్పుడు అధికారపక్షసభ్యులతోపాటు ప్రధాని నరేంద్రమోదీ కూడా తన ముందున్న బల్లను చరిచి ఆర్థికమంత్రిని అభినందించారు.
- సభను వీడి వెళ్లే ముందు నిర్మల సందర్శకులు కూర్చునే గ్యాలరీలో ఉన్న తన కుటుంబసభ్యులను చూసి చేతులు ఊపటం అందరినీ ఆకర్షించింది. నిర్మల కుమార్తె వాఙ్మయి పరకాలతోపాటు మరో ముగ్గురు కుటుంబసభ్యులు పార్లమెంటుకు వచ్చారు.
- కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ, సమాజ్‌వాదీపార్టీ వ్యవస్థాపక అధినేత ములాయం సింగ్ యాదవ్ తదితర ప్రతిపక్ష ప్రముఖులు సభకు హాజరుకాలేదు.
- లోక్‌సభలో ప్రసంగం అనంతరం నిర్మల రాజ్యసభకు వెళ్లి బడ్జెట్‌ను సమర్పించారు. రాజ్యసభకు ఆమె రాగానే పలువురు ఎంపీలు ఆమె ఆరోగ్యం గురించి వాకబు చేశారు.

### గృహరుణ రాయితీ గడువు పెంపు

**న్యూఢిల్లీ:** 'అందరికీ ఇల్లు' లక్ష్యాన్ని నెరవేర్చే క్రమంలో కేంద్రం మరో కీలక నిర్ణయం తీసుకున్నది. మొదటిసారి గృహరుణాలు తీసుకున్న వినియోగదారులు చెల్లించే వడ్డీలో రూ.2 లక్షల వరకు పన్ను రాయితీ ఇస్తుండగా.. అదనంగా మరో రూ. 1.5 లక్షల పన్ను మినహాయింపు ఇచ్చే పథకాన్ని కేంద్రం గత ఏడాది బడ్జెట్‌లో ప్రవేశపెట్టింది. దీనిని మరో ఏడాది పొడిగిస్తున్నట్టు ఆర్థిక శాఖ మంత్రి నిర్మల శనివారం ప్రకటించారు. పొడిగింపు ఈ ఏడాది మార్చిలోగా గృహరుణం మంజూరై గరిష్ఠంగా రూ.45 లక్షల వరకు గృహరుణం తీసుకునేవారికి మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేశారు. బిల్డర్లు అందుబాటు ధరల్లో ఇండ్లు నిర్మిస్తే వారికి పన్ను మినహాయింపు ఇస్తామని, 2021 మార్చి మార్చిలోగా అనుమతులు పొందిన ప్రాజెక్టులకే ఇది వర్తిస్తుందని చెప్పారు. కొంత కాలంగా రియల్ ఎస్టేట్ రంగం తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో పన్ను మినహాయింపు పథకాన్ని పొడిగించాలని వ్యాపారులు కేంద్ర ప్రభుత్వానికి విన్నవించారు. రూ.45 లక్షల పరిమితిని కూడా ఎత్తివేయాలని విన్నవించారు.



### ■ 1,480 కోట్లతో టెక్నికల్ టెక్స్‌టైల్ మిషన్

విదేశాల నుంచి వస్త్ర దిగుమతులను తగ్గించే ఉద్దేశంతో రూ.1,480 కోట్లతో నేషనల్ టెక్నికల్ టెక్స్‌టైల్ మిషన్‌ను ప్రతిపాదిస్తున్నట్టు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. దేశ వాణిజ్య పరిశ్రమ అభివృద్ధి, ప్రచారం కోసం రూ. 27,300 కోట్లను కేటాయించినట్టు తెలిపారు. మౌలికరంగంలో అన్ని సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం త్వరలోనే ఓ ప్రాజెక్టును చేపట్టనున్నట్టు పేర్కొన్నారు.

### ■ త్వరలో జాతీయ లాజిస్టిక్స్ విధానం



త్వరలో నేషనల్ లాజిస్టిక్స్ పాలసీని తీసుకురానున్నట్టు కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్ ప్రకటించారు. ఈ పాలసీ ద్వారా సింగిల్ విండో ఈ-లాజిస్టిక్స్ మార్కెట్ అందుబాటులోకి వస్తుందని, తద్వారా ఉపాధి కల్పనపై దృష్టి సారించేందుకు, ఎమ్మెస్‌ఎంఈలను పోటీగా నిలుపడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. ఈ విధానం ద్వారా కేంద్రం, రాష్ట్రాలు, ముఖ్య నియంత్రకుల పాత్రను స్పష్టంచేస్తున్నదని చెప్పారు. మన దేశంలో లాజిస్టిక్స్ ఖర్చు దాని జీడీపీలో 14శాతంగా ఉన్నదని, ఇతర దేశాలతో పోలిస్తే ఇది చాలా తక్కువ అని అన్నారు. రాబోయే సంవత్సరాల్లో దీన్ని 9 శాతానికి తగ్గించే లక్ష్యంగా పెట్టుకొన్నట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ వెల్లడించారు.

### ■ సహకార సంఘాలపై పన్ను తగ్గింపు!

కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్ తన బడ్జెట్‌లో సహకార సంఘాలకు శుభ వార్త ప్రకటించారు. ప్రస్తుతం సహకార సంఘాలపై పన్నులు సర్‌చార్జ్, సెస్ కలుపుకొని 30 శాతంగా ఉండగా.. ఆ శాతంను 22కు తగ్గించేందుకు ప్రతిపాదనలు చేశారు. రియాల్టీ డెవలపర్లు తాము సంపాదించిన లాభాలపై ట్యాక్స్ హాలీడే పొందేందుకు సరసమైన గృహనిర్మాణ ప్రాజెక్టులను ఆమోదించే తేదీని ఏడాదిపాటు పొడిగిస్తున్నామని, గృహరుణాలపై చెల్లించే వడ్డీకి అదనంగా రూ.1.5 లక్షల పన్ను ప్రయోజనాన్ని 2021 మార్చి వరకు పొడిగిస్తున్నట్టు నిర్మలాసీతారామన్ ప్రకటించారు. వివిధ అప్పిలేట్ ఫోరంలలో 4.83 లక్షల ప్రత్యక్ష కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, ప్రత్యక్ష పన్నుల పథకంలో వ్యాజ్యాన్ని తగ్గించేందుకు 'వివాద్ సే విశ్వాస్' అనే పథకాన్ని కూడా ప్రారంభిస్తున్నట్టు ఆమె ప్రతిపాదించారు. పాన్ కేటాయింపును సులభతరం చేసేందుకు ఆధార్ ద్వారా వెంటనే కేటాయించే ప్రక్రియను తీసుకురానున్నట్టు తెలిపారు.




## 100

**2025 నాటికి విమానాశ్రయాలు**




**ఉడాన్ పథకంలో భాగంగా 2025 నాటికి మరో 100 విమానాశ్రయాలను అభివృద్ధిపరుస్తామని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి రవాణారంగంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.1.7 లక్షల కోట్లను అందించనున్నట్టు ప్రకటించారు.**

### అన్ని జిల్లాల్లో జన్ ఔషధి కేంద్రాలు

jan aushadhi

జన్ ఔషధి కేంద్రాలను దేశంలోని అన్ని జిల్లాలకు విస్తరిస్తామని మంత్రి నిర్మల చెప్పారు. ప్రస్తుతం ప్రధానమంత్రి భారతీయ జన్‌ఔషధి కేంద్రాలు 6,000 ఉన్నాయని, 2024 నాటికి వీటిని అన్ని జిల్లాలకు విస్తరించనున్నామని తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా రెండువేల ఔషధాలు, 300 వరకు శస్త్రచికిత్సకు ఉపయోగించే పరికరాలను విక్రయించనున్నామని చెప్పారు. సరసమైన ధరలకే నాణ్యమైన ఔషధాలను అందజేయడం ఈ కేంద్రాల లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.

#### మధ్య తరగతి ఆకాంక్షలు నెరవేర్చే బడ్జెట్



అన్ని విధాల సమగ్రమైన బడ్జెట్. అన్ని వర్గాల అభివృద్ధికి బాటలు వేసే ఈ బడ్జెట్‌ను స్వాగతిస్తున్నా. మధ్య తరగతి ఆదాయ వర్గాల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఉత్తేజాన్నిస్తుంది.

**- జగత్ ప్రకాశ్ నడ్డా, బీజేపీ అధ్యక్షుడు**

#### ఉపాధి కల్పనకు బాటలు



అభివృద్ధి ఆధారితం కావడంతోపాటు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. దేశంలో మౌలిక వసతుల కల్పనకు, రైతుల పురోభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు, మెరుగైన ఆరోగ్య వసతుల కల్పనకు ఇది మైలురాయి కానున్నది.

**- యోగి ఆదిత్యనాథ్, ఉత్తరప్రదేశ్ సీఎం**

#### సామాన్యుడి ప్రయోజనాలే ప్రధానం



సామాన్యుడి ప్రయోజనాలే ప్రధానంగా రూపుదిద్దుకున్న బడ్జెట్. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వ దార్శనికతను పరిగణనలోకి తీసుకుని శక్తిమంతమైన, దృఢమైన భారత్ నిర్మాణానికి బడ్జెట్ ప్రతిపాదనలు సమర్పించిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను అభినందిస్తున్నా.

**- ప్రమోద్ సావంత్, గోవా సీఎం**

#### షాక్ అయ్యాను



జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) వాటాలను విక్రయించాలన్న నిర్ణయంతో నేను షాక్ అయ్యాను. ఇది ప్రభుత్వరంగ సంస్థల వారసత్వంపై జరిగిన ఆకస్మిక దాడి. ఇది భద్రతకే కాదు.. ఒక శకానికే ముగింపా?

**-ట్విటర్‌లో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ**

#### ఢిల్లీపై సవతితల్లి ప్రేమ చూపించారు



బడ్జెట్ నిరాశపరిచింది. ఢిల్లీ ప్రజల ఆకాంక్షలను తీర్చలేదు. మాపై మరోసారి సవతితల్లి ప్రేమ చూపించారు. బీజేపీ ప్రాధాన్యాల్లో ఢిల్లీ లేనప్పుడు.. ఇక్కడి ప్రజలు ఆ పార్టీకి ఎందుకు ఓటెయ్యాలి?

**- బ్లాగ్‌లో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్**

#### ప్రజల కష్టాలు పట్టించుకోలేదు



వాగాడంబరం, నినాదాలు తప్ప బడ్జెట్‌లో ఏమీ లేదు. ప్రజల కష్టాలను తీర్చే ప్రయత్నాలేవీ జరుగలేదు. ధరల నియంత్రణ, రైతుల ఆత్మహత్యలు, గ్రామీణ ప్రాంతాల్లో వేతనాల పతనం, నిరుద్యోగం వంటి సమస్యలను పట్టించుకోలేదు.

**- ట్విటర్‌లో సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి**

# 2.6 లక్షలకుపైగా ఉద్యోగాలు!

### బడ్జెట్‌లో కేంద్రం అంచనా




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** దేశంలో నిరుద్యోగంపై ఓ వైపు విపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తుండగా, మరోవైపు కేంద్రం మాత్రం 2019 మార్చి – 2021 మార్చి మధ్య కాలంలో వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో 2.62 లక్షలకుపైగా ఉద్యోగాలు కల్పించనున్నట్లు బడ్జెట్‌లో అంచనావేసింది. 2019 మార్చి 1 నాటికి ప్రభుత్వ సంస్థల్లో 32,62,908 మంది ఉద్యోగులు ఉండగా, 2021 మార్చి 1 నాటికి ఆ సంఖ్య 35,25,388కి చేరనున్నదని తెలిపింది. అంటే 2.62 లక్షల ఉద్యోగాలు పెరుగనున్నట్లు పేర్కొంది. ఉద్యోగాల కల్పన లేకపోవడంపై.. నోట్ల రద్దు తర్వాత నిరుద్యోగం పెరిగిపోవడంపై ప్రతిపక్షాలు మోదీ సర్కారుపై విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. 2019-21 మ ధ్య వివిధ ప్రభుత్వ విభాగా ల్లో ఉద్యోగాలు కల్పించనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. అత్యధికంగా పోలీస్ విభాగంలో 79,352 నూతన ఉద్యోగాలు సృష్టించనున్నట్లు తెలిపింది. రక్షణరంగంలో కొత్తగా 22,046 ఉద్యోగాలు, హోంశాఖలో (క్యాబినెట్, పోలీస్, కేంద్రపాలిత ప్రాంతాలను మినహాయించి) 8,200 ఉద్యోగాలు, సాంస్కృతికశాఖలో 3,886, అంతరిక్ష విభాగంలో 3,903 ఉద్యోగాలు కల్పించనున్నట్లు వివరించింది. రెవె న్యూలో 3,243, ఎర్త్‌సైన్సెస్‌లో 2,581, విదేశాంగశాఖలో 2,167, పర్యావరణ శాఖలో 2,136, ఎలక్ట్రానిక్స్, ఐటీలో 1,347, అటామిక్ ఎనర్జీలో 2,300, వ్యవసాయ శాఖలో 1,766, సమాచార, ప్రసారశాఖలో 1600, సిబ్బంది మంత్రిత్వ శాఖలో 2,684 ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు తెలిపింది.

### పెరిగిన సబ్సిడీ బిల్లు!

**న్యూఢిల్లీ:** ప్రభుత్వంపై సబ్సిడీ భారం స్వల్పంగా పెరిగింది. ఆహారం, ఇంధనం, ఎరువుల రాయితీలకు 2020-21 ఏడాదికి ప్రభుత్వం 2,27,793.89 కోట్లు కేటాయించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికంటే ఇది 0.23 శాతం అధికం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సబ్సిడీలకు రూ.2,27,255 కోట్లు (సవరించిన అంచనాల ప్రకారం) కేటాయించారు. 2020-21 ఆర్థిక సంవత్సరానికి ఆహార సబ్సిడీకి రూ.1,15,569.68 కోట్లు కేటాయించారు. సబ్సిడీ ఇంధన పంపిణీకి రూ.40,915.21 కోట్లు, ఎల్పీజీ సబ్సిడీకి రూ.37,256.21 కోట్లు, సబ్సిడీ కిరోసిన్‌కు రూ.3,659 కోట్లు ఎరువుల సబ్సిడీకి రూ.71,309 కోట్లు కేటాయించారు.

'లవర్‌బాయ్ ఇమేజ్ ఉన్న నాగశౌర్యలోని మాస్ కోణాన్ని 'అశ్వథ్థామ' చిత్రం ఆవిష్కరించింది. సామాజిక ప్రయోజనం మేళవించిన సందేశాత్మక సినిమా ఇదని అందరూ ప్రశంసిస్తున్నారు' అని అన్నారు నిర్మాత ఉషా మూల్పూరి. ఆమె తనయుడు నాగశౌర్య కథానాయకుడిగా నటించిన 'అశ్వథ్థామ' చిత్రం ఇటీవలే ప్రేక్షకులముందుకొచ్చింది. రమణతేజ దర్శకుడు. ఈ సందర్భంగా శనివారం పాత్రికేయులతో ముచ్చటించారు ఉషా మూల్పూరి.

# నాగశౌర్యకు మాస్ ఇమేజ్ తీసుకొచ్చింది!


ఉషా మూల్పూరి

'తెరపై లవర్‌బోయ్ పాత్రలు పోషించినా..రియల్ లైఫ్‌లో నాగశౌర్య రెబల్ మనస్తత్వంతో కనిపిస్తాడు. కొంచెం పొగరెక్కువ (నవ్వుతూ). తప్పు చేస్తే వెంటనే వేలెత్తిచూపిస్తాడు. ఈ సినిమాలో తన రియల్‌లైఫ్ క్యారెక్టర్‌లో కనిపించాడు. మా అబ్బాయి కెరీర్‌లో భారీ ఓపెనింగ్స్ సాధిస్తున్న చిత్రమిది. రెండు మూడు వారాల రన్ ఉంటుందని డిస్ట్రిబ్యూటర్స్ చెబుతున్నారు. కథపై సంపూర్ణ విశ్వాసంతో మా ప్రాణం పెట్టి ఈ సినిమా తీశాం. నాగశౌర్య నటించిన గత చిత్రం 'నర్తనశాల' మమ్మల్ని నిరుత్సాహపరిచింది. ఇప్పుడు 'అశ్వథ్థామ' విజయంతో చాలా సంతోషంగా ఉన్నాం. ఈ సినిమా సక్సెస్‌తో కమర్షియల్, మాస్ హీరోల సరసన నాగశౌర్య చేరాడు. ఈ సినిమా కోసం నాగశౌర్య ఎంతో శ్రమకోర్చాడు. కథానుగుణంగా తనను తాను అద్భుతంగా తీర్చిదిద్దుకున్నాడు.

**ఎలాంటి ఫ్యాన్‌బేస్ లేకుండానే..**

సాధారణంగా అగ్రహీరోలకు అభిమానగణం ఉంటుంది. దాంతో వారి సినిమాలకు భారీ ఓపెనింగ్స్ లభిస్తాయి. కానీ 'అశ్వథ్థామ' చిత్రానికి వస్తోన్న ప్రారంభ వసూళ్లను చూస్తుంటే ప్రేక్షకులు మా అబ్బాయిపై ఎంతటి ప్రేమాభిమానాల్ని కలిగి ఉన్నారో అర్థమైంది. సినిమాలో పెద్ద తారాగణం ఎవరూ లేకపోయినప్పటికీ నాగశౌర్య మీదున్న ఇష్టంతో థియేటర్లు ఫుల్ అవుతున్నాయి. సామాజిక ప్రయోజనం ఉన్న కథాంశం కావడంతో యువతతో పాటు కుటుంబ ప్రేక్షకులు కూడా చక్కటి ఆదరణ కనబరుస్తున్నారు.

**రచయితగా కూడా పేరొచ్చింది..**

ఈ సినిమా ద్వారా నాగశౌర్య కథా రచయితగా కూడా పేరు తెచ్చుకున్నాడు. తన స్నేహితుడి చెల్లెలు జీవితంలో జరిగిన ఓ సంఘటన ఆధారంగా నాగశౌర్య ఈ కథను రాసుకున్నాడు. సమాజంలో అవగాహన పెంచే ఒక ఉపయుక్తమైన కథతో శౌర్య రచయితగా అరంగేట్రం చేయడం సంతోషాన్నిచ్చింది. ప్రస్తుతం మరో కథను సిద్ధం చేసే పనిలో ఉన్నాడు. ఆ స్టోరీలో ఎవరు హీరోగా నటిస్తారో ఇంకా నిర్ణయం తీసుకోలేదు. మా సంస్థలో బయటి హీరోలతో కూడా సినిమాలు తీయబోతున్నాం. మా భవిష్యత్తు సినిమాలకు సంబంధించిన వివరాల్ని త్వరలో వెల్లడిస్తాం.














